WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, జూన్ 25, 2024 | సంపుటి - 20 | సంచిక 285 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యం

### ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్‌లో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,జూన్24(నినాదం):** తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో మహిళా పారిశ్రామికవేత్తల పాత్ర ఎంతో కీలకమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్‌లో ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ` సమ్మిళిత అభివృద్ధి' అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలకు వ్యాపారాల్లో తోడ్పాటునందిస్తామని తెలిపారు. వాళ్లు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తోందని శ్రీధర్‌బాబు చెప్పారు. అందులో మహిళా పారిశ్రామికవేత్తలకు తగిన ప్రాధాన్యం ఇస్తామన్నారు. పారిశ్రామిక విధానంలో భాగంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా ఏర్పాటు చేస్తామన్నారు. ఓఆర్‌ఆర్ లోపల ఐటీ కంపెనీలకు ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు పరిధిలో పరిశ్రమలు, మిగతా ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు ప్రాధాన్యమిస్తామని శ్రీధర్‌బాబు వివరించారు.

# వికసిత్ భారత్ లక్ష్యం..

## విపక్షాలు కూడా ప్రజల పక్షాన బలంగా నిలబడాలి

- గత పదేళ్ల అనుభవం.. సభ్యుల సహకారంతో ప్రజలకు సేవ
- 140కోట్ల ప్రజల ఆకాంక్షలు గుర్తెరిగి పనిచేస్తా
- రాజ్యాంగానికి అనుగుణంగా పాలన సాగిస్తా
- పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ వ్యాఖ్యలు




వికసిత్ భారత్ సంకల్పం, కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగుతామని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. తమ పదేళ్ల పాలనానుభవం, కొత్త సభ్యుల ఆకాంక్షలు, దేశ ప్రజల ఆశల మేరకు ముందుకు సాగుతామని అన్నారు. మరింత కఠిన శ్రమతో దేశానికి సేవచేస్తానని మోడీ ప్రకటించారు. కొత్త పార్లమెంటు భవనంలో లోక్‌సభ సమావేశాలు సోమవారం ప్రారంభం అయిన సందర్భం గా మోడీ మీడియాతో మాట్లాడారు. లోక్ సభ సభ్యులకు ప్రధాని మోడీ స్వాగతం పలికారు. ఇది చాలా పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు.

**న్యూఢిల్లీ,జూన్ 24(నినాదం):** 140 కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరస్తామని, సామాన్య ప్రజల కలలు సాకారం చేస్తామని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తామని ప్రధాని మోదీ చెప్పారు. మూడోసారి సేవచేసే భాగ్యాన్ని ప్రజలు కల్పించారని, సభ్యులందరినీ కలుపుకొని వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకుంటామని మోడీ వివరించారు. ప్రజలు మా విధానాలను విశ్వసించారని, సరికొత్త

▸▸తరువాయి 2లో..

50 ఏళ్లకిందట జరిగిన తప్పు మరెవరూ చేయకూడదన్నారు. మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తామని ఈ సందర్భంగా మోదీ పునరుద్ఘాటించారు. జనహితం కోసం సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. 18వ లోక్‌సభలో విపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వ్యాఖ్యానించారు.

## కొత్త పార్లమెంట్ భవనంలో సభ్యుల ప్రమాణం

### లోక్‌సభ సమావేశాలు ప్రారంభం

కార్యక్రమాలు ప్రారంభించిన ప్రోటెమ్ స్పీకర్ భర్తృహరి

తొలుత ప్రమాణం చేసిన ప్రధాని మోదీ

తదుపరి మంత్రులు రాజ్‌నాథ్,అమిత్ షా, గడ్కరీ, శివరాజ్ ప్రమాణాలు

రాహుల్ వయనాడ్‌కు రాజీనామాను స్పీకర్ ఆమోదించినట్లు ప్రకటన

**న్యూఢిల్లీ:** 18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్.. కార్యక్రమాలను ప్రారంభించారు. సభ్యులు రాజ్యాంగం మేరకు నడుచుకోవాలని సూచించారు. ఎన్నికలన సభ్యుల జాబితాను లోక్‌సభ సెక్రటరీ సభ ముందుంచారు. అలాగే రాహుల్ గాంధీ వయనాడ్‌కు రాజీనామా చేసినట్లు ప్రకటించారు. అనంతరం సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు భర్తృహరితో రాష్ట్రపతిభవన్‌లో ప్రోటెం స్పీకర్‌గా రాష్ట్రపతి ముర్ము ప్రమాణం చేయించారు. లోక్‌సభాపక్ష నేతగా ప్రధాని మోదీ తొలుత ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. ఆయన పోడియం వద్దకు రాగానే ఎన్డీయే కూటమి సభ్యులంతా మోదీ, మోదీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం నామినేటెడ్ ప్యానల్ స్పీకర్లు ప్రమాణం చేశారు.

## తెలుగులో ప్రమాణం చేసిన తెలుగు ఎంపిలు

### కన్నడంలో కుమారస్వామి, ఒకియాలో ధర్మేంద్రలు ప్రమాణం

కొందరు మంత్రులు తమ మాతృభాషలో ఎంపిలుగా ప్రమాణం చేశారు. కర్నాకట మాజీ సిఎం, కేంద్రమంత్రి హెచ్‌డి కుమారస్వామి కన్నడంలో ప్రమాణం చేశారు. తరవాత మరో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఒరియాలో ప్రమాణం చేశారు. ప్రహ్లాద్ జోషి సంస్కృతంలో ప్రమాణం చేశారు. ఇక కేంద్రమంత్రి, శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు.

## భారీగా ఐఎఎస్‌ల బదిలీ

### జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలి నియామకం

విద్యుత్ శాఖ కమిషనర్‌గా రొనాల్డ్ రోస్



**హైదరాబాద్, జూన్ 24(నినాదం):** తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు జరిగాయి. 44 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జీఏడీ ముఖ్య కార్యదర్శిగా సుదర్శన్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలిని నియమించింది.

▸▸2లో..

## కెసిఆర్‌ను, బిఆర్‌ఎస్‌ను మోసం చేసిన సంజయ్

ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరడంపై మండిపడ్డ కొప్పుల

ఎమ్మెల్యే ఇంటిముందు బిఆర్‌ఎస్ శ్రేణుల ఆందోళన

▸▸2లో..

**జగిత్యాల,జూన్24(నినాదం):** కేసీఆర్, బీఆర్‌ఎస్‌ను ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మోసం చేశారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. కష్టకాలంలో పార్టీని మోసం చేసి స్వార్థంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్‌ని జగిత్యాలలో తిరుగని వ్వమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు. సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ శ్రేణులు ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించాయి.

## కేజ్రీవాల్‌కు సుప్రీంలో దక్కని ఊరట

**న్యూఢిల్లీ, నినాదం:**



ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు మరోసారి షాక్ తగిలింది. ఆయన బెయిల్‌పై సుప్రీంకోర్టులో ఊరట దక్కలేదు. ఢిల్లీ లిక్కర్ పాలసీకి సంబంధించి ట్రయల్ కోర్టు తనకు మంజూరు చేసిన బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు స్టే విధించడంపై ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ఈ నెల 26న విచారించనున్నట్లు వెల్లడిరచింది. హైకోర్టు ఆదేశాలు వచ్చే వరకూ వేచి చూడాలని స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఆయనకు మళ్లీ నిరాశే ఎదురైంది.

## రక్షణ భూముల విషయంలో కేంద్రం ఆలోచించాలి

### ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సహకరించాలి



హైదరాబాద్ నగరంతో పాటు నగరం చుట్టు పక్కల ప్రాంతాల్లో రహదారుల విస్తరణ, ఫ్లై ఓవర్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు రక్షణ శాఖ భూములు తమకు అవసరమని, ఆర్‌సీఐ రాష్ట్ర ప్రభుత్వ భూములు వినియోగించుకుంటున్నందున రక్షణ శాఖ భూములు 2,450 ఎకరాలు తమకు అప్పగించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

- రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సిఎం రేవంత్ భేటీ
- వరంగల్‌లో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు వినతి
- మనోహర్ లాల్ ఖట్టర్‌తోనూ భేటీ

**న్యూఢిల్లీ,జూన్24(నినాదం):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఆ పర్యటనలో భాగంగా ఆయన వివిధ కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. రాష్ట్రంలో జరగాల్సిన అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులను సీఎం కలిసి.. వారికి పలు విజ్ఞప్తులను చేస్తున్నారు. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను సోమవారం సాయంత్రం కలిశారు. అలాగే మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలసి పలు అంశాలపై వినతి పత్రం అందచేశారు. హైదరాబాద్ నగరంలో తరచూ తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యల గురించి రేవంత్ రెడ్డి రాజ్ నాథ్ సింగ్ వద్ద ప్రస్తావించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో అన్ని భూములు రక్షణ శాఖ పరిధిలో ఉండడంతో అక్కడి రోడ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేకపోతోందని చెప్పారు. రక్షణ భూముల విషయంలో కేంద్రం ఆలోచించాలని వివరించారు. అలాగే, వరంగల్ లో ఒక సైనిక్ స్కూల్ ఏర్పాటు సహా ఇతర అంశాలను కూడా రాజ్‌నాథ్ సింగ్‌కు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం కూడా ఇచ్చారు. హైదరాబాద్‌లో రహదారుల విస్తరణ, ఇతర అవసరాలకు రక్షణ శాఖ భూములు 2,450 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే రావిరాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వా

▸▸తరువాయి 2లో..

## విద్యుత్ ఉత్పత్తి యూనిట్లను సిద్ధం చేయండి

### అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి



**శ్రీశైలం,జూన్24(నినాదం):** శ్రీశైలం ప్రాజెక్టు ఎడమగట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో అన్ని యూనిట్లను త్వరితగతిన సిద్ధం చేసి విద్యుత్ ఉత్పత్తి చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. హైడల్ ప్రాజెక్టును ట్రాన్స్‌కో సీఎండీ రిజ్వీ, మాజీ సీఎంజీ హెచ్ అశోక్ కుమార్, హైడల్ డెరెక్టర్ వెంకట్‌రాజన్, సీఎంజీ హెచ్‌ఆర్ అజయ్‌తో కలిసి విద్యుత్ కేంద్రం సర్వీస్ బేలో పర్యటించారు. నాలుగో యూనిట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన అమరులకు నివాళులు అర్పించారు. ప్రస్తుత పరిస్థితులను పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. లోపభూయిష్టమైన సాంకేతికతతో రాష్ట్ర ప్రయోజనాలకు వచ్చే నష్టాన్ని వివరించి ఎలాంటి పొరపాట్లు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

▸▸2లో..

## ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు పూర్తి చేయండి

### తెలంగాణలో రహదారుల అభివృద్ధికి సహకరించండి

విజయవాడ 6 లేన్ల రహదారిని వెంటనే చేపట్టాలి

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చర్చించిన మంత్రి కోమటిరెడ్డి



**న్యూఢిల్లీ,జూన్24(నినాదం):** రోడ్లు, రహదారుల అభివృద్ధి కోసం కేంద్రం ప్రవేశపెట్టిన 'భారత్ మాల' స్థానంలో కొత్త విధానం రాబోతోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. దిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని జాతీయ రహదారుల అభివృద్ధి, తదితర అంశాలపై చర్చించినట్లు చెప్పారు. హైదరాబాద్`విజయవాడ హైవేను 6 లైన్ల రహదారిగా మార్చాలని కోరాం. ఉప్పల్`ఘట్‌కేసర్ మధ్య రహదారి 40 శాతమే పూర్తయింది.

▸▸తరువాయి 2లో..

## భారీగా ఐఏఎస్‌ల బదిలీ

**మొదటిపేజీ తరువాయి**

ఈ మేరకు సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్, కార్మిక ఉపాధి శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శిగా సంజయ్ కుమార్, యువజన సర్వీసులు, పర్యాటక, క్రీడల శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణీప్రసాద్‌ను ప్రభుత్వం నియమించింది.చేనేత, హస్తకళల ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్‌ను నియమించడంతో పాటు.. హ్యాండ్లూమ్స్, టీజీసీవో హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఎండీగా ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ సుల్తానియాను నియమించారు. ఆయనకు ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శిగానూ అదనపు బాధ్యతలు అప్పగించారు. అటవీ, పర్యావరణ శాఖల ముఖ్య కార్యదర్శిగా అహ్మద్ నదీమ్‌ను నియమించడంతో పాటు టీపీటీఆర్ఐ డీజీగా ఆయనకు అదనపు బాధ్యతలు ఇచ్చారు. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు ఆ స్థానంలో కొనసాగిన రొనాల్డ్ రోస్‌ను విద్యుత్ శాఖ కమిషనర్‌గా ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆయనకు జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీగా అదనపు బాధ్యతలు కేటాయించారు. ఇక పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌గా ఉన్న శ్రీదేవసేనను కళాశాల, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్‌గా బదిలీ చేశారు. పశుసంవర్ధకశాఖ ముఖ్య కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్, కార్మిక, ఉపాధి శిక్షణశాఖ ముఖ్య కార్యదర్శిగా సంజయ్ కుమార్, యువజన సర్వీసులు, పర్యాటక, క్రీడలశాఖ ముఖ్య కార్యదర్శిగా వాణిప్రసాద్, అటవీ, పర్యావరణశాఖల ముఖ్యకార్యదర్శిగా అహ్మద్ నదీమ్ నియమించారు. ఆయనకు టీపీటీఆర్ఐ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీగా ఉన్న రిజ్వీని వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ముఖ్యకార్యదర్శిగా బదిలీ చేశారు. జీఏడీ ముఖ్యకార్యదర్శిగా సుదర్శన్‌రెడ్డిని నియమించారు. దాసరి హరి చందనను రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా, హెచ్ఎండీఏ కమిషనర్‌గా సర్ఫరాజ్ అహ్మద్‌ను నియమించారు.

## కెసిఆర్‌ను, బిఆర్ఎస్‌ను మోసం చేసిన సంజయ్

**మొదటిపేజీ తరువాయి**

జగిత్యాల జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. దిష్టి బొమ్మలను తగులబెట్టారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. ఉద్యమంలో పాల్గొనకున్నా ఆయనకు కేసీఆర్ పిలిచి మరీ టికెట్ ఇచ్చారు. ఎమ్మెల్సీ కవిత చంటిపిల్లాడిలా అతడిని ఊరూరు తిప్పి ఎమ్మెల్యేగా గెలిపించారు. కేసీఆర్ నమ్మకాన్ని వమ్ము చేసి జగిత్యాల ప్రజలను సంజయ్ మోసం చేశాడని మండిపడ్డారు. రూ.40 కోట్లు తీసుకొని కాంగ్రెస్‌లో చేరాడని ఆరోపించారు. అధికారం కోల్పోగానే పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరి పార్టీని వీడటం దారుణమన్నారు. పోచారానికి కేసీఆర్ ఎంతో విలువ ఇచ్చారని గుర్తు చేశారు. వ్యక్తగత స్వార్థంతోనే పార్టీ మారుతున్నారని విమర్శించారు. పార్టీ ఫిరాయింపులను సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ఆపాలన్నారు. ఎమ్మెల్యే సంజయ్ తన పదవికి రాజీనామా చేసి భేషరతుగా ప్రజలకు క్షమాణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే జగిత్యాలలో తిరుగనివ్వమని హెచ్చరించారు. జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. బీఆర్ఎస్ పార్టీ నుంచి అన్ని విధాల లబ్ధిపొంది ఎమ్మెల్యేగా గెలిచాక వ్యక్తిగత అవసరాల కోసం పార్టీ మారడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సంజయ్ దిష్టిబొమ్మలను తగులబెట్టారు. వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాగా, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు నిరసనగా మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ఆదుకున్న సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డికి ఎలాంటి సమాచారం లేకుండా సీఎం రేవంత్ రెడ్డి సంజయ్ కుమార్ ను పార్టీలో చేర్పించుకోవడం సరికాదని తెలిపారు. ఇక నుంచి కాంగ్రెస్ పార్టీ సాధారణ కార్యకర్తగానే కొనసాగుతానని ఒక ప్రకటనలో తెలిపారు. మరోవైపు సంజయ్ చేరికపై కాంగ్రెస్ శ్రేణులు సైతం ఆగ్రహంగా ఉన్నారు.

## విద్యుత్ ఉత్పత్తి యూనిట్లను సిద్ధం చేయండి

**మొదటిపేజీ తరువాయి**

కిందిస్థాయి ఉద్యోగుల నుంచి సీఈవో వరకు ఒకే కుటుంబంలా సమష్టి కృషి చేసి త్వరితగతిన నాల్గో యూనిట్‌ను సిద్ధం చేసి విద్యుత్ ఉత్పత్తి చేయాలని సూచించారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. నాల్గో యూనిట్ పునరుద్ధరణకు కావాల్సిన రూ.2కోట్ల అంచనా వ్యయాన్ని మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. 2006లో రికార్డు స్థాయిలో 26వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసిన విధంగా ప్రతి ఒక్కరూ విధులు నిర్వహించాలని కోరారు. సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలల ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, కూచుకుల్ల రాజేశ్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, యెన్నం శ్రీనివాసరెడ్డి, తుడి మేఘారెడ్డితోపాటు సంస్థ సీఈ సూర్యనారాయణ, ఎస్ఈ ఆదినారాయణ పాల్గొని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

## ఉప్పల్ ఫ్లై ఓవర్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**మొదటిపేజీ తరువాయి**

ఈ విషయం మంత్రి వద్ద ప్రస్తావించగా.. రహదారి పనులు త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఉప్పల్‌`ఘట్‌కేసర్ ఫ్లై ఓవర్ టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని గడ్కరీ ఆదేశించారు. మంగళవారం కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, భూపేంద్ర యాదవ్‌ను కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరాం అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. తెలంగాణలో ఓటు షేర్ పెంచుకున్నాని సుస్థిర పాలన అందిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. 2018 నుంచి రీజనల్ రింగ్ రోడ్ పై చర్చ జరుగుతుంది కానీ ముందుకు కదలడం లేదని చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చాక రీజనల్ రింగ్ రోడ్ ఎన్నికల కోడ్ వల్ల ఆలస్యం అయ్యిందని తెలిపారు. హైదరాబాద్ విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారిగా మర్చాలని రోజుకి 60 వేల వాహనాలు తిరుగుతాయని చెప్పారు. 17 ప్రమాద జోన్లను గుర్తించామని తెలిపారు. త్వరగా హైదరాబాద్ `విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారి పనులు చేపట్టాలని కోరామని అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు కోసం ప్రత్యేక సమావేశం పెడతామని చెప్పారని తెలిపారు. 16 రోడ్లు పెండిరగ్ లో ఉన్నాయని నూతన జాతీయ రహదారుల కోసం మరో సమావేశం ఏర్పాటు చేస్తామని వెల్లడిరచారని అన్నారు. ఉప్పల్ `ఘాట్ కేసర్ ఫ్లయ్ ఓవర్ టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని అధికారులకు నితిన్ గడ్కరీ ఆదేశాలు జారీ చేశారని అన్నారు. రేపు కిషన్ రెడ్డిని కలుస్తానని తెలిపారు. వచ్చే మూడేళ్లలో రీజనల్ రింగ్ రోడ్డు, విజయవాడ `హైదరాబాద్ 6 లైన్ల రహదారిని పూర్తి చేస్తామని చెప్పారు. ఇకపోతే తెలంగాణలో ఓటు షేర్ పెంచుకున్నాం.. సుస్థిర పాలన అందిస్తున్నామని అన్నారు. హైదరాబాద్ విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారిగా మార్చాలన్నారు.రోజుకూ 60 వేల వాహనాలు తిరుగుతాయని, 370 చోట్ల ప్రమాద జోన్లను గుర్తించినట్లు తెలిపారు.తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌ను మర్యాద పూర్వకంగా కలుస్తామని, రేపు కిషన్ రెడ్డిని కలుస్తామని తెలిపారు. భుపెంద్ర యాదవ్‌తో అటవీ పర్యావరణ అనుమతుల గురించి చర్చిస్తామన్నారు. తెలంగాణ ఎంపీల ప్రమాణస్వీకారానికి హాజరవుతునట్లు తెలిపారు. తాను అభిపవృద్ధి పనుల కోసం వచ్చానని స్పష్టం చేశారు. నేషనల్ హైవే నిధులు ఎక్కువగా తెలంగాణకు ఇవ్వాలని కోరామన్నారు.

## సింగరేణి రక్షణకు కిషన్ రెడ్డి చొరవ చూపాలి

**లేదంటే పరిరక్షణకు ఉద్యమిస్తాం: కోదండరామ్**

హైదరాబాద్ : ఇందిరా గాంధీ బొగ్గు తవ్వకాలను జాతీయం చేసిందని టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. సింగరేణి ఎంతో సమర్థవంతంగా బొగ్గు తవ్వకాలు చేస్తోందని అన్నారు. వేలం వేయడం కంటే సింగరేణి నుంచి ఆదాయం ఎక్కువగా వస్తుందని చెప్పారు. సింగరేణి ఉత్తర తెలంగాణకు గుండెకాయ లాంటిదన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని టీజేఎస్ పార్టీ ఆఫీసులో ఆయన మీడియాతో మాట్లాడుతూ...సింగరేణి పరిధిలో ప్రజలు ఆర్థికంగా ఎదిగారని, సామాజికమార్పుకు కారణం అయ్యిందని చెప్పారు. ఖచ్చితంగా వేలం వేయాలని సుప్రీంకోర్టు చెప్పలేదన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సింగరేణికి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గనులు సింగరేణికి ఇవ్వకపోతే పదేళ్లలో సంస్థ తీవ్రంగా నష్టపోతుందని చెప్పారు. శ్రావణపల్లి గని తవ్వే ప్రాంతం అటవీ భాగం ఎక్కువగా ఉందని అన్నారు. ఇక్కడ బొగ్గు తవ్వితే గ్రామాల్లో చిచ్చు పెట్టినట్టేనని చెప్పారు. కిషన్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. కేంద్రం వినకపోతే సింగరేణి పరిరక్షణ కోసం ఉద్యమానికి సిద్ధమవుతామని వార్నింగ్ ఇచ్చారు. గతంలో సింగరేణి పరిరక్షణ కోసం ప్రొఫెసర్ జయశంకర్ లాగా పోరాటం చేస్తామన్నారు. ప్రైవేటు వారికి గనుల కేటాయింపుతో స్థానికులు ఉపాధి అవకాశాలు కోల్పోతారని కోదండరాం పేర్కొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యం..



**మొదటిపేజీ తరువాయి**

విశ్వాసంతో కొత్త సమావేశాలు ప్రారంభిస్తున్నామని, రాజ్యాంగానికి గౌరవం ఇచ్చి నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల స్వప్నం నెరవేర్చే సంకల్పం తీసుకున్నామని, రేపటితో అత్యయిక పరిస్థితి 50 ఏళ్లు పూర్తివుతుందని, అత్యయిక పరిస్థితి ఒక మచ్చ అని, 50 ఏళ్ల క్రితం జరిగిన పొరపాటు పునరావృతం కాకూడదని మోడీ తెలిపారు. 18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యులంతా ఇప్పటికే పార్లమెంట్ భవనానికి చేరుకున్నారు. ఇక వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న నరేంద్ర మోదీ కూడా పార్లమెంట్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మోదీ మీడియాతో మాట్లాడారు. దేశానికి మూడోసారి సేవచేసే భాగ్యాన్ని కల్పించినందుకు ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. 'ప్రపంచంలో అతిపెద్ద ఎన్నికల పక్రియ నిర్వహించాం. 65 కోట్ల మంది ఓటర్లు ఈ పక్రియలో పాల్గొన్నారు. మా విధానాలకు, అంకితభావానికి జనామోదం లభించింది. ప్రజలు మాకు వరుసగా మూడోసారి సేవచేసే అవకాశం కల్పించారు. ఇది చాలా పవిత్రమైన రోజు. కొత్త సభ్యులకు స్వాగతం. కొత్త ఆశలు, కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలి. అందరి సహకారంతో భరతమాత సేవలో పాల్గొంటాం. కొత్త లక్ష్యాలను చేరుకోవడానికి మనమంతా కృషి చేయాలి. 2047 వికసిత్ భారత్ సంకల్పం, లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా సాగుతాం. రాజ్యాంగానికి గౌరవం ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటాం. కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతాం. భారత ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా కృషి చేస్తాం' అని మోదీ తెలిపారు. ఎమర్జెన్సీ ద్వారా ప్రజాస్వామ్యంపై పడిన మచ్చకు 50 ఏళ్లు అని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పట్లో ప్రజలను జైళ్లలో వేసినట్లు చెప్పారు.ఉదయం పార్లమెంట్‌కు చేరుకున్న ప్రధాని మోదీకి కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్వాగతం పలికారు. స్వాతంత్య్ర వచ్చిన తర్వాత తొలిసారిగా లోక్‌సభ ఎంపీల ప్రమాణస్వీకారం మన కొత్త పార్లమెంట్ భవనంలో జరగనుంది. ఈ శుభ సమయాన కొత్తగా ఎన్నికైన సభ్యులకు స్వాగతాభినందనలు తెలియజేస్తున్నా. ప్రజలు మా విధానాలను విశ్వసించారు. దేశానికి మూడోసారి సేవ చేసే భాగ్యాన్ని ప్రజలు కల్పించారు. సరికొత్త విశ్వాసంతో నేడు కొత్త సమావేశాలు ప్రారంభిస్తున్నాం. రాజ్యాంగానికి గౌరవం ఇచ్చి నిర్ణయాలు తీసుకుంటాం. ప్రజల స్వప్నం నెరవేర్చే సంకల్పం తీసుకున్నాం. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలకు చురకలంటించారు. ఈ దేశానికి మంచి, బాధ్యతాయుతమైన విపక్షం అవసరం. ప్రజాస్వామ్య మర్యాదను కాపాడేలా, సామాన్య పౌరుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతిపక్షాలు నడుచుకుంటాయని ఆశిస్తున్నా. డ్రామాలు, ఆటంకాలను ప్రజలు కోరుకోవట్లేదు. నినాదాలు ఆశించట్లేదు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు విపక్షాలు కూడా సహకరించాలని ప్రధాని హితవు పలికారు.

### కొత్త పార్లమెంట్ భవనంలో సభ్యుల ప్రమాణం

అయితే విపక్ష ఎంపిలు కొందరు ఇందుకు ముందుకు రాలేదు. అనంతరం కేంద్రమంత్రులు, ఇతర సభ్యులతో ప్రొటెం స్పీకర్ లోక్‌సభ సభ్యులుగా ప్రమాణం చేయించారు. మంత్రుల్లో తొలుత రాజ్‌నాథ్ సింగ్ తరవాత అమిత్ షా, గడ్కరీ, శివరాజ్‌సింగ్ చౌహాన్‌లు వరుసగా ప్రమాణం చేశారు. తొలిరోజు 280 మంది ఎంపీలు ప్రమాణం చేయనున్నారు. మిగిలిన వారితో మంగళవారం ప్రమాణస్వీకారం చేయిస్తారు. అనంతరం స్పీకర్ ఎన్నికకు నామినేషన్ కార్యక్రమం ప్రారంభమవుతుంది. 26న స్పీకర్ ఎన్నిక పూర్తవుతుంది. 27న రాజ్యసభ కూడా ప్రారంభం కానుంది. అదే రోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించ నున్నారు. విపక్ష ఇండియా కూటమి ఎంపీలు పార్లమెంటు సముదాయంలోని పాత భవనం వద్ద కలుసుకుని, అక్కడి నుంచి నూతన భవనం వరకు ర్యాలీగా వచ్చారు. మొన్నటివరకు మహాత్మా గాంధీ విగ్రహం ఉన్న ప్రాంతంలో రాజ్యాంగం చిరు ప్రతులను చేతపట్టుకుని కొంతసేపు నిరసన చేపట్టారు. అనంతరం వీరంతా ఒకేసారి లోక్‌సభకు వెళ్లారు. సభ ప్రారంభం కాగానే కేరళలోని వయనాడ్ స్థానానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన రాజీనామాను స్పీకర్ ఆమోదించారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ రాహుల్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అనంతరం వయనాడ్‌ను వదులకుని రాయ్‌బరేలీ ఎంపీగా కొనసాగాలని ఆయన నిర్ణయించుకున్నారు.

**తెలుగులో ప్రమాణం చేసిన తెలుగు ఎంపిలు**

కేంద్రమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన ఇవాళ పార్లమెంట్‌లో ఎంపీగా ప్రమాణం చేశారు. శ్రీకాకుళం నుంచి మూడోసారి ఎంపీగా విజయం సాధించిన రామ్మోహన్ ఇప్పుడు తొలిసారి కేంద్రమంత్రి అయ్యారు. గతంలో రామ్మోహన్ నాయుడు తండ్రి ఎర్రన్నాయుడు కూడా కేంద్రమంత్రిగా దేశానికి సేవలు అందించారు. ఉత్తరాంధ్రకు చెందిన మరో ఎంపీ సైకిల్‌పై పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యారు. విజయనగరం నుంచి విజయం సాధించిన కిలిశెట్టి అప్పలనాయుడు తనకు సీటు ఇచ్చి పార్లమెంట్‌లో కూర్చోబెట్టిన సైకిల్‌పైనే లోక్‌సభ సమావేశాలకు హాజరయ్యారు. ముందుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. రాజ్ నాథ్ సింగ్, అమిత్ షా ప్రమాణం చేశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు తెలుగులో ప్రమాణం చేశారు. ప్రధాని మోదీతో ప్రమాణస్వీకారాలు ప్రారంభమ య్యాయి. ఆ తర్వాత కేంద్ర మంత్రుల ప్రమాణాలు కొనసాగాయి. రెండ్రోజుల పాటు ఎంపీలు సభలో ప్రమాణం చేయబోతున్నారు. తొలి రోజు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగు రాష్ట్రాల ఎంపీలు తెలుగులో ప్రమాణం చేయడం విశేషం.తొలుత ఎన్డీయే మంత్రివర్గంలోని కేంద్రమంత్రులు జి.కిషన్‌రెడ్డి (భాజపా), కింజరాపు రామ్మోహన్ నాయుడు (తెదేపా), పెమ్మసాని చంద్రశేఖర్ (తెదేపా), బండి సంజయ్ (భాజపా), భూపతి రాజు శ్రీనివాసవర్మ (భాజపా) తెలుగులో ప్రమాణస్వీకారం చేశారు. మంత్రిమండలి సభ్యుల ప్రమాణం పూర్తయిన తర్వాత ఆంగ్ల అక్షరమాల క్రమం ప్రకారం రాష్ట్రాలకు చెందిన ఎంపీలు ప్రమాణం చేశారు. తొలుత ఏపీ ఎంపీలకు అవకాశం రాగా.. అందులోనూ కొందరు ఎంపీలు తెలుగులో ప్రమాణం చేశారు. వీరిలో మతుకుమిల్లి శ్రీభరత్, కలిశెట్టి అప్పలనాయుడు, దగ్గుబాటి పురందేశ్వరి, వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్ (చిన్ని), లావు శ్రీకృష్ణ దేవరాయలు ఉన్నారు. మిగతా వారు హిందీ, ఇంగ్లీష్‌లలో ప్రమాణం చేశారు. ఇక, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెదేపా ఎంపీ అప్పలనాయుడు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా పంచెకట్టులో తొలిరోజు సభకు హాజరయ్యారు.

# రక్షణ భూముల విషయంలో కేంద్రం ఆలోచించాలి

**మొదటిపేజీ తరువాయి**

నికి చెందిన 2,462 ఎకరాల భూములను ఇమారత్ పరిశోధన కేంద్రం (ఆర్‌సీఐ) ఉపయోగించుకుంటున్న విషయాన్ని ముఖ్యమంత్రి రక్షణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.రాష్ట్ర ప్రభుత్వం, రక్షణ శాఖ భూముల పరస్పర బదిలీకి అంగీకరించాలని రక్షణ శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజజప్తి చేశారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలు భేటీ అయ్యారు. హైదరాబాద్ నగరంలో రహదారులు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ పరిధిలో ఉన్న భూములు కేటాయించాలని రాజ్‌నాథ్ సింగ్‌ను సీఎం కోరారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని నివారిం చేందుకు మెహిదీపట్నం రైతు బజార్ వద్ద స్కైవాక్ నిర్మిస్తున్నామని, ఇందుకోసం అక్కడ ఉన్న రక్షణ శాఖ భూమి 0.21 హెక్టార్లను బదిలీ చేయాలని కేంద్రమంత్రిని సీఎం కోరారు. రాష్ట్రంలో స్కై వేల నిర్మాణం, రక్షణ శాఖ భూముల బదలాయింపులపై రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ చర్చించారు. వరంగల్ నగరానికి గతంలోనే సైనిక్ స్కూల్ మంజూరు చేసినా గత రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణ పరంగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. వరంగల్ సైనిక్ స్కూల్ అనుమతుల గడువు ముగిసినందున అనుమతులు పునరుద్ధరించాలని లేదా తాజాగా మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఈ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ తో పాటుగా కొత్తగా ఎన్నికైన లోక్ సభ ఎంపీలు మల్లు రవి, రఘురామిరెడ్డి, బలరాం నాయక్, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

**తెలంగాణకు 2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయండి**

**కేంద్రమంత్రి ఖట్టర్‌కు సిఎం రేవంత్ వినతి**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం తన ఢల్లీ పర్యటనలో భాగంగా బిజీ బిజీగా గడిపారు. అందులో భాగంగా కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఈ ఆర్థిక సంవత్సరంలో బీఎల్‌సీ మోడల్‌లో తెలంగాణకు 2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్రమంత్రి ఖట్టర్‌కు సీఎం విజ్ఞప్తి చేశారు. అలాగే నిరుపేదలకు వారి సొంత స్థలాల్లో 25 లక్షల ఇళ్లు నిర్మించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిన విషయాన్ని మంత్రి ఖట్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇక రాష్ట్రంలో తాము నిర్మించదలచిన 25 లక్షల ఇళ్లలో 15 లక్షల ఇళ్లు పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలోకి వస్తాయని.. వాటిని లబ్ధిదారు ఆధ్వర్యంలోని వ్యక్తిగత గృహ నిర్మాణం (బీఎల్‌సీ) పద్ధతిలో నిర్మించనున్నట్లు కేంద్ర మంత్రికి రేవంత్ వివరించారు. ఆర్థిక సంవత్సరంలో బీఎల్‌సీ మోడల్‌లో తెలంగాణకు 2.70లక్షల ఇండ్లను మంజూరు చేయాలని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రిని సీఎం ఆయన నివాసంలో సోమవారం కలిశారు. పేదలకు సొంత స్థలాల్లో 25లక్షలు ఇండ్లు నిర్మించాలని నిర్ణయించిందని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయించిన ఇండ్ల 15లక్షల ఇండ్లు పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలోకి వస్తాయని.. వాటిని లబ్ధిదారు ఆధ్వర్యంలోని వ్యక్తిగత ఇండ్ల నిర్మాణం పద్ధతిలో నిర్మించనున్నట్లు మంత్రికి వివరించారు.ప్రధానమంత్రి ఆవాస యోజనను (పట్టణ)`పీఎంఏవై (యూ) కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం తీసుకున్నందున, 2024`25 సంవత్సరానికి పీఎంఏవై (యూ) కింద మంజూరు చేసే ఇంటి నిర్మాణ వ్యయం నిధులు పెంచాలని, రాష్ట్రంలో తాము నిర్మించే ఇళ్లను పీఎంఏవై (యు) మార్గదర్శకాల ప్రకారం నిర్మిస్తామని వివరించారు. పీఎంఏవై (యూ) కింద ఇప్పటి వరకు తెలంగాణకు 1,59,372 ఇళ్లు మంజూరు చేసి రూ.2,390.58 కోట్లు గ్రాంట్‌ను ప్రకటించారని సీఎం గుర్తు చేశారు. అయితే, ఇందులో ఇప్పటి వరకు కేవలం రూ.1,605.70 కోట్లు మాత్రమే విడుదల చేశారని.. మిగతా నిధులు విడుదల చేయా లని కోరారు.స్మార్ట్ సిటీ మిషన్ కింద చేపట్టే పనులు పూర్తి కానుందున మిషన్ కాల పరిమితిని 2025, జూన్ వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద తెలంగాణలో వరంగల్, కరీంనగర్ నగరాల్లో పనులు చేపట్టినట్లు ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మిషన్ కింద వరంగల్‌లో 45 పనులు పూర్తయ్యాయని.. రూ.518 కోట్ల వ్యయంతో చేపట్టిన మరో 66 పనులు కొనసాగుతున్నాయన్నారు. కరీంనగర్‌లో 25 పనులు పూర్తయ్యాయని, రూ.287 కోట్ల వ్యయంతో చేపట్టిన 22 పనులు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితి ఈ ఏడాది జూన్ 30తో ముగుస్తోందని, ప్రజా ప్రయోజనార్థం పనులు ముగిసే వరకు మిషన్ కాలపరిమితిని మరో ఏడాది పొడిగించాలని కోరారు.



# మంత్రి దామోదరతో జూడాల చర్చలు

**అసంపూర్తిగా ముగింపు...సమ్మె కొనసాగింపు**

హైదరాబాద్ : తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ జూనియర్ డాక్టర్లు జూడాలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సోమవారం వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహంతో జూడాలు చర్చలు జరిపారు. అయితే, ఈ చర్చలు అసంపూర్తిగా ముగిశాయని జూడాలు వెల్లడిరచారు. కొన్ని అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించారని, మరికొన్ని అంశాలపై మరోసారి చర్చించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆయా అంశాలపై ప్రతిపాదనలను మంత్రి ఉన్నతాధికారులకు పంపించినట్లు జూడాలు తెలిపారు. వైద్యుల భద్రత గురించి మంత్రి ఆలోచిస్తామన్నారని, స్టైఫండ్‌కు గ్రీన్‌ఛానల్‌పై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్లు జూడాలు తెలిపారు. సమ్మె కొనసాగింపుపై రాష్ట్రస్థాయి జూడాలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని, అప్పటి వరకు సమ్మె యథాతథంగా కొనసాగిస్తామని చెప్పారు. గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి ప్రతినెలా స్టైపెండ్ చెల్లింపు, సూపర్ స్పెషాలిటీ సీనియర్ రెసిడెంట్‌లకు రూ.1.25 లక్షల గౌరవ వేతనం, వైద్యకళాశాలలో పెంచిన 15 శాతం సీట్లలో ఏపీ విద్యార్థులకు అవకాశం ఇవ్వకూడదని, వైద్యులపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలనే పలు డిమాండ్లతో జూడాలు సమ్మె చేస్తున్నారు.ఈ సమావేశంలో జూడాలు పలు డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. మరి కొన్ని అంశాలపై మరోమారు చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆయా అంశాలపై ప్రపోజల్స్ ఉన్నతాధికారులకు పంపిచినట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతానికి సమ్మె యధాతథంగా కొనసాగిస్తామని జూడాలు తెలిపారు.




# ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి

**కాంగ్రెస్ అగ్రనేతలో చర్చ కోసం ఎదురుచూపు**

**సిఎం వెంట మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క**

**మంత్రివర్గ విసతరణ, పిసిసి చీఫ్ మార్పుపై ఊహాగానాలు**

**న్యూఢిల్లీ:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢల్లీలో ఉన్నారు. ఆయన వెంట మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క ఉన్నారు. వీరితో వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ జత కలిశారు. ఆయన సోమవారం ఢల్లీ వెళ్ళారని సమాచారం. ముఖ్యనేతలంతా ఢల్లీలో ఉండటం ప్రాధాన్యం సంతరించుకుంది. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని, అలాగే పిసిసి చీఫ్‌ను మారుస్తారని అంటున్నారు. కొందరు ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారికి ఏమైనా పదవులు కట్టబెడతారా అన్నది కూడా ఆసక్తిగా మారింది. ఆ అంశంపై ఢల్లీ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించే అవకాశం ఉంది. మంత్రి పదవి కోసం ఆశవాహులు చాలా మంది ఉన్నారు. ఇటీవల పార్టీలో చేరిన పోచారం శ్రీనివాస రెడ్డికి బెర్త్ ఖాయం అనే వార్తలు వినిపిస్తున్నాయి. సామాజిక సమీకరణాల ఆధారంగా ఎంపిక చేసే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణ, పార్టీలో చేరికల గురించి హైకమాండ్‌తో సీఎం రేవంత్ కాంగ్రెస్ అగ్రనేతలతోచర్చిస్తారు. ఇటీవలే పోచారం శ్రీనివాస రెడ్డి, తర్వాత జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేరారు. 20 మంది వరకు పార్టీలో చేరతారని కాంగ్రెస్ నేత దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతోపాటు రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ పదవి ఈ నెల 27వ తేదీతో ముగియనుంది. కొత్త పీసీసీ చీఫ్ నియమించాల్సి ఉంది. సీఎం పదవితోపాటు పీసీసీ చీఫ్ పదవి ఒకరికే ఇవ్వరు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్.. పీసీసీ చీఫ్‌గా ఇన్నాళ్లూ కొనసాగారు. మరొకరికి పీసీసీ చీఫ్ పదవి ఇచ్చే ఛాన్స్ ఉంది. ఢల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి పలువురు కేంద్రమంత్రులను కలిసే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి కార్యాలయం కేంద్రమంత్రులను సమయం కోరిందని తెలిసింది. విభజన హామీల అమలు, ఇతర అంశాల గురించి కేంద్రమంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ చర్చించే అవకాశం ఉంది.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు

**సుప్రీంను ఆశ్రయించే యోచనలో బిఆర్ఎస్**

హైదరాబాద్ : ప్రజల తీర్పుకు వ్యతిరేకంగా తమ పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరుతున్న ఎమ్మెల్యేల అనర్హత విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఎమ్మెల్యేలు నిబంధనలు విరుద్ధంగా పార్టీ మారడంపై న్యాయ నిపుణులతో చర్చిస్తున్నారు. ఈ క్రమంలో సుప్రీంలో సవాల్ చేయాలని బిఆర్ఎస్ నిర్ణయించింది. పార్టీ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాసరెడ్డి, సంజయ్ కుమార్ తదితరులు పార్టీని వీడారు. ఈ క్రమంలో వీరిపై అనర్హత వేటు వేయించేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు న్యాయ నిపుణులతో చర్చించింది.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**ఖమ్మం, జూన్ 24, (నినాదం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం చేపట్టి, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆదేశిస్తూ, సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామం నుండి ఈదబోయిన మల్లయ్య, తనకు సర్వే నెం. 1601 లో 12 కుంటల భూమి కాల్వ భూసేకరణ క్రింద తీసుకున్నట్లు, నష్టపరిహారం రాలేదని, ఇప్పించుటకు కోరగా, జిల్లా ఇరిగేషన్ అధికారిని తగుచర్య కై అదనపు కలెక్టర్ ఆదేశించారు. బోనకల్ మండలం నారాయణపురం నుండి కాట్ర రామకృష్ణ, సర్వే నెం. 257, 258, 259 లలో. 4.12 కుంటల భూమిలో తమ తండ్రి గారి వాటా నుండి 2.12 కుంటల భూమికి గాను 1.30 కుంటల భూమి మాత్రమే పాస్ బుక్‌లో నమోదు అయినట్లు, మిగతా భూమి నమోదుకు కోరగా, బోనకల్ తహశీల్దార్ ను పరిశీలించి, చర్యలకై ఆదేశించారు. రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం నుండి ఏ. పద్మ, తమ భూమి, విజయవాడ- నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే క్రింద సేకరణ చేశారని, స్థల స్వభావం మార్పు చేసి, మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం ఇప్పించగలందులకు కోరగా, ఖమ్మం ఆర్డీవో ను తగుచర్యకై ఆదేశించారు. స్థానిక మామిళ్లగూడెం నుండి జి. రంగమ్మ, తనకు స్వాతంత్ర్య సమర యోధుల క్రింద గుడిమల్ల సర్వే నెం. 289లో 2011లో ఇంటి స్థలం ఇచ్చారని, అట్టి స్థలం గుట్టలతో ఇల్లు కట్టుకోవడానికి అనువుగా లేదని, అనువుగా ఉన్న మరో స్థలం ఇప్పించగలందులకు కోరగా, ఖమ్మం ఆర్డీవోను తగు చర్య కై ఆదేశించారు. వివిం. బంజర, పెనుబల్లి మండలం నుండి బందారు మణికంఠ, తనకు ఉపాధి కొరకు మీసేవా కేంద్రం మంజూరు కు కోరగా, ఇడిఎంకు తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం, ఖానాపురం హావేలిలో స్వాతంత్ర్య సమరయోధులకు సర్వే నెం. 37లో ఇచ్చిన ప్లాట్లకు మౌళిక సదుపాయాల కల్పనకు ప్లాటుదా రులు కోరగా, ఖమ్మం అర్బన్ తహశీల్దార్‌ను పరిశీలించి, తగుచర్యకై ఆదే శించారు. ఖమ్మం నుండి భూక్యా జ్యోతి, తాను ఏఎన్‌ఎంగా పనిచేసినట్లు, వైద్య, ఆరోగ్య శాఖలో ఏఎన్‌ఎం పోస్టు ఇప్పించగలందులకు కోరగా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి ని పరిశీలనకై ఆదేశించారు. చందుపట్ల గ్రామం, కల్లూరు మండలం నుండి తిరుపతి రావు, తన కుమార్తె పరీక్ష వ్రాయగా, పాల్వంచ టిజి డబ్ల్యూఆర్ఎస్‌లో సీటు వచ్చినట్లు, దగ్గరలోని కల్లూరు సాంఘీక సంక్షేమ గురుకులంలో సీటు ఇప్పించుటకు కోరగా, పరిశీలనకై జిల్లా సాంఘీక సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం నుండి ఎస్ కె. జాని మహ్మద్ తనకు ఇల్లు, పెన్షన్ మంజూరు కు కోరగా, పరిశీలనకై తహశీల్దార్ ను ఆదేశించారు. కొనిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామం నుండి ఎస్కె. ఉబెదుల్లా, తనకు వికలాంగుల పెన్షన్ మంజూరుకు కోరగా, తగుచర్యకై డిఆర్డీవో ని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమ అనంతరం అధికారులతో, అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించి, సీఎంఓ ప్రజావాణి దరఖాస్తులు జిల్లాల్లో వివిధ శాఖలకు సంబంధించి 328 పెండింగులో ఉన్నట్లు, ఇట్టి దరఖాస్తులు యుద్ధప్రాతిపదికన పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, జెడ్పి సిఇఓ వినోద్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కార్యదర్శులు మినీ కలెక్టర్లుగా వ్యవహరించాలి



**చింతపల్లి, జూన్ 24(నినాదం న్యూస్):** గ్రామాలలో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో గ్రామ కార్యదర్శులు గ్రామాలకు మినీ కలెక్టర్లుగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కార్యదర్శులకు గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉంటాయని, వారి యొక్క సమస్యలను పరిష్కరించడం లో గ్రామస్థాయిలో ఒక మినీ కలెక్టర్ గా వ్యవహరించాలని అన్నారు. గ్రామ ప్రజలతో మమేకమై వారి యొక్క సమస్యలను తెలుసుకోవడానికి కార్యదర్శులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందేలా చూడాలని ఆయన సూచించారు. గ్రామస్థాయిలో పరిష్కరించరాని సమస్యలను మండల స్థాయిలో పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. మండల స్థాయిలో కూడా పరిష్కరించలేని సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశించారు. గ్రామంలో ఉన్న కార్యదర్శులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, ఫీల్డ్ అసిస్టెంట్లు , విద్యుత్తు సిబ్బంది తదితరులతో కలిసి ఒక గ్రామ జట్టుగా ఏర్పడి గ్రామంలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించినప్పుడు, ప్రజలు ఆనందంగా జీవించగలరని ఆయన అన్నారు. గ్రామ కార్యదర్శులకు ధరణి పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. జిల్లాలో ధరణికి సంబంధించిన సమస్యలు అత్యధికంగా ఉన్నాయని ఆయన తెలిపారు. అందు కోసం కార్యదర్శులు గ్రామస్థాయిలో ధరణి సమస్యలను పరిష్కరించడంలో కృషి చేయాలని ఆయన అన్నారు. గ్రామ జట్టు ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు ప్రతి రైతుకు పాసుబుక్ ఉండేలా చూడాలన్నారు. ధరణి పట్ల అన్ని శాఖల అధికారులకు అవగాహన ఉండాలన్నారు. ప్రతి రైతుకు యాజమాన్యపు హక్కు పుస్తకం కలిగి ఉన్నాడా లేడా, సదరు రైతు పొజిషన్లో ఉన్నాడా లేదా, లీగల్ గా భూమి ఉన్నదా లేదా, రీ సెటిల్మెంట్ సర్వే రిజిస్టర్లో సర్వేనెంబర్ నమోదై ఉన్నదా లేదా తదితర అంశాలను పరిశీలించి సాధ్యమైనంత మేర రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ప్రతి ఉద్యోగి ప్రజల కోసం మాత్రమే పనిచేయాలని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించినప్పుడే ఉద్యోగ ధర్మాన్ని పాటించినట్లవుతుందని, తద్వారా మానసిక ఆనందం కలుగుతుందని ఆయన అన్నారు. ఏది ఏమైనా ప్రజావాణి లో బాధితులు ఇచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించడానికి మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు విధిగా కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు ఇచ్చిన ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీరాములు,ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మండల ప్రత్యేక అధికారి, డి డబ్ల్యు ఓ. సక్కు భాయి, ఎంపీడీవో సుజాత, తాసిల్దార్ విజయ్ కుమార్, వివిధ శాఖల అధికారులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ఎన్‌టిఏ సంస్థ దిష్టి బొమ్మ దగ్ధం

**చింతపల్లి, జూన్ 24 (నినాదం న్యూస్)** ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎల్సి వెంకట్ బాల్మూర్ పిలుపు మేరకు, దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలు నాయక్ సూచన మేరకు నీట్ పరీక్ష ను రద్దు చేసి, తిరిగి నిర్వహించాలని ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు రాజేష్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్‌టిఏ., ఎన్‌డిఏ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ. దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షుడు నేనావత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి పార్టీల పొత్తులపై ఉన్న శ్రద్ధ ,విద్యార్థుల భవిష్యత్తుపై లేదని, జరిగిన ఆత్మహత్యలకు ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ పామర్,పవన్,దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జి గోవిందు రవి, కొండల్, కోటేష్, జావీద్, నల్ల సతీష్,వంశీగౌడ్, బన్నీ, సాయి, శివ, సాత్విక్, అస్లాం, గౌస్, సోనూ, అషు, తదితరులు పాల్గొన్నారు.

**DOCUMENT LOST**

I would like to inform General Public that, Document No. 8902 / 2018 dated 12-10-2018, registered at SRO Kukatpally in favour of Sri. Gudla Shravan S/o. Sri. Manikyam, have been misplaced / lost in transit and not traceable. If any person/s who finds it, Please Contact Sri. Chetan Sachdeva on 9394030848.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు

- దోమల నివారణ చర్యలు తీసుకోవాలి
- తాగునీరు కలుషితం కాకుండా చూడాలి
- పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాల్లో పారిశుధ్యం, ఆహారం తనిఖీ చేయాలి
- అధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్-24(నినాదం):** సీజనల్ వ్యాధులను నియంత్రణకు అవసర మైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. సోమవారం నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో ఆయన ఎంపీడీవోలు కమిషనర్లతో సీజనల్ సమస్యల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గత లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా నివారించాలన్నారు. గ్రామాలు.పట్టణాల్లో రెగ్యులర్ గా ఫాగింగ్ నిర్వహించాలన్నారు. స్థానిక సంస్థల అధికారులు, వైద్యాధి కారులు సమన్వయంతో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ దోమలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో అవసరం మేర బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేసే తాగునీరు ఎక్కడా కలుషితం కాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులను రెగ్యులర్‌గా శుభ్రం చేయాల న్నారు. గ్రామాలు, పట్టణాల్లో అంధకారం లేకుండా వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, గురుకులాలు, మోడల్ పాఠశాలలు, కేజీబీవీలను పంచాయతీ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్కడి పారిశుధ్యం, పరిసరాలు, పిల్లలకు సరఫరా చేసే ఆహారం వాటిని పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. వానాకాలంలో పారిశుధ్య నిర్వహణ అత్యంత ప్రాధాన్యం అని అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్నారు. మున్సిపాలిటీల లో ఎమర్జెన్సీ రెస్క్యూ బృందం ఏర్పాటు చేసుకోవాలన్నారు. పారిశుధ్య ఇతర సమస్యల పై ఫిర్యాదు చేసేందుకు మున్సిపాలిటీలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటలు, నీటి వనరులను తనిఖీ చేయాలన్నారు. ఎక్కడైనా కట్ట బలహీనంగా ఉంటే వెంటనే మరమ్మత్తులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యుత్ వైర్లను, ట్రాన్స్ ఫార్మర్లు, స్తంభాలను ఒకసారి చెక్ చేసుకోవాల ని కలెక్టర్ శ్రీ హర్ష సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ అరుణశ్రీ, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**టాస్క్ భవనం ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి...** పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం లోని టాస్క్ భవనాన్ని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష సందర్శించారు. ఇక్కడ జరుగుతున్న అధునీకరణ పనులను తనిఖీ పరిశీలించారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవన్నారు. కలెక్టర్ వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ మేనేజర్ గంగా ప్రసాద్, పంచాయతీ రాజ్ ఈఈ గిరీష్ బాబు, డీఈ శంకరయ్య, ఏపీఎం సంపత్ ఉన్నారు.

**గడువులోగా సీఎంఆర్ డెలివరీ పూర్తి చేయాలి...** జిల్లాలో ఖరీఫ్ 2023-24, రబీ 2023-24 సీజన్ కు సంబంధించి సీఎంఆర్ డెలివరీ గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి అధికారులతో సి.ఎం.ఆర్. డెలివరీ, రేషన్ బియ్యం అక్రమ రవాణా నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. ఖరీఫ్ 2023-24 సీజన్ లో పెద్దపల్లి జిల్లాలోని రైస్ మిల్లులకు లక్షా 29 వేల 1,29,199.95 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ డెలివరీ చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 42 శాతం (54 వేల 416.48 మెట్రిక్ టన్నుల) చేశారన్నారు. భారత ఆహార సంస్థలు నిర్దేశించిన లక్ష్యంలో 99 శాతం బాయిల్డ్ రైస్, 32 శాతం రా రైస్, పౌరసరఫరాల సంస్థ కార్పొరేషన్ కు 84 శాతం మేర బ్రోకెన్ రైస్ డెలివరీ పూర్తి చేసినట్లు అధికారులు వివరించారు. రబీ 2023-24 సీజన్ లో పెద్దపల్లి జిల్లాలో ఉన్న రైస్ మిల్లులకు 2 లక్షల 81 వేల 506 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ డెలివరీ చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు( 12 శాతం) అనగా 33 వేల 89 మెట్రిక్ టన్నులు చేసినట్టు తెలిపారు. భారత ఆహార సంస్థలు నిర్దేశించిన లక్ష్యంలో 59 శాతం బాయిల్డ్ రైస్ డెలివరీ పూర్తి చేసినట్లు అధికారులు పేర్కొన్నా రు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్, రబీ సీజన్ లలో జిల్లాలో రైస్ మిల్లులకు కేటాయించిన సీఎంఆర్ రా రైస్, బాయిల్డ్ రైస్ లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ నిల్వలపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలను అరికట్టేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవా లన్నారు. రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించా లని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.



# జాతీయ రహదారి 63 అలైన్మెంట్ మార్చాలి

## పిడి కార్యాలయం ముందు రైతుల ధర్నా



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 24 (నినాదం న్యూస్):** జాతీయ రహదారి 63బాధిత రైతులు తమ భూముల గుండా అన్యాయంగా రోడ్లు పోవడానికి నిరసిస్తు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నేషనల్ హైవే పిడి కార్యాలయం ముందు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడి,మంత్రి నితిన్ గడ్కరీ ల చిత్రపటాలతో సోమవారం రైతులు ధర్నా నిర్వహించారు.అనంతరం పిడి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు తుల మధుసూదన్ రావు మాట్లాడుతు జాతీయ రహదారి 63కు సంబంధం చి అధికారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, 3అలైన్మెంట్లు మార్చి 3వ అలైన్మెంట్‌గా 72నోటిఫికేషన్ జారీ చేసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. 72నోటిఫికేషన్ ద్వారా ఇప్పటికే ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద భూములు కోల్పోయి నిర్వాసితులైన రైతులు తిరిగి మరోసారి భూములు కోల్పోయే పరిస్థితి వచ్చిందని,వారు మరోసారి భూములు కోల్పోవడం చట్ట విరుద్ధమని,ఆ రైతులు భూములను నేషనల్ హైవే అధికారులు తీసుకోవడాన్ని నేరంగా పరిగణించాలని డిమాండ్ చేశారు.గతంలో 14/3/2024 నాడు ఇచ్చిన గెజిట్ నెంబర్ 12 32 నోటిఫికేషన్ ను అలాగే ఉంచి దాన్ని ఎందుకు రద్దు చేశారని ప్రశ్నించారు.పాత నోటిఫి కేషన్ ద్వారా బ్రౌన్ ఫీల్డ్ లో ఏ ఒక్క రైతుకు నష్టం జరగకుండా ఒక ఎకరం కూడా భూసేకరణ లేకుండా కేంద్ర ప్రభుత్వానికి వేలకోట్ల రూపాయలు మిగిలే విధంగా నిర్మాణం పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉండెనని,కానీ ఇక్కడ ఎన్ హెచ్ ఎ ఐ అధికారులు అవినీతికి పాల్పడి కొంతమంది రాజకీయ దళారులతో చేతులు కలిపి బడా పెట్టుబడిదారుల కోసం,రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం పాత అలైన్మెంట్‌ని మార్చి గత ఫిబ్రవరి నెలలో 72నోటిఫికేషన్ ఇవ్వడం, 72నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు నష్టం జరుగుతున్నా కూడా అవేవీ పరిగణనలోకి తీసుకోకుండా ఎన్ హెచ్ ఎ అధికారులు కేవలం వారి జేబులు నింపుకోవడానికి,కేంద్ర ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారని అన్నారు.ఇంత పెద్ద మొత్తంలో ఎన్ హెచ్ ఎ 63రహదారి నిర్మాణంలో జరుగుతున్న అవినీతి కేంద్ర ప్రభుత్వానికి తెలిసేంతవరకు తమ పోరాటం ఆగదు అన్నారు. ఎన్‌హెచ్‌ఎ అధికారుల తప్పుడు విధానాల వల్ల వందలాది రైతుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని దానికి పూర్తి బాధ్యత ఎన్ హెచ్ ఎ అధికారులదే అన్నారు. ఇప్పటికైనా అధికారులు తమ తప్పుడు నిర్ణయాలను మార్చుకుని గత సంవత్సరం ఇచ్చిన నోటిఫికేషన్ నెంబర్12 32 ని పునరుద్ధరించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా కొత్తగా ఇచ్చిన 72నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు లగిసెట్టి రాజమౌళి,జనార్దన్ రెడ్డి, పెట్టం తిరుపతి, తిప్పని మల్లేష్, గొల్ల తిరుపతి,మంచిగట్ల మల్లేష్, గుమ్ముల శ్రీనివాస్, వడ్నాల శ్యాం, కొండల్ రెడ్డి,అల్లి పరమేష్,అల్లి లక్ష్మి,కనుకుంట్ల మల్లయ్య, సోమ రాములు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో అర్హులకు డబుల్ బెడ్ రూమ్‌లు అందిస్తాం

**వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి**



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 24 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం వరంగల్ కూడా కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అద నపు కలెక్టర్ రాధిక గుప్తాలతో కలిసి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పలు పథకాల క్రింద చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. త్వరలో అర్హులకు డబుల్ బెడ్ రూమ్‌లు అందిస్తామని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో రెండు పడక గదుల నిజమైన అర్హులకు కేటాయింపు, వర్షాకాలంలో నగరం వరద ముంపు నివారణ కు చర్య లు, పలు పథకాల క్రింద చేపడుతున్న అభివృద్ధి అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం, పచ్చధనం, భద్రకాళి బండ్‌పై వజ్రోత్సవ్, వన మహోత్సవ్, స్మార్ట్ సిటీ అభి వృద్ధి పనుల పురోగతి, కుడా ఆధ్వర్యంలో కొనసాగుతున్న కాళోజీ కళా క్షేత్రం నిర్మాణ పనుల ప్రగతి, భద్రకాళి మాడ వీధుల అభివృద్ధి పనులు, వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణం, ఇన్నర్ రింగ్ రోడ్డు, వరంగల్ మాస్టర్ ప్లాన్, రోడ్లు భవనాల శాఖ ద్వారా చేపడుతున్న కాజిపేట ఆర్వోబి, ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి కూలంకషంగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమి షనర్ అనిసూర్ రషీద్, డిప్యూటీ కమిషనర్ రవీందర్,సిటీ ప్లానర్ వెంకన్న, ఆర్ అండ్ బి ఇంచార్జి ఈఈ సురేష్ బాబు, ఇరిగేషన్ ఈఈ ఆంజనేయులు, రెవెన్యూ, మునిసిపల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ గుడి మాన్యం కబ్జాదారులకు ఖబర్దార్

## పోతరవేని క్రాంతి కుమార్



**మంథని జూన్ 24 (నినాదం న్యూస్):** మంథని మున్సిపాలిటీ పరిధిలోని పెద్దపల్లి రహదారిని ఆనుకొని ఉన్న పోచమ్మ దేవాలయాన్ని తరతరాలు గా బోయిన్ పేటలోని తెనుగు గూడెం గొల్లగూడెం దుబ్బ గూడెం గంగాపురి మంథని ప్రజలు ఆరాధ్య దైవంగా భావిస్తుంటారు. ఎటువంటి శుభకార్యాన్ని అయినా మొట్ట మొదలుగా పోచమ్మ కొలుపుతో మొదలుపెట్టి ప్రతి యేట వనభోజనాలు ఏర్పాటు చేసుకొని అతి పవిత్రంగా చూసుకునే ఇటువంటి స్థలాన్ని కొంతమంది రాజకీయ అండదండలతో పోచమ్మ గుడి మాన్యానికి సంబంధించిన బొక్కల వాగును ఆనుకుని ఉన్న భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేశారు. మంథని లో ఇటువంటి ప్రయత్నాలు చెల్లనేరవని బోయినపేట కు సంబంధించిన కుల పెద్దలు వెంటనే ఆ కార్యక్రమం పైన తీవ్ర స్థాయిలో మండిపడి కబ్జాను ఆపడం జరిగిందన్నారు. ఇకమీదట ఎవరైనా గుడి జోలికి వచ్చిన గుడి స్థలాల జోలికి వచ్చిన సహించేది లేదని ఎంతటి వారినైనా పోచమ్మ బలి తీసుకుంటుం దని ఇకమీదట ఇలాంటివి జరగకుండా ఉండాలంటే ప్రభుత్వం చొరవ తీసుకొని ఆ గుడి మాన్యానికి ప్రహరీ గోడ నిర్మించలా న్నారు. ఈ కార్యక్రమంలో అన్ని కులాల పెద్దలు పోతరవేని లక్ష్మిరాజం(అర్జున్), సబ్బని సమ్మయ్య,పోలు కనకరాజు,గుండా రాజు,కుంట బద్రి,మబ్బు నాగరాజు,పర్శవెన ఓదెలు, రాజు,పర్వేవెన మోహన్,బంగారు మధునయ్య,మోసం కొమురయ్య,అంబటి కొమురయ్య,మోసం నర్సయ్య,అంబటి సత్తన్న,అంబటి నర్సింగ్,బత్తుల సత్యనారాయణ,బూర్ల శ్రీనివాస్,నల్లి శంకర్,నల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE I ADDITIONAL CHIEF JUDGE cum I ADDITIONAL METROPOLITAN MAGISTRATE: AT: MALKAJGIRI**

I.A.No.669 OF 2022
IN
O.S.No.72 OF 2021

**BETWEEN:**
CANARA BANK (erstwhile SYNDICATE BANK), MALKAJGIRI
...PETITIONER/PLAINTIFF
**AND**
KOTTARI VIJAYA LAKSHMI
...RESPONDENT/DEFENDANT

KOTTARI VIJAYA LAKSHMI,
W/o.Sri Ramesh Babu, Plot NO.102,
H.No.1-179, Vasanavi Apartments,
Bhavani Nagar, Malkajgiri,
HYDERABAD-500 047.

The Petitioner/Plaintiff above named filed the above I.A.No.669 of 2022 to restore the suit bearing O.S.No.72 of 2021 to tis original place by setting aside the dismissal order dated 19.10.2022. The case is posted for your appearance before Honorable Court. If you fail to appear before the Honorable Court on 08.07.2024 at 10.30 A.M. either in person or through Counsel the matter will be decided in your absence.

**//BY ORDER OF THE COURT//**

T.NAGENDER
V.PRAMOD KUMAR
P.RAJESWARI
ADVOCATES
FLAT NO.201, NIRMAN TOWER
EAST MARREDPALLY,
SECUNDERABAD-500 026
Mobile No.9849147487,
88864 06555

# సంపాదకీయం

## అప్పులకు పరిష్కారం ఎలా ?

ఏ దేశానికైనా, రాష్ట్రానికైనా రాజధాని అన్నది ఓ తలకాయ లాంటిది. అది లేకుంటే తలలేదనే చెప్పాలి. అందుకే జగన్ తలకాయ లేని పనులన్నీ చేశారు. అప్పులను చేసి హాయిగా ఉన్నారు. 14 లక్షల కోట్ల అప్పు ఇప్పుడు ఎపి నెత్తిన పడిరది. అంటే ఇది సామాన్యమైన అప్పుకాదు. తెలంగాణలోనూ ఇలాంటి పనే చేసి కెసిర్ 7లక్షల కోట్ల అప్పులు పెట్టారు. ఈ ఇద్దరు చేసిన నిర్వాకం కారణంగా ఇరు తెలుగు రాష్ట్రాలు 21 లక్షల కోట్ల అప్పులను మోయాల్సి వస్తోంది. ఇలా అప్పులు చేసి వదిలి వెళ్లిన వారిని వదిలేయడం సమంజసమా అన్నది ప్రజలు ఆలోచించాలి. కేంద్రం ఆలోచించాలి. పార్టీలు ఆలోచించాలి. ఇలా ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసిన వారిని ఏం చేయాలన్నది చర్చించాలి. అప్పులో ఆస్తులు కూడా బెట్టామని బొంకిన మాజీ సిఎంలను ప్రజాక్షేత్రంలో నిలబెట్టాలి. ఎవరు అప్పులు చేసినా వారిని బోను ఎక్కించాల్సిందే. దక్షత లేకుండా చేసిన పాలన కారణంగా ప్రజలు నష్టపోయారు. వీరు బాగుపడ్డారు. ఇకపోతే ఎపిలో అయితే మరీ దారుణంగా అప్పులు చేశారు. రాజధాని అన్నది కూడా లేకుండా చేశారు. జగన్ పాలనా పగ్గాలు చేపట్టిన ఐదేళ్లలో అప్పులు తప్ప ఒక్క మంచి పనీ చేయాలేదు. మళ్లీ తాను అధికారంలోకి వస్తానన్న ధీమాలో రుషికొండపై అద్దాల మేడలు కట్టుకున్నారు. మరోమారు తాను సిఎం అన్న ధీమాలో ఆయన పాలన సాగించారు. రాజధాని లేకుండా...మూడు రాజధానులు అంటూ ఊరించి ఐదేళ్లకాలం గడిపారు. ఈ ఐదేళ్లలో అటు అమరావతి కానీ..ఇటు వైజాగ్ కానీ రాజధానిగా చేయలేకపోయారు. కానీ మోయలేనంతగా అప్పులు మాత్రం చేశారు. రాజధానితో ఆపటు పోలవరం ప్రాజెక్టును, అభివృద్ధి కార్యక్రమాలను కోల్డ్ స్టోరేజికి ఎక్కించారు. తాను అధికారంలో ఉన్నంత కాలం అమరావతిపై స్పష్టత లేకుండా పాలన సాగించారు. ఇలా రాజధాని లేకుండా పాలన చేయొచ్చని నిరూపిచారు. తన పట్టుదలలో ఇసుమంతయినా సడలింపు లేకుండా సాగారు. దీనిని ప్రజలు ఎలా స్వీకరిస్తారన్నది ఎన్నికల్లో తేల్చి చెప్పారు. 151 సీట్లలో మధ్యలో 5ను లాగేసి కేవలం 11 సీట్లు మాత్రమే ఇచ్చారు. ఆయన ఆత్మపరిశీలన చేసుకోకుండా ఇవిఎంలను తప్పుపడుతున్నారు. ఆడలేక మద్దెల ఓడు అన్న చందాన కెసిఆర్, జగన్‌ల తీరు ఉంది. రాష్ట్ర విభజన నాటి నుండి రాజధానిని ఎక్కడ నిర్మించాలనే సమస్య మొదలైంది. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా అవకాశం ఉన్నా ..చంద్రబాబు ఇక్కడినుంచి వదిలి వెళ్లారు. దీంతో అమరావతి కోసం నానా కష్టాలు పడ్డారు. గతంలో టిడిపి అధికారంలో ఉండగా చేపట్టిన అమరావతిలో అసలు నిర్మాణాలు జరగలేదని, డబ్బు వృధా చేశారన్న వాదనలు ముమ్మరం చేశారు. నవ్యాంధ్ర మొదటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎన్నికైన తర్వాత రాజధాని అమరావతి నిర్మాణం కోసం రైతుల నుండి వేల ఎకరాలు సమీకరించారు. పలు నిర్మాణాలు చేపట్టినా, పూర్తి చేయడంలో నిధుల కొరత కారణంగా అసెంబ్లీ, సచివాలయం తదితర నిర్మాణాలు పూర్తి చేశారు. దీంతో నిర్మాన పనులు ఎక్కడివక్కడే ఆగిపోయాయి. ఈలోపు జగన్ ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన పదవి చేపట్టిన నాటి నుండి రాజధానిని తరలిస్తారనే వాదన బలంగా వినిపించారు. అనుకున్నట్లే ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ కూడా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగాయని, ప్రాజెక్టులలో అవకతవకలు జరిగాయని ప్రాథమిక నివేదిక అందించింది. దీంతో రాజధాని తరలింపు తప్పదని స్పష్టం చేశారు. దీనికితోడు ఇక్కడ సేకరించిన భూముల్లో పేదలకు ఇళ్లపట్టాలు ఇచ్చి సమస్యను మరింత జఠిలం చేయాలని చూశారు. అప్పటికే రాజధాని నిర్మాణాలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. కేంద్ర సహకారం అంతంత మాత్రమే. అసలే నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రం మళ్లీ రాజధానిని తరలిస్తే ఎంత నష్టపోతుందో ముఖ్యమంత్రి జగన్ గ్రహించ లేదు. అందుకే మూడు రాజధానాలు పేరుతో ఐదేళ్ల కాలం గడిపేశారు. రాజకీయ లబ్ది కోసం తడవకోసారి రాజధాని మార్చుకుంటూ పోతే రాష్ట్రం అథోగతి పాలవుతుందన్న విమర్శలు వచ్చినా ఆనాటి సిఎం జగన్ గుర్తించ లేదు. రాష్ట్ర విభజన తరువాత చంద్రబాబు నాయుడు రాజధాని, పోలవరం నిర్మాణాల కోసం బాగానే కష్టపడ్డారు.న ªరాష్ట్ర సమగ్ర అభివృద్ధికి జలవనరులు దోహద పడతాయి. గోదావరి నదీ జలాలతో రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయవచ్చు. విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం గట్టిగానే పనిచేసింది. అయితే రూ.33 వేల కోట్లతో చేయవలసిన పునరావాస పనులకు ప్రాధాన్యత ఇవ్వలేదు. జగన్ ప్రభుత్వం వాస్తవాలను ప్రజలకు వివరించి, పునరావాసం తో సహా ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉన్నా ఐదేళ్లలో కూడా పూర్తి చేయించలేదు. నదీజలాలు ఉన్నా వాడుకునే వ్యూహాలు కానరాలేదు. తాజాగా ఇప్పుడు మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వచ్చారు కనుక గోదావరి నదీ జలాలను కృష్ణానదికి తరలింపుపై నిపుణులతో, అఖిల పక్షాలతో చర్చించిన తరువాత నిర్ణయాలు చేయాలి. ఉత్తరాంధ్రాలో వంశధార, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టులను పూర్తి చేయాలి. ప్రకాశం జిల్లాకు ప్రాణప్రదమైన వెలిగొండ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. 1956లో ఏర్పడిన ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధిని హైదరాబాద్ చుట్టూ కేంద్రీకృతం చేశారు. ప్రభుత్వ రంగ భారీ పరిశ్రమలు, ఫార్మాస్యూటికల్ కంపెనీలు, ఐ.టి పరిశ్రమలు, కేంద్ర కార్యాలయాలన్నీ హైదరాబాదు లోనే అభివృద్ధి చేశారు. రాష్ట్ర విభజన తరువాత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాజధాని పేరుతో కేంద్రీకరణకు పూనుకున్నది. రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాల భూసమీకరణ, నవ నగరాల నిర్మాణ ఆలోచనలు, సింగ్‌పూర్ కంపెనీలతో స్టార్టప్ ఒప్పందం, స్విస్ ఛాలెంజ్ పద్ధతి, ప్రైవేటు సంస్థలకు భూముల కేటాయింపు మొదలైన చర్యలన్నీ చకచకా చేశారు. ఈ క్రమంలో ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాయలసీమలో కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించి, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. ఇతర జిల్లాలలో కూడా అనేక ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. ప్రకాశం, గుంటూరు జిల్లాలో పల్నాడు ప్రాంతం, తూర్పు గోదావరి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం, పశ్చిమ గోదావరి జిల్లాలో గిరిజన ప్రాంతం, కృష్ణా జిల్లాలో ఎ. కొండూరు, గంపల గూడెం వంటి ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. విభజన చట్టంలో చెప్పిన విధంగా కడప ఉక్కు కర్మాగారం, దుగ్గరాజపట్నం/ రామాయ పట్నం ఓడరేవు ప్రభుత్వ రంగంలో నిర్మాణం జరగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. నీటి వనరుల ఆధారంగా వ్యవసాయం, వెనుకబాటు తనం ఆధారంగా పరిశ్రమలు స్థాపించినప్పుడే సమగ్ర అభివృద్ధి జరుగుతుంది. రెండు రాష్ట్రాలకు ఇది వర్తిస్తుంది. ఈ దిశగా తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి సాగాలి.

# అవయవ దానాలపై అవగాహన అవసరం


### జూన్ 25...

**ప్రపంచ అవయవదాన మార్పిడి దినోత్సవం**

సమకాలీన వైద్యశాస్త్రం సాధించిన అద్భుతమైన ఆవిష్కరణ అవయవ మార్పిడి పద్ధతి. అవయవ మార్పిడి ద్వారా దాతల శరీరం నుంచి సేకరించిన అవయవాలను అవయవ లోపాలతో బాధపడుతున్న రోగులకు అమర్చి, వారికి స్వస్థత కలిగించే విధానం నానాటికీ పురోగతి సాధిస్తున్నది. అవయవ దాతల సంఖ్య కూడా అవసరాలకు తగినంతగా కాకపోయినా, నెమ్మదిగా అధికం అవుతున్నది. అన్ని దానాల కన్నా అవయవ దానం గొప్పదనే నగ్న సత్యాన్ని దాతలు అర్థం చేసుకుంటున్నారు.

**మానవుడు మృతి చెందాకే**

శరీరం నుంచి అవయవాలు సేకరిస్తారు కనుక, చనిపోయాక కూడా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపే సదావకాశాన్ని అవయవదానం కల్పిస్తు న్నదన్న వాస్తవం గురించి అవగాహన దాతలకు ఏర్పడుతున్నది. దాతల మరణంతో వారి వారి శరీరాలతో పాటే శరీర అవయవాలు కనుమరుగు కాకుండా, వారి అవయవాలు ఇతరులకు ఉపయోగ పడడంలో, అంతకు మించిన తృప్తి మరొకటి ఉండదు. ఈ పరమ సత్యాన్ని గ్రహించి, ప్రస్తుతం ఎందరో తమ అవయవాలకు దానం చేయడానికి ముందుకొస్తున్నారు. ఈ అవగాహన పెంచేందుకే జూన్ 25న ప్రపంచ అవయవదాన మార్పిడి దినోత్సవం జరుపుకొంటారు.అవయవ మార్పిడితో ఎవ్వరైనా కొత్త జీవితాన్ని తిరిగి పొందే అవకాశం ఉంటుంది. మరణించిన వ్యక్తి జీవితం అక్కడితో ఆగకుండా, మరణించిన వ్యక్తి మరికొంత మందికి ప్రాణమిచ్చి జీవిస్తూనే ఉన్నాడు.



ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులకు అవయవ దానాలను అమర్చి వారి ప్రాణాలను కాపాడు తున్నారు. అవయవ మార్పిడి వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడటం సాధ్యం అవుతుంది.

కళ్లు, మూత్ర పిండాలు, ఊపిరి తిత్తులు, చర్మం, ఎముక, గుండె కవాటాలు, కార్నియా, సిరలు ఇలా ఎన్నో అవయవ దానాల వల్ల మార్పిడి చేయవచ్చు. బ్రెయిన్‌డెడ్ అయ్యేవారి శరీరాలను వెంటనే దానం చేస్తే ఇతరులకు అమర్చవచ్చు. ఒక్కదాతతో 8 మంది ప్రాణాలను రక్షించవచ్చని వైద్యులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం 5 లక్షలకు పైగా ప్రజలు వారి ముఖ్య అవయవాల వైఫల్యం కారణంగా మరణిస్తున్నట్లు ఓ నివేదిక తెలుపు తున్నది. కాలేయ వ్యాధి కారణంగా 2లక్షల మంది మరణిస్తున్నారు. గుండె జబ్బుల కారణంగా 50,000 మంది గుండెలు ఆగి పోతున్నాయి. అంతే కాకుండా, 1.5లక్షల మంది కిడ్నీ మార్పిడి కోసం ఎదురు చూస్తున్నారు, కాని వారిలో 5,000 మందికి మాత్రమే దాతల సహకారం లభిస్తున్నది.

బతికున్నప్పుడు కూడా కొన్నింటిని దానం చేయొచ్చు..కిడ్నీ, ఎముకమజ్జ, రక్తం, కాలేయంలో కొంత భాగం, ఊపిరి తిత్తుల్లో కొంతభాగం, పాంక్రియాస్ లో కొంతభాగం ఇవ్వొచ్చు. అయితే ఇందులో ఎవరెవరికి ఏవేవీ అమరుతాయో వాటిని మాత్రమే వైద్యులు అమర్చడానికి నిర్ణయిస్తారు. రక్తం గురించి... అది వారి గ్రూపులను బట్టి ఏ వ్యక్తికి సరిపోతుందో వారికే దానం చేస్తారు. ఎముకమజ్జ, కాలేయం, ఊపిరితిత్తులు వంటివి కొన్ని రక్త సంబంధీకులకు చాలా పనికొస్తాయి.

సహజ మరణం చెందిన వ్యక్తిలో పనికొచ్చే అవయవాలు..కళ్లు, గుండె వాల్వ్‌లు, చర్మం, ఎముకలు, కార్టిలాజ్, నరాలు. అదే బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తిలో పనికొచ్చే అవయవాలు..కిడ్నీలు, కాలేయం, ఊపిరితిత్తులు, పాంక్రియాస్, చిన్నపేగు, స్వరపేటిక, చేతులు, యుటెరస్, అండాలు, కళ్లు, చర్మం, ఎముకలు, కార్టిలాజ్, నరాలు, కాలి వేళ్లు, చేతి వేళ్లు, మధ్య చెవి ఎముకలు.

### అవయవాలు అమర్చేందుకు ఎంత సమయం పడుతుందంటే..

ఊపిరి తిత్తులు, గుండె 6 గంటలలోపు, మూత్రపిండాలు 48 గంటల లోపు, నేత్రాలు 4 గంటలలోపు, కాలేయం 12 గంటల లోపు, క్లోమం 24 గంటల లోపల సమయం కావాలి. ఆరోగ్యవంతంగా ఉన్న ప్రతి ఒక్కరూ అవయవ దానాలు చేయొచ్చు. వయస్సు, ఆరోగ్యం, జాతితో సంబంధం లేకుండా అందరూ తమను తాము అవయవ కణజాల దాతలుగా భావించవచ్చు. తగా ఉండటానికి...వయసు ఏదైనా కొత్తగా పుట్టినవారు, సీనియర్ సిటిజన్లు కూడా అవయవ దాతలు కావచ్చు. అనారోగ్యంతో ఉన్న వ్యక్తి కూడా మరణం తరువాత అవయవాలను లేదా కణ జాలాలను దానం చేయ గలుగుతారు. వైద్యులు అవయవాలను పరిశీలించి, దానం చేయడానికి తగినదా కాదా అని నిర్ణయిస్తారు.

స్వచ్ఛంధ సంస్థలు, కొంత మంది అభ్యుదయ వాదులు మాత్రమే అవయవాలను దానం చేసేందుకు ముందుకు వస్తున్నారు. ప్రజల్లో ఇంకా చైతన్యం, అవగాహన పెరగాల్సిన అవసరం ఉంది. అవయవ దానాలు, వాటి మార్పిడిలపై ప్రభుత్వాలు, స్వచ్ఛంధ సంస్థలు ఇంకా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

# అభివృద్ధికి అనుగుణంగా కార్యాచరణ

### దళిత గిరిజనుల పురోగతి కావాలి

### కౌలురైతులకు అండగా నిలవాలి

అమరావతి:

సమాజంలో అన్ని తరగతుల ప్రజలు, వివిధ సామాజిక వర్గాలు అభివృద్ధి చెందితే సమ్మిళిత అభివృద్ధి అవుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో 17 శాతం దళితులు, 6 శాతం గిరిజనులు, 9 శాతం మైనారిటీలు, 47 శాతం బి.సిలు ఉన్నారు. సబళప్లాన్ ఉన్నప్పటికి దళితులు, గిరిజనుల అభివృద్ధి ఆశించిన విధంగా లేదు. దళితులు, గిరిజనులు మొదలగు సామాజిక వర్గాల అభివృద్ధి భూ సమస్యతో

ముడిపడి ఉన్నది. విద్యారంగంలో రెండు సమాంతర వ్యవస్థలు కొనసాగుతున్నాయి. బడికి వెళ్లే 70 లక్షల మంది పిల్లలలో 38 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలలో, 32 లక్షల మంది ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ విద్యా రంగాన్ని పటిష్ట పరచాలి. డెల్టా ప్రాంతాలలో దళితులకు కనీసం స్మశానాలు కూడా లేని ఎన్నో గ్రామాలు ఉన్నాయి. గిరిజన ప్రాంతాలలో వైద్య సదుపాయాలు అందక కిలోమీటర్ల దూరం నడచి వెళుతున్నారు. ªరాష్ట్రంలో సహజ వనరులను ఉపయోగించు కొని సుస్థిర అభివృద్ధి సాధించాలి. సహజ వనరులు దోపిడీ చేయడానికి అభివృద్ధి పేరుతో పర్యావరణ విధ్వంసానికి ప్రయత్నం జరుగుతున్నది. రాష్ట్రంలో కడప జిల్లాతో సహా అనేక ప్రాంతాలలో జరుగుతున్న యురేనియం తవ్వకాలు దీనికి ఒక ఉదాహరణ. ఉత్తరాంధ్రలో బాక్సైట్ గనులను దోపిడీ చేయడానికి జిందాల్ వంటి కంపెనీలు ప్రయత్నించాయి. ఇసుక మాఫియా ప్రకృతిని, నదులను నాశనం చేస్తున్నది. అటవీ ప్రాంతాన్ని విధ్వంసం చేస్తున్నారు. రాష్ట్రంలో అటవీ ప్రాంతం 19 శాతం మాత్రమే ఉన్నది. పర్యావరణ సమతుల్యానికి 33 శాతం అడవులు అవసరం. ప్రకృతి వనరులను కాపాడుకొంటూ భావితరాలకు ఉపయోగపడే విధంగా సుస్థిర అభివృద్ధి కొనసాగించాలి. భూసమస్యలపై నియమించిన కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు అమలు జరగలేదు. భూ కేంద్రీకరణ కొనసాగుతూనే ఉన్నది. భూ పంపిణీ గురించి ప్రభుత్వాలు మాట్లాడడం లేదు. ల్గªతు ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. గత ఐదేళ్లలో మూడు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. వీరిలో కౌలు రైతులే ఎక్కువ. 2011లో చేసిన కౌలు రైతుల రక్షణ చట్టం కౌలు రైతుల ప్రయోజనాలను కాపాడలేకపోయింది. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆమోదించిన నూతన కౌలు చట్టంలో కూడా కౌలు రైతులకు ఉపయోగపడే అంశాలు లేవన్న విమర్శలు ఉన్నాయి. భూయజమానులు కౌలు రైతులతో రాత పూర్వక ఒప్పందానికి సిద్ధంగా లేరు. రైతు భరోసా పథకం కూడా కౌలు రైతులకు ఉపయోగకరంగా లేదు. 'అమ్మఒడి' వంటి పథకాలు విద్యా రంగంలో మౌలిక మార్పులకు దోహదపడవు. ఉన్నత విద్యారంగం, ఇంటర్ విద్యను మార్కెట్ శక్తుల నుంచి విముక్తి చేయాలన్న సూచనలు ఉన్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులలో మౌలిక వసతులు, డాక్టర్ల కొరత సమస్యలు వున్నాయి. ఆరోగ్యశ్రీ ఉన్నప్పటికీ ప్రజలకు ఉపశమనం లేదు. ఆరోగ్యంపై నియమించిన సుజాతారావ్ కమిటీ సిఫార్సులను అధ్యయనం చేసి, ప్రభుత్వం ఆస్పత్రులను పటిష్ట పరచాలన్న సూచనలు ఉన్నాయి. ªరాష్ట్రంలో సమగ్రాభివృద్ధి సాధించాలంటే వివిధ ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తూ, అభివృద్ధి, సంక్షేమం మధ్య సమతుల్యత సాధించాలని మేధావులు సూచిస్తున్నారు.

### కొత్త పెన్షన్ కోసం

# దరఖాస్తులు

**కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు**

**నిజామాబాద్ :**

అన్ని వర్గాలకు పెన్షన్లను ఇస్తున్నారు. దీంతో అందిరలో ఆశలు కలుగుతున్నాయి. అలాగే ఇచ్చే పెన్షన్లు భారీగా పెంచింది. ఇప్పుడు ఇంటి కోసం ఐదు లక్షలు ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. ఈ క్రమంలో తామూ అర్హులైన వారమేనంటూ పలువురు మండల కార్యాలయాల చుట్టూ దరఖాస్తులు చేతబట్టుకొని తిరుగుతున్నారు.బీడీ కార్మికుల్లో అధికశాతం నిరక్షరాస్యులుండడంతో ఆధార్‌కార్డులో పుట్టిన తేదీ నమోదై లేకపోవడం, అలాగే పీఎఫ్ ఖాతాలో ఒక పేరు, ఆధార్‌కార్డుల్లో మరొక పేరు ఉండడంతో పింఛన్ల కోసం దరఖాస్తు చేసే సమయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో ఆధార్‌కార్డుల్లో మార్పుల కోసం బీడీ కార్మికులు నానా అవస్థలు పడుతున్నారు. మార్పుల కోసం మీసేవ కేంద్రాలకు నేరుగా వెళ్తే నిర్వహకులు ధ్రువీకరణ పత్రాల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వాపోతున్నారు. దీంతో దళారులను ఆశ్రయించి వేలాది రూపాయలు ముట్టజెప్పుతున్నారు. ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో సిబ్బంది ఆశావహుల నుంచి దరఖాస్తులు తీసుకుని పక్కన పెడుతున్నారు.

# మండలాల్లో సమస్యల తిష్ట




### వెక్కిరిస్తున్న నిధుల కొరత

ఖమ్మం :

గత ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం కొత్తగా మండలాలను ఏర్పాటు చేసినా అక్కడి వసతులపై పూర్తిస్థాయిలో దృష్టిపెట్టలేదు. ఫలితంగా మండలాల్లో ఇప్పటికి అనేక సమస్యలు వెంటాడుతేనే ఉన్నాయి. ప్రధానంగా భవనాలు, సిబ్బంది కొరత వేధిస్తుంది. దీంతో ప్రజలు ఇబ్బందులు తప్పటంలేదు. ఇక నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన అన్నపురెడ్డిపల్లి మండలంలో అనేక సమస్యలు ఉన్నాయి. అనేక ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లోనే సాగుతున్నాయి. ఫలితంగా అటు ప్రజలు, ఇటు అధికారులు కూడా ఇబ్బందులు పడకతప్పటం లేదు. మండల పరిషత్తులకు ఏటా వివిధ గ్రాంటుల కింద నిధులు ఇస్తే ఎటువంటి అభివృద్ధి పనులు అయినా చేయటానికి అవకాశం ఉంటుంది. నిధులు లేకపోతే పనులు ఎలా చేయగలమని ప్రజాప్రతినిధులు అంటున్నారు. మండల ప్రజాపరిషత్తులకు నూతన పాలక వర్గాలు ఏర్పడి మూడు నెలలు గడిచినా నిధులు, విధులు లేక ప్రజాప్రతినిధులు ఉత్సవ విగ్రహాలుగా మారుతున్నారు. ఎన్నికల వేళ సమస్యలు పరిష్కరిస్తామని హామీలు గుప్పించి గెలిచిన తరువాత హామీల నెరవేర్చలేని దుస్థితిలో మండల పరిషత్తు అధ్యక్షులు, ఎంపీటీసీలు ఉన్నారు. సమావేశాలకు వెళ్లటం, చెప్పింది వినటం, తిరిగి రావటం తప్ప ఏపని చేయలేక ఆవేదన చెందుతున్నారు. ప్రజలు సమస్యలు చెపుతుంటే విని నిస్సహాయస్థితిలో ఉండటం తప్ప ఏపని చేయలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. నియోజకవర్గం పూర్తిగా గిరిజన ప్రాంతం. ఇక్కడ పూర్తిస్థాయిలో నిధులు వస్తేనే అంతంతగా అభివృద్ధి జరుగుతుంది. కానీ గత కొంతకాలంగా ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులను విడుదల చేయటం లేదు. పంచాయతీలకు నిధులు వస్తున్నా పెరిగిన జనాభాకు, పుట్టుకొస్తున్న సమస్యల పరిష్కారానికే నిధులు సరిపోని పరిస్థితి. గతంలో పంచాయతీలతో పాటు మండల పరిషత్తులకు వివిధ రూపాల్లో వచ్చిన నిధులతో ప్లలెల్లో ఎంతోకొంత అభివృద్ధి పనులు చేపట్టేవారు. కానీ గత కొంతకాలంగా నిధులే ఇవ్వకపోవటంతో మండల పరిషత్తు నుంచి ఎటువంటి అభివృద్ధి పనిని చేపట్టలేకపోతున్నారు. దీంతో ప్లలెల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటున్నాయి. పంచాయతీల ద్వారా వచ్చే నిధులతో తాగునీటి, అంతర్గత రహదారులపై అపుడపుడూ మట్టి పరచటం, పారిశుద్ధ్యం వంటి పనులు మినహా ఎటువంటి ఇతర పనులు చేయలేని పరిస్థితి ఉంది. మండలస్థాయిలో పరిపాలనకు ప్రధాన కేంద్రం మండల పరిషత్తులే.. అయితే మండల పరిషత్తులకు సాధారణ నిధులు మినహా అభివృద్ధి పనులకు సుమారు దశాబ్దం నుంచి ఎటువంటి నిధులు అందటం లేదు. దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాలు ఆర్థిక ఇబ్బందులతోనే కాలం గడుస్తోంది. దమ్మపేట రెవెన్యూలో కొద్దిగా రిజిష్ట్రేషన్ ఫీజులో వచ్చే వాటా సహితం గత సంవత్సరం నుంచి పెండిగులో వుంది. సాధారణ నిధులు సహితం విడుదలవకపోవడంతో కరంటు బకాయి వుంది.

# స్థిర సంకల్పం కావాలి

స్వశక్తిని విడిచి పరాధీనులమై దీనంగా జీవించడం అవమానకరం. మనిషి ఎప్పుడూ ధైర్యంగా నిశ్చయ భావంతో అడుగులు ముందుకు వేసి బతకాలని కోరుకుంటాడు. ఆత్మవిశ్వాసం, స్థిరత్వం` విజయాలకు, సంతోషకరమైన జీవితాలకు మార్గాలు. ఎవరో వచ్చి మన కష్టాలను తీరుస్తారని ఆశించడమంత అజ్ఞానం మరొకటి లేదు. తన శక్తియుక్తులపై మనిషికి నమ్మకం ఉండాలి. మనలోని ప్రాజ్ఞత, వనరులు, సాధన సామగ్రిని కూడ గట్టుకొని పరులపై ఆధారపడకుండా అందుకొన్న విజయాలు ఎనలేని ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి. అప్పుడు మనకు మనమే యజమానులం. అలాంటి వ్యక్తిత్వం కలిగినవారు నిశ్శబ్దంగా నిస్సందేహంగా నిబ్బరంగా కలత చెందకుండా లక్ష్యాలను సాధిస్తారు. ఎలాంటి సవాళ్లనైనా ఎవరిపై ఆధారపడక ఎదుర్కొనేవాడే ధీరుడని శ్రీకృష్ణ పరమాత్మ బోధించాడు. మనలోని స్థిరసంకల్పమే నిజమైన బలం. ఆ శక్తిని ఆధారం చేసుకొని వనరులను సమకూర్చుకొని సాధించిన కార్యాలు సంతృప్తితో పాటు ఆత్మ బలాన్నిస్తాయి.



## ఆటో డ్రైవర్లు, స్వీపర్లు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి, జూన్ 24(నినాదం న్యూస్):**
శానిటైజేషన్ స్పెషల్ డ్రైవ్ మొదటి రోజులో భాగంగా సోమవారం మల్కాజిగిరి డివిజన్ లో చెత్త సేకరించే ఆటో డ్రైవర్లు, స్వీపర్లు, అధికారులతో కార్పొరేటర్ శ్రవణ్ సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రతి స్వీపర్ కు ప్రత్యేక పని ప్రాంతాన్ని కేటాయించడం, చెత్త రోడ్డు మీదకు రాకుండా ఆటో డ్రైవర్లు తీసుకోవాలని, రోడ్లు ఊడ్చిన తరువాత వెంటనే రాంకీ వాహనాలలో ఎత్తాలని కోరారు. చెత్త పై అవగాహనా కల్పించేందుకు సిబ్బందికి లౌడ్ స్పీకర్లు, ప్లాస్టిక్ కవర్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెడ్ ఆఫీస్ నుండి ప్రాజెక్ట్ ఆఫీసర్ భరత్, రాజేందర్, మాధవి, శ్రీనివాస్ నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సంఘాలే కాలనీల అభివృద్ధికి వారదులు

**-ఎమ్మెల్యే కె.పి.వివేకానంద**



**కుత్బుల్లాపూర్, జూన్ 24 (నినాదం న్యూస్) :**
సంక్షేమ సంఘాల సభ్యులే కాలనీల అభివృద్ధికి వారదులుగా గుర్తింపు పొందాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద కాలనీ అసోసియేషన్ సభ్యులకు సూచించారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో భాగ్య లక్ష్మి కాలనీ సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి, కాలనీ వాసులు సోమవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ను తన నివాసం వద్ద కార్యాలయంలో కలిసిన సందర్బంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ సంఘం సభ్యులందరు ఐకమత్యంగా ఉంటూ కాలని అభివృద్ధికి కృషి చేయాలని, ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె.రాములు యాదవ్, బుచ్చి రెడ్డి, నరేందర్ రెడ్డి, నాగి రెడ్డి, గంగాధర్, బాలాచారి, మహేష్, రఘు, రాజు, రంగా రావు, కుంటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు నిధులు మంజూరు

**-ఎమ్మెల్యే కే.పి.వివేకానంద**



**కుత్బుల్లాపూర్, జూన్ 24 (నినాదం న్యూస్):**
తెలంగాణరాష్ట్రంలో హిందూ ప్రజలు ఎంతో భక్తితో, వైభవంగా జరుపుకోనే బోనాల పండుగ సంబురాలను నిర్వహించకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి దేవాలయానికి నిధులు మంజూరు చేస్తోందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ఓ ప్రకటనలో తెలిపారు. దీని కోసం అర్హులైన అమ్మ వారి ఆలయ కమిటీలు తమ కమిటీ లెటర్ ప్యాడ్, బ్యాంకు అకౌంట్ కాపి, కమిటీ సభ్యుల ఆధారు కార్డు కాపి, 3 ఆలయ ఫొటోల్ తో తన కార్యాలయంలో జూన్ 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే వివరించారు.

## ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులుకు ఘన సన్మానం



**మహేశ్వరం, జూన్ 24 (నినాదం న్యూస్):**
రాచకొండ రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం ట్రాఫిక్ డిసిపి వి శ్రీనివాసులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనను హైదరాబాద్ యాకుత్ పురా నియోజకవర్గం సంతోష్ నగర్, ఐ ఎస్ సదన్, మాదన్న పేట్ సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ సభ్యులు తెలంగాణ స్టేట్ జర్నలిస్టు సింగ్, హైదరాబాద్ నేడు పత్రిక స్టాఫ్ రిపోర్టర్ మహమ్మద్ ముస్తాక్, స్థానిక నాయకులు అరుణ్ స్థానిక నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ, పూలు మాలలు వేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ట్రాఫిక్ డిసిపి మాట్లాడుతూ.. ప్రధాన రహదారులకు రాకపోకలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని, ట్రాఫిక్ సిబ్బంది పర్యవేక్షణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలన్నారు. రోడ్డుపై ట్రాఫిక్ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలి

**-అధికారులను ఆదేశించిన కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 24 నినాదం న్యూస్:** సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు సుమారుగా 250 వరకు పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలపై, ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్, వికలాంగుల శాఖ, జిల్లా పంచాయతి, మరియు ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వివిధ మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు.. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే మర్రి

- **వరద ముంపు లోతట్టు ప్రాంతాలలో పలు సమస్యలపై స్థానిక కార్పొరేటర్ సునీత రాము యాదవ్‌తో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే మర్రి**





**మల్కాజిగిరి, జూన్ 24(నినాదం న్యూస్) :**
మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని అన్ని కాలనీలు, బస్తీలలోని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మీర్జాలగూడా, శ్రీనివాస్ నగర్, రాజా నగర్, వెంకటాద్రి నగర్, తదితర వరద ముంపు లోతట్టు ప్రాంతాలలో సోమవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి నిన్నటి అకాల వర్షం కారణంగా పాలు వరద ముంపు లోతట్టు ప్రాంతాలలో ఇండ్లలోకి చేరి, దుర్గంధం వస్తుండడంతో, కొంతమంది ఇండ్లను ఖాళీ చేసి వెళ్ళిపోతున్న పరిస్థితి నెలకొన్నదని, మీర్జాలగూడ నుండి రాజా శ్రీనివాస్ నగర్ లో బాక్స్ డ్రైన్ (నాలా) పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో అసంపూర్ణంగా ఉన్న బాక్స్ డ్రైన్ ను, చెత్త వ్యర్థాలు తొలగించకపోవడం, చెట్టు కొమ్మలను విద్యుత్ స్తంభాలను తొలగించకపోవడం, అధికారులకు ముందస్తు సమాచారం ఉన్న కార్యక్రమంలో పాల్గొనకపోవడం, వంటి సమస్యలను చూసి, అక్కడికక్కడే స్థానిక కార్పొరేటర్, బస్తీ, కాలనీ వాసులతో కలిసి ధర్నా చేపట్టి నిరసన తెలియజేశారు. జెహెచ్ఎంసి అధికారులకు ముందస్తుగా నా పర్యటన వివరాలు తెలియజేసినప్పటికీ, సెలవులు పై వెళ్లడాన్ని తీవ్రంగా ఖండించారు. పలుమార్లు మల్కాజిగిరి పరిధిలో ప్రతి సమస్యల పరిష్కారం కోసం, జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ డిప్యూటీ కమిషనర్ నుండి కిందిస్థాయి అధికారుల వరకు నిన్నే వినతలు ఇచ్చిన ఫలితం శూన్యం అన్నారు. గతంలో ఎన్ని వింతలు ఇచ్చిన అధికారుల నిర్లక్ష్యం అలసత్వం పై తీవ్ర ఆవేదనకు గురిచేస్తుందన్నారు. ప్రజలను ఇబ్బందులు పెట్టడమే ప్రజా పరిపాలన అని సీఎంను ప్రశ్నించారు. జిహెచ్ఎంసి కార్యాలయం పరిధిలో అధికారుల అందుబాటులో లేకపోవడం గమన్నార్హం అని, దీనిపై ముఖ్యమంత్రి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అధికారులు చర్యలపై ఉపక్రమించకపోతే ఈ నిరసనను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక బస్తి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్మికులు

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో ఫిర్యాదు



**కుత్బుల్లాపూర్, జూన్ 24 (నినాదం న్యూస్) :**
మున్సిపల్ కార్మికులు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో నిర్వహించిన ప్రజావాణిలో ఏఐటియుసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ అధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ చంద్ర ప్రకాష్ వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు అనేక సమస్యలు వున్నాయి గత వారం రోజుల కిందట గ్రేటర్ హైదరాబాద్లో జరిగిన సంఘటనలు అందరం చూశాము. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కొంత అవినీతి జరుగుతుందని మా దృష్టికి వచ్చిందన్నారు. కార్మికులు, ఉద్యోగుల సెలవు దినాల పైన చర్చ జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం వర్షాకాలం వచ్చింది. ఈ సంవత్సరం వర్షాకాలం ప్రారంభమైన ఇప్పటివరకు కార్మికుల శ్రేయస్సు కొరకు వర్షంలో తడవకుండా ఉండే వధంగా ఇచ్చే ప్రత్యేక దుస్తులు రైన్ కోట్స్ ఇవ్వకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఫిర్యాదులో సూచించారు. వెంటనే కార్మికులకు కావాల్సిన రేన్ కోర్టులు , నూనె డబ్బాలు, చెప్పులు, సబ్బులు, గ్లౌజులు, టార్చలైట్ లు, తదితర సామాగ్రితో ఒక కిట్టు ఏర్పాటు చేసి వెంటనే ఇవ్వాలని డిమైండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏఐటియుసి అధ్యక్షులు ఆశీ యాదయ్య , కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పది

- **కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్**
- **గంగపుత్ర సంఘం పేద విద్యార్థులకు రూ.20వేల ఆర్థిక సహాయం**



**మల్కాజిగిరి, జూన్ 24(నినాదం న్యూస్):**
అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. ఇందిరా నెహ్రూ నగర్ కు చెందిన గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగపుత్ర సంఘం పేద విద్యార్థులకు జ్యోతి నగర్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా విద్యార్థులకు ఆమె సొంతంగా 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. గంగపుత్ర సంఘం ప్రతినిధులకు ఎల్లవేళలా అండగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్ , బైరు అనిల్, సిద్ధిరాములు కిట్టు సూర్యప్రకాష్ గంగపుత్ర సంఘం అధ్యక్ష కార్యదర్శులు లింగయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ నగర్ సర్వే నెంబర్ 155లో గల ప్రభుత్వ స్థలాన్ని కాపాడండి



**కుత్బుల్లాపూర్, జూన్ 24 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో గల సర్వే నెంబర్ 155 లో ప్రభుత్వ స్థలము అక్రమార్కుల చేతిలోకి వెళ్లకుండా కాపాడాలని డివిజన్ కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ సోమవారం సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో సర్వే చేసిన ప్రకారం 3500 గజాలు దాని ప్రకారం 26 లక్షలు నిధులు నిధులు మంజూరు చేయించాము. ప్రస్తుతం 1200 గజాలు తక్కువ చేసి కంపౌండ్ వాల్ కడుతున్నారు. 3,500 గజాల స్థలము చుట్టూ ప్రహరీ నిర్మాణం చేయవలసి ఉండగా 1200 గజాల స్థలం తగ్గించి ఎలా నిర్మాణం చేపడుతున్నారని దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కార్పొరేటర్ పేర్కొన్నారు. ప్రజోపయోగ పనులకు ఉపయోగపడవలసిన ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం అవుతుంటే 1200 గజాల స్థలమును లెక్కలో చూపకుండా ప్రహరీ గోడ ఏ విధంగా నిర్మిస్తున్నారని డిప్యూటీ కమిషనర్ ను ప్రశ్నించారు. దానికి వారు స్కేచ్ మాప్ చూపించారు కాని దానిలో ఎలాంటి కొలుతలు లేవు. రెవెన్యూ అధికారులు ఆమోదించిన పత్రంపై కనీసం ప్రభుత్వ స్టాంప్ సహితం లేదని ఆ మంజూరి పత్రంను ఏ విధంగా ఆమోదిస్తున్నారని, మీరు ఎలా ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నారని నిలదీశారు. 2018 లో సర్వే చేసినప్పుడు 3500 గజాలు వుంది కానీ ఇప్పుడు సర్వే ఎలా మారింది, బస్తీ ఏర్పడ్డప్పటినుండి ఈ స్థలం 3500 గజాలు వుంది కానీ ఇప్పుడు ఎందుకు మారుతుంది. ఈ స్థలాన్ని స్కూల్, హాస్పిటల్ భవనాలు నిర్మించాలని కేటాయించాము. ఎట్టి పరిస్థితిలో ఆ స్థలాన్ని కాపాడుతామని ధీమా వ్యక్తం చేశారు. భగత్ సింగ్ నగర్ సీనియర్ నాయకులతో కలిసి గాజుల రామారం జి హెచ్ ఎం సి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తక్షణమే పనులను నిలిపివేయాలి డిమాండ్ చేశారు.

## సీఎం సార్ మా ఎమ్మెల్యేకు మంత్రి వర్గంలో స్థానం కల్పించండి

- **రేవంత్ రెడ్డి అభిమాని, యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 24 నినాదం న్యూస్:**
జిల్లాలో ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం అలుపెరగకుండా జెండాను మోస్తూ అధికారంలో లేకున్నప్పటికీ వికారాబాద్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీని క్రియాశీలకంగా ముందుకు నడిపి కార్యకర్తలకు భరోసానిస్తూ ఎల్లప్పుడూ పేద ప్రజల గుండెల్లో గుర్తింపు సాధించుకున్న రామ్మోహన్ రెడ్డి, ఎందరో నాయకులు రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా అధికారం కోసం అవసరాన్ని బట్టి మారుతుంటారు అధికారం కోసం దేనికైనా వెనకాడరు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ప్రజలే తన సర్వసరంగా భావించి తెలంగాణ ఉద్యమంలో కూడా తన పాత్రను క్రియాశీలకంగా చూపిస్తూ పోరాడి జిల్లా ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో పోరాటాలు దీక్షలు ప్రాణ త్యాగాలను లెక్కచేయకుండా నిలబడినటువంటి వ్యక్తి రామ్మోహన్ రెడ్డి గారు ఇలాంటి వృత్తికి అరుదైన గౌరవం ఇవ్వాలి ఖచ్చితంగా క్యాబినెట్ లోకి తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని దయచేసి నిజంగా కష్టపడ్డ వాళ్ళని గుర్తిస్తున్నామని నిరూపించండి మీపై ఎంతో నమ్మకం ఉంది మాకు రామ్మోహన్ రెడ్డి లాంటి వారికి మంత్రి పదవి దక్కితే జిల్లా కూడా ఇంకా అభివృద్ధిలో ముందంజలో ఉంటుంది కాంగ్రెస్ పార్టీని కూడా ఇంకా బలంగా తీర్చిదిద్దుతారు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలను వెనక ఉండి భరోసా ఇచ్చి మరి గెలిపించాడు కాబట్టి రామ్మోహన్ రెడ్డి సార్ కు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతున్నామని వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నగవర్ధన్ పేర్కొన్నారు.

## రోడ్డుపై మురుగు పరుగు



**మహేశ్వరం, జూన్ 24 (నినాదం న్యూస్):**
రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ కమాన్ వద్ద ఎదురుగా సామా నరసింహ రెడ్డి గార్డెన్ సమీపంలోని రెండు నెలలుగా వాటర్ ట్యాంక్ నింపుతున్న వారు నిండిన తర్వాత వాళ్లు రోడ్డుపై పొంగిపొర్లుతూ మురుగు పొంగుతూ అక్కడి వీధుల్ని దుర్గంధంతో ముంచెత్తుతోంది. రోడ్డు పై పారుతున్నా ఈ మురుగు ప్రవహంతో నడవటానికి ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు వాహనదారులు మహిళలు పెద్దలు రాకపోకలు విద్యార్థులు వాపోతున్నారు.
**కాలనీ వీధుల్లో పారుతున్న మురుగు...**
ఇక్కడి నుంచి మురుగు పక్కనే ఉన్న సాంబ నరసింహారెడ్డి గార్డెన్ ఎదురుగా రోడ్డుపై చేరడంతో అక్కడా ఇదే దుస్థితి నెలకొంది. ఎమ్మెల్యే, కార్పొరేటర్, అధికారులు దీనిపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## విద్యార్థిని కులం పేరుతో దూషించి అవమానపరిచిన ఉపాధ్యాయుడిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

**-విద్యార్థి ప్రజా సంఘాల డిమాండ్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 24నినాదం న్యూస్:**
తాండూర్ మండలం ఉదండాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న శరత్ అనే అబ్బాయిని బుడగక జంగం కులానికి చెందినందుకు బోనఫైడు కులం ఆదాయం సర్టిఫికెట్ కోసం తీసుకుపోయినందుకు విద్యార్థి పేరు తొలగించినమని శరత్ అనే విద్యార్థిని తండ్రి రాములును కులం పేరుతో నానా బూతులు తిడుతూ అవమాన పరుస్తూ ప్రభుత్వ స్కూల్లో అడ్మిషన్ తీసుకోకుండా కులం పేరుతో అవమానకరంగా మాట్లాడి రవీందర్ కుమార్శర్మ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలనీ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఒకవైపు బడిబాట కార్యక్రమం తో బడి బయట ఉన్న విద్యార్థులని బడిలో చేర్పించుకోవాలని కార్యక్రమాలు ప్రభుత్వం జిల్లా అధికారులు నిర్వహిస్తున్న సందర్భంగా విద్యార్థిని అడ్మిషన్ నుండి తొలగించి అవమానపరిచి తీవ్ర ఇబ్బందుల గురిచేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రవీందర్ కుమార్ శర్మ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ హైదరాబాద్ గారికి వికారాబాద్ జిల్లా ఎస్పీకి తాండూర్ డిఎస్పి కి తాండూర్ రూరల్ సిఐ లకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి నర్సింలు, బలరాం, సిఐటియు నాయకులు సురేష్, నర్సింలు ఎస్ఎఫ్ఐ తాండూర్ డివిజన్ విద్యార్థి సంఘం నాయకులు దీపక్ రెడ్డి, సిరియాల కళ్యాణ్, శ్రీనివాస్ గ్రామ పెద్దలు శివరాజ్, వెంకట్రామ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను కల్పించాలి

**-కలెక్టర్ ప్రతిక్ జైన్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 24 నినాదం న్యూస్:**
సోమవారం అమ్మ ఆదర్శ పాఠశాలలపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు, ఇంజనీరింగ్ అధికారులతో జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆ పాఠశాలలో చేపట్టిన పనులన్ని నాణ్యతతో కూడుకొని ఉండాలన్నారు. ప్రత్యేక ప్రాధాన్యతగా ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా 20 మంది విద్యార్థులకు ఒక టాయిలెట్ చొప్పున ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. టాయిలెట్లకు నిరంతరం నీరు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల వివరాలను బ్లాక్ వారిగా, తరగతి వారిగా నంబర్లతో కూడుకున్న ఫోటోలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులైన త్రాగు నీరు, ట్యూబ్ లైట్స్ , ఫ్యాన్లు కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వర్షాలు కురిసే క్రమంలో పాఠశాల భవనాల పైన నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ చెత్తా చెదారాన్ని తొలగించేందుకు వీలుగా నిచ్చెనలు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పాఠశాలను సందర్శించి పాఠశాలల తీరుతెన్నులను గమనించి కావలసిన పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో చేపట్టిన పనులను పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. పిల్లల కోసం పని చేస్తున్న క్రమంలో మనకు వచ్చిన మంచి అవకాశాన్ని గర్వమైన అనుభూతిని పొందాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రతి శుక్రవారం పాఠశాలపై సమీక్ష నిర్వహిస్తానని, అధికారులు పాఠశాలల పూర్తి సమాచారంతో సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు ఆంగ్లమాధ్యంలో పరీక్షలు రాయనున్నట్లు దీనికి అనుగుణంగా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించి విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదునిస్తూ జిల్లాలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, ప్రత్యేక అధికారులు ఆర్ అండ్ బి ఆర్ అండ్ బి ఇఇ లాల్ సింగ్, పంచాయతీరాజ్ ఉమేష్, మండల ప్రత్యేక అధికారులు రామ్ రెడ్డి, దీపా రెడ్డి, మల్లేశం, బాబు మోజెస్, జ్ఞానేశ్వర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నష్టపోకుండా కళాశాలకు తమ వంతు సహకారం




**కారేపల్లి, జూన్ 24 (నినాదం న్యూస్) :**
అతిధి అధ్యాపకులుగా మేము చేసే సేవ,సహకార దృక్పథాన్ని దృష్టిలో ఉంచుకొని ఇంటర్మీడియట్ కమిషనర్ అండ్ డైరెక్టర్ పెద్ద మనసుతో రెన్యువల్ అనుమతి ఇవ్వాలని సింగరేణి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు కృష్ణవేణి, యాకుబ్ పాషా,సుధీర్ లు సోమవారం ఒక సమావేశంలో మాట్లాడుతూ.. ఎనిమిది సంవత్సరాలుగా అడ్మిషన్,ఉత్తమ బోధన, ఉత్తీర్ణత శాతం పెంచుటలో అతిథి అధ్యాపకులుగా విద్యార్థులను తీర్చిదిద్దుటలో గణనీయంగా కృషి చేస్తున్నామని,ఈ విద్యా సంవత్సరానికి గాను గత నెల 15వ తారీకు నుండి గ్రామాలలోని ప్రతి ఇంటికి తిరుగుతూ విద్యార్థులను కళాశాలలో చేర్పించుటలో ప్రధాన భూమిక పోషించామని అన్నారు. ఇంటర్మీడియట్ కమిషనర్ అండ్ డైరెక్టర్ నుంచి తమకి రెన్యూవల్ అనుమతి రాకపోయినప్పటికీ విద్యార్థులు నష్టపోకుండా కళాశాల కోసం తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామన్నారు.తమపై దయ తలచి ఇంటర్మీడియట్ కమిషనర్ రెన్యువల్ అనుమతి ఇవ్వాలని ఈ సందర్భంగా వారు కోరారు..

# మురికి కాలువలను పట్టించుకోరా.!

- కారేపల్లి గ్రామస్తుల ఆవేదన
- మురుగు కాలువలు శుభ్రం చేయాలని ఎంపీఓ కు వినతి

**కారేపల్లి, జూన్ 24 (నినాదం న్యూస్):**



సింగరేణి మండల కేంద్రంలోని పెద్దమ్మ గడ్డ ప్రాంతంలోని సైడ్ కాలువలలో మురుగునీరు నిండి అపరిశుభ్రంగా ఉందని, వెంటనే కాల్వలు శుభ్రం చేసి, నీటి నిల్వలు లేకుండా చూడాలని ఆ ప్రాంతవాసులు బిఆర్ఎస్ జిల్లా మైనారిటీ నాయకులు ఎస్కే గౌసుద్దీన్ సోమవారం ఎంపీఓ పర్వీన్ కైసర్ ను పెద్దమ్మ గడ్డ ప్రాంతానికి తీసుకువెళ్లగా, ఎంపీఓ మురుగు కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన చిరు వర్షానికి కాలువలలో నీరు నిండి, ఎటు వెళ్లడానికి వీలు లేక, మురుగునీరుగా మారిందని, మిగిలిన నీరు రోడ్డుపైకి చేరి ఈ ప్రాంత వాసులకు అసౌకర్యంగాఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువలను శుభ్రం చేయకపోతే, రాబోయే రోజులలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వాపోయారు. ఆ ప్రాంతాలను పరిశీలించిన ఎంపీఓ మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శి కి చెప్పి, రెండు, మూడు రోజులలో మీ సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# రైతు రుణమాఫీ రైతు భరోసాలను ప్రతి రైతుకు అమలు చేయాలి



- ఎన్నికల్లో చిత్తైనా బీజేపీ మతోన్మాద ఎత్తు
- హామీల అమలుకు ఒత్తిడి చేస్తాం

**కారేపల్లి, జూన్ 24 (నినాదం న్యూస్):**
పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి వేసిన మతోన్మాద ఎత్తు అయిందని సిపిఎం సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు పిట్టల రవి అన్నారు. సోమవారం కారేపల్లి లోని వైఎస్సాన్ గార్డెన్ లో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతులకు సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన శిక్షణ తరగతులలో పిట్టల రవి మాట్లాడుతూ.. ఉత్తరాది రాష్ట్రాల్లో బిజెపి అభివృద్ధిని పక్కనపెట్టి మతోన్మాద అరాచకాలతో రాజకీయ పబ్బంకు చేసిన ప్రయత్నం బెడిసి కొట్టిందన్నారు. దక్షిణాది రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీల పొత్తులు, ఓట్ల బదలాయింపులతో గట్టెక్కిందన్నారు. రాజకీయ చైతన్యం ద్వారానే బూర్జువా పార్టీల ఎత్తులు, జిత్తులను అర్థం చేసుకోగల్గుతారన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కొర్రీలు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ రైతు భరోసా లను ప్రతి రైతుకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, బానోతు బన్సీలాల్, రేగళ్ల మంగయ్య, కరపటి సీతారాములు, అజ్మీర్ శోభన్, కొండబోయిన ఉమావతి, ఎరిపోతు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు..


# గురుకులాల నిర్వహణ సమర్ధవంతంగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ మధుసూధన్ నాయక్**

**ఖమ్మం, జూన్ 24, ( నినాదం న్యూస్):**
ప్రభుత్వ గురుకులాలు, వసతిగృహాల నిర్వహణ మెరుగ్గా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంక్షేమ శాఖల అధికారులు, ఆర్సిఓ లు, వసతిగృహ, గురుకులాల ప్రిన్సిపాళ్లతో అదనపు కలెక్టర్, నిర్వహణపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశుభ్రత, వసతి, భోజన సదుపాయాల్లో ఎక్కడ లోపాలు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. లోగడ మిగులు కిరాణా సరుకులు తీసి, తాజా సరకులు వాడాలన్నారు. మెనూ ఖచ్చితంగా పాటించాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం, కూరలు, పండ్లు, గుడ్లు అందజేయాలన్నారు. నాణ్యతా లోపాలను ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. కలెక్టర్, అదనపు కలెక్టర్లు రాండం గా తనిఖీలు చేపడతారని, నిర్వహణలో నిర్లక్ష్యం కనిపిస్తే, చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, సంక్షేమ శాఖల ఆర్సీవోలు, వసతిగృహాలు, గురుకులాల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ పనులను ప్రారంభించిన డిప్యూటీ మేయర్, కార్పొరేటర్

**కుత్బుల్లాపూర్ జూన్ 24 (నినాదం న్యూస్) :**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ లో రూ.50 లక్షల వ్యయంతో నూతనంగా ప్రారంభిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ పనులను నాణ్యతతో, త్వరగా పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్, 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ శోభారాణి , జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి మునిసిపల్ ఇంజినర్ అరుణ్, కాంట్రాక్టర్ హరినాథ్ రెడ్డి, సూపర్వైజర్ పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీతకి ఘన నివాళి



**మణుగూరు జూన్ 24( నినాదం న్యూస్) :**
ప్రముఖ గిరిజన గాయకుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య అంత్యక్రియల కోసం కుటుంబ సభ్యులు 24 గంటలు వేచి చూసిన ప్రభుత్వ నుండి ఎటువంటి సహకారాలు అందకపోవడంతో. సోమవారం గిరిజన సాంప్రదాయాలను నడుమన అంత్యక్రియలు పూర్తి చేయడం జరిగింది. ప్రభుత్వాలు అందిస్తానన్నా సహాయం అందించకపోగా చివరి దశలో కూడా ప్రభుత్వ సహాయం అందకపోగా ప్రభుత్వ లాంఛనాలకు కూడా నోచుకోలేదు ఈ పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య అంత్యక్రియలకు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వాలు ఢిల్లీలో అవార్డు ఇచ్చిన తర్వాత కోటి రూపాయలు నగదు ఇంటి స్థలం ఇస్తామని కేసీఆర్ ప్రభుత్వం వాగ్దానం చేయగా వాగ్దానంగానే మిగిలిపోయింది. ఇప్పటి ప్రభుత్వం కూడా ఆయన చివరి క్షణాల్లో ఆదుకో కపోగా ప్రభుత్వ లాంఛనాల ప్రకారంఅంత్యక్రియల సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రామ చంద్రయ్య గిరిజనుడు కాబట్టే రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూసి చివరి క్షణాల్లో కూడా తీవ్ర అన్యాయం చేసిందని గిరిజన సంఘాలు గిరిజన నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మధురమైన పాటలు వినసంపైన గిరిజన పాటలతో రాష్ట్రాన్ని దేశాన్ని వినసొంపు చేసే విధంగా చేసిన కళాకారుడు సకిని రామచంద్రయ్యకు దక్కాల్సిన గౌరవం ఇదేనా అని పలు గిరిజన సంఘాల ఆవేదన వ్యక్తం చేశారు. మేడారం జాతరలో చిలకలగుట్ట నుంచి సమ్మక్క అమ్మవారిని తరలించిన చేతులతో డోలు వాయిద్యాలతో వినుసం పైన పాటలతో గద్దెకు తేడుకుని వచ్చిన సందర్భంలో ఎంతోమంది ప్రముఖులను కూడా దీవించిన ఆ చేతులు ఈరోజు చిన్నబోయాయి. ఎం తోమంది అమ్మవారు ఆశీస్సు లు కనికరించాలని మేడారం గద్య సాక్షిగా దీవించిన సఖిని రామచంద్రయ్య కు ఈరోజు ఆయన ద్వారా లబ్ధి పొందిన పెద్దలు ఎవరు పరామర్శిం చకపోవడం కనీస ప్రభుత్వ సహాయం కూడా అందించకపోవడం చాలా సౌజన్యమని గిరిజన సంఘాలు ముక్తకంఠంతో వాదిస్తున్నాయి. రామచంద్రయ్య గిరిజన సంతతికి చెందిన వాడు కాబట్టే చిన్నచూపు చూడడం జరిగిందని మిగతా కళాకారులు ఇచ్చిన గౌరవం కూడా ఇవ్వలేదని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మేడారం సమ్మక్క సాక్షిగా చిలకలగుట్ట నుంచి గద్దెకు తరలించిన సకిని రామచంద్రయ్య గద్దెపై ఎంతోమంది ప్రభుత్వ పెద్దలను ముఖ్యమంత్రిలను కేంద్ర మంత్రులను కూడా దీవించిన ఈ చేతులే రామచంద్రయ్య ఈరోజు ఆయనకు జరిగిన అన్యాయం దేశవ్యాప్తంగా గిరిజన తెగకు జరిగిన అన్యాయంగా గుర్తిస్తామని గిరిజన సంఘ నాయకులు నిర్వేదంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. మరణించి 24 గంటలు అయినా ఈ పద్మశ్రీ అవార్డు గ్రహీతకు ఇప్పుడు ప్రభుత్వం కనీస సహాయం కూడా అందించకుండా ప్రభుత్వ లాంఛనాలు లేకుండానే సామాన్య వ్యక్తిగా గిరిజన సాంప్రదాయాలతో అంత్యక్రియలు జరపటం గిరిజన సంఘాలకి తల ఒంపులు తెచ్చిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. మేడారం గద్దెపై ఆయన ఆలపించిన గిరిజన గేయాలు డోలు నృత్యాలు ప్రచారం మాధ్యమాల ద్వారా దేశవ్యాప్తంగా ప్రచారం చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆయన చివరి క్షణాల్లో కనీస సహాయం కూడా అందించలేకపోవటం గిరిజనులకి కన్నీరు తెప్పించారు.

# సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులను పరిశీలించిన డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి



**మణుగూరు జూన్ 24( నినాదం న్యూస్) :** మణుగూరు సింగరేణి కాలరీస్ లో ఉన్న ఓపెన్ కాస్ట్ గనులైన పీకే టు పీకే ఫోర్ ఓపెన్ కాస్ట్ గనులను ఆ సంస్థ డైరెక్టర్ వెంకటేశ్వర రెడ్డి సోమవారం పరిశీలించారు. అనంతరం జీఎం ఆఫీస్ లో జరిగిన అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియాలో భవిష్యత్తు తరాల కోసం వారి అవసరాల కోసం దృష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తిని నిర్దిష్టమైన ప్రణాళిక ద్వారా ఉత్పత్తిని సాధించాలని ఆయన పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తి క్రమంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా పూర్తిస్థాయిలో రక్షణ చర్యలు పాటిస్తూ 2020 24 వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 126.5 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించాల్సిన అవసరం ప్రతి కార్మికుడి మీద సూపర్వైజర్ మీద అధికారులు అందరి మీద ఉందని ఆయన స్పష్టం చేశారు. రోజువారి లక్ష్యాలను సాధిస్తూ వార్షిక లక్ష్యాలను చేరుకునే విధంగా బొగ్గు ఉత్పత్తిని సాధించాలని ఆయన సూచించారు. రోజువారి కార్యక్రమంలో భాగంగా పని గంటలు పూర్తి గా సద్వినియోగం పరుచుకుంటూ కార్మిక శక్తి యాంత్రిక శక్తి ద్వారా బొగ్గు ఉత్పత్తి మరియు భోగి వెలికితీత బొగ్గు సరఫరా కు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన సూచించారు. ఏరియా వార్షిక లక్ష్యాన్ని సాధించడంతోపాటు కంపెనీ వార్షిక లక్ష్యం 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగే విధంగా మణుగూరు ఏరియాలో ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. వర్షాకాలం ఆరంభమై గనుల్లో నీళ్లు నిలిచి ఉండే అవకాశం ఉందని ఆ నీటిని యుద్ధ ప్రాతిపదికపై తొలగిస్తూ బొగ్గు ఉత్పత్తికి ఆటంకం లేకుండా సాధ్యమైనంతవరకు చర్యలు చేపట్టాలని అనే అధికారులకు సూపర్వైజర్లకి సూచించారు. వర్షపు కాలంలో బొగ్గు ఉత్పత్తి తగ్గే అవకాశం ఉందని దానిని దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళిక ద్వారానే ముందుకు వెళ్తూ బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఎస్ ఓ టు జి ఎం శ్యామ్ సుందర్ ఏరియా ఇంజనీర్ నర్సిరెడ్డి ప్రాజెక్టు అధికారి వీరభద్రుడు ప్రాజెక్టు మేనేజర్ రాంబాబు సురేష రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయలు, నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలి

**-మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రవీణ్‌కు సిపిఐ వినతి**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూన్ 24 (నినాదం న్యూస్):**
నిత్యావసర వస్తువులు. కూరగాయల ధరలు వెంటనే తగ్గించాలని మార్కెట్లో జరిగే దళారులు నుంచి ప్రజలను రక్షించాలని రైతు అమ్మే ధరకే ప్రజలకు అందించాలని పెద్ద మార్కెట్లో ధరల బోర్డును ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ప్రవీణ్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం మాట్లాడుతూ విషయాన్నీ వివరించారు. జిల్లా కలెక్టర్, జేసీ వెంటనే స్పందించి నిత్యావసర వస్తువుల ధరలు నియంతరించాలిసిన అవసరం ఉందని సామాన్య ప్రజలు ఒక పూట కూడా తీనే పరిస్థితిలో లేరని టమాటా 100 రూపాయలు, ఆకు కూరలు ధరలు కూడ ఆకాశాన్ని అంటినయని సామాన్య ప్రజలు ఎవరు కూడా కొనే పరిస్థితి లేకుండా పోయిందని సలాం తీవ్రంగా విమర్శించారు. తక్షణమే అధికారులు ధరలు నియంతర పై దృష్టి పెట్టాలని ప్రజలను ఆదుకోవాలని సలాం డిమాండ్ చేశారు. ఈ కారిక్రమం లో నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబాశివారెడ్డి, 3 టౌన్ కార్యదర్శి నూనె శేశిధర్, జ్వాలా నర్సింహారావు, బొల్లె పల్లి సత్యనారాయణ, అశోక్, సురేష్ నాయక్, తుమ్మల గడ్డ యాకుబ్, %ంఎ% ముజామ్మిల్, %ంఎ% కరీం, %ంఎ% అస్లాం, దుర్గనాధ్ తదితరులు పాల్గున్నారు.

# గ్రామాల్లో ఆర్ఎంపీలే ఆపద్బాంధవులు

- గ్రామీణ వైద్యులపై ఐఎంసీ డాక్టర్ల దాడులను ఆపాలి
- ఆర్ఎంపి లపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి
- ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలి
- సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటాచారి



**కారేపల్లి, జూన్ 24 (నినాదం న్యూస్):**
సమాజంలో ఒకరో ఇద్దరో గ్రామీణ వైద్యులు చేసిన తప్పిదాలకు గ్రామీణ వైద్యుల వ్యవస్థని ఐఎంసి డాక్టర్లు దాడులు చేసి నిర్మిలించాలనుకోవడం సరైన పద్ధతి కాదని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరపు వెంకటాచారి అన్నారు. సోమవారం వెంకటాచారి మండల కేంద్రమైన కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలోని కొందరు గ్రామీణ వైద్యులపై ఐఎంసి డాక్టర్ల బృందాలు తనిఖీలు చేసి ఆర్ఎంపీ లను భయభ్రాంతులకు గురి చేయటం తగదన్నారు. మారుమూల ప్రాంతాలలో పనిచేస్తున్న ఆర్ఎంపీ ల సేవలను ప్రభుత్వం వినియోగించుకోవాలని అందుకు అనుగుణంగా ప్రభుత్వం శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానుఫ్యాస్టోలో పెట్టిందని ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎంతో అభివృద్ధి చెందిందని చెబుతున్న నేతలు మారుమూల గ్రామాలలో పేదలకు వైద్యం అందించే విషయంలో ఇంకా వెనకడుగు వేయటం సరైంది కాదన్నారు.ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా గ్రామీణ వైద్యుల పక్షాన జీవో విడుదల చేసి ఆర్ఎంపీలకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేస్తారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# మా ఇష్టం మేము ఇలాగే కడతాం...!

- అక్రమ నిర్మాణాలు చేపడుతున్న చోద్యం చూస్తున్న అధికారులు
- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్
- అక్రమ కట్టడం దారులకు రాజకీయ నేతల అండ
- తూతూ మంత్రంగా నోటీసులు అందజేసిన పంచాయతీ కార్యదర్శి



**కొల్చారం జూన్ 24( నినాదం న్యూస్):**
ఉన్నది ప్రభుత్వ భూమి, పడింది అక్రమార్కుల కన్ను. ఎవరికి ఇష్టం వచ్చినట్టు వాళ్ళు కొనవచ్చు. ఇష్టం వచ్చిన వాళ్ళు అమ్ముకోవచ్చు. ఇది కొల్చారం మండలంలోని అసైన్డ్ భూముల అమ్మకం కొనుగోలు వ్యవస్థ. ప్రశ్నించే నాధుడే లేడు. లక్షల విలువ చేసే ప్రభుత్వ భూములు పరాధీన మౌతున్నాయి... ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి...కళ్లెదుటే ఇంత జరుగుతున్న బాధ్యత మాది కాదంటే, మాది కాదంటూ ఇటు రెవెన్యూ అధికారులు... అటు పంచాయతీ అధికారులు చేతులెత్తేయడం వారికి ఈ మొత్తం తతంగంలో అక్రమార్కులనుండి భారీగా ముడుపులు అందుతున్నాయన్నది అనుమానించక తప్పడం లేదు. మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టి పల్లి గ్రామ పరిధిలోని 251 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ అసైన్ భూముల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమానిర్మాణాలు.గతంలో నిరుపేదలు వ్యవసాయం చేసుకొని బతికేందుకు పై సర్వే నెంబర్లో 90 ఎకరాల భూమిని అర్హులైన రైతులకు అందించారు. ప్రస్తుతం ఈ భూమి మెదక్ నర్సాపూర్ జాతీయ రహదారి పక్కనే ఉండడం, ఆ పక్క నుండి ఏడుపాయల వన దుర్గా దేవి దర్శనానికి వెళ్లేందుకు కొత్తగా మార్గం ఏర్పాటు చేయడం పేదలకు ఇచ్చిన ప్రభుత్వ భూమిపై అక్రమార్కుల కన్ను పడింది. ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణాలు కొనసాగించడం అక్కడ కనిపిస్తుంది. ఈ పూర్తి వ్యవహారంలో స్థానికంగా ఉన్న కొందరు పెద్ద మనుషులు, వీరికి తోడుగా రెవిన్యూ శాఖ కుమ్మక్కై ఈ వ్యవహారం నడుపుతున్నారన్నది ఇక్కడ అక్రమ నిర్మాణాలు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తున్నాయి. మరోవైపు ఈ తంతు లో గ్రామపంచాయతీ సిబ్బంది పాత్ర కూడా ఉందన్నది వారు తీసుకుంటున్న నిర్ణయాలు లో అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వం కేటాయించిన వ్యవసాయ అసైన్డ్ భూముల్లో ఏ పార్టీ చిన్న నిర్మాణం చేపట్టాల్సి ఉన్నా గ్రామ పంచాయతీ అనుమతి తప్పనిసరి. ఇవేవీ లేకుండానే నిర్మాణాలు సాగడం, నిర్మాణాలపై గ్రామ పంచాయతీ అధికారి అని ప్రశ్నిస్తే అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా నోటీసు ఇచ్చామని చెబుతున్నా క్షేత్ర స్థాయిలో ఆ దిశగా చర్యలు కానరావడం లేదు. నోటీసులు ఇవ్వకుండా అడిగితె తప్పుడు సమాచారం ఇవ్వడం గ్రామపంచాయతీ అధికారులు కూడా ఈ వ్యవహారంలో కుమ్మక్కయ్యారు అన్నది స్పష్టమవుతోంది. ప్రస్తుతం అక్కడ ఒక గుంట భూమి పది లక్షల రూపాయలకు విక్రయించినట్లు క్షేత్రస్థాయిలో జరిపిన పరిశోధనల్లో తెలియవచ్చింది. పై పూర్తి వ్యవహారంలో లక్షల్లో డబ్బులు చేతులు మారాయడానికి సరిపోతుంది.

# ఆల్కాలిక్ మెటల్స్ కంపెనీ యూనియన్ ఎన్నికల్లో ఎం. రాము గౌడ్ ప్యానెల్ ఘన విజయం



**కుత్బుల్లాపూర్, జూన్ 24 (నినాదం న్యూస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్, సారెగూడెం లోనీ ఆల్కాలిక్ మెటల్స్ కంపెనీ లో సోమవారం జరిగిన యూనియన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్మిక విభాగం (%దీ=ాఖఎ%) అభ్యర్థి %ఖ%.మల్లేష్ పై ఐన్టీయూసి యూనియన్ తరపున అధ్యక్షుడిగా ఫోటీ చేసిన ఎం.రాము గౌడ్ తో పాటు ఆయన ప్యానెల్ సభ్యులు ఘన విజయం సాధించారు. ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి లు కంపెనీ సలహాదారులుగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా శంకర్ తో పాటు పలువురు సభ్యులుగా రాము గౌడ్ ప్యానెల్ నుండి ఘన విజయాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్గా ఎన్నికైన ఎం రాము గౌడ్ మాట్లాడుతూ తమ విజయానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి కి, కంపెనీ ఉద్యోగులకు, పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఘన విజయం సాధించిన రాము గౌడ్ ప్యానల్ కి పలువురు శుభాకాంక్షలు తెలపగా, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరి, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు సదానందం, గ్రామ పెద్దలు, కంపెనీ ఉద్యోగులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ హామీతో ధర్నా విరమణ



**కొడంగల్ జూన్ 24 నినాదం న్యూస్:**
ధరణి పేరుతో కెసిఆర్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, ఆయన మోసం కుట్రాలను అర్థం చేసుకున్న ప్రజలు ఆయనను ఓడిస్తేనే ప్రభుత్వ భూములకు పట్టాలు వస్తాయని ఆశించి ఎన్నుకున్న నేటి ప్రభుత్వం ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని రైతులు బొంరాస్ పేట్ మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. పట్టా భూములు చాలామంది రైతులకు ఒకరి పేరు మీద భూమి మరొక రైతుకు పడినదని, భూములు కూడా తప్పుగా నమోదు అయినవని ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ హక్కులు పోరాటసమితి నాయకులు కొత్తూరు చంద్రయ్య అన్నారు. అట్టి భూములను సరి చేయమని ఎన్నోసార్లు ప్రభుత్వ అధికారులకు దరఖాస్తులు సమర్పించామని, ధర్నాలు నిరాసనలు నిరాహార దీక్షలు రాస్తారోకలు పాదయాత్రలు చేయడం జరిగిందన్నారు.. ఎన్ని ఆందోళనలు నిరసనలు ధర్నాలు చేసిన లెక్కచేయక కేసీఆర్ ప్రభుత్వం రైతులంటే ప్రజలంటే లెక్కచేయని కెసిఆర్ ను ఓడించాలని ఓడించడం జరిగిందన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సీఎం అయితే భూములు లేని పేదలకు భూములు పంచుతారని పట్టాలు అందుతాయని, పట్టాపుస్తకాలు రానివారికి పట్టా పుస్తకాలు ఇస్తారని రైతులు నమ్మి కాంగ్రెస్ ను గెలిపించుకున్నారని గుర్తు చేశారు.. రైతుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు పట్టాలు పాసుబుక్కులు భూమి లేని వారికి ప్రభుత్వ భూములను పంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.. ప్రభుత్వ భూములను పట్టా భూములుగా మార్చాలని తప్పుగా పడిన పట్టా భూముల తప్పులను సరిచేయాలని డిమాండ్ చేశారు. బొంరాస్ పేట్ తాసిల్దార్ పద్మావతి స్పందించి కచ్చితంగా రైతులకు న్యాయం చేస్తామని,గత కొన్ని రోజుల వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పనులు కాలేవని, వీలైనంత త్వరగా రైతులకు ఎలాంటి భూ సమస్య ఉన్న పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం తో ధర్నా విరమించినట్లు ఆయన తెలిపారు. వారం రోజుల వరకు ఈరోజు జరిపే ధర్నాను వాయిదా వేస్తున్నామని, వారం తర్వాత రైతుల భూ సమస్య పరిష్కారం కాకుంటే తర్వాత ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు రైతులు కే ఎన్ పి ఎస్ నాయకులు కే లక్ష్మయ్య, డి వెంకటయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు రమేష్ , మోహన్, బాబు, రైతులు ఆలమ్మ, వెంకటమ్మ, గుపకాశప్ప, నర్సింలు, ఎల్లయ్య, మొగులయ్య, దేవయ్య, బుజ్జమ్మ, నరసమ్మ , తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 10 కేసులు

**మహేశ్వరం, జూన్ 24 (నినాదం న్యూస్):**
యాకుత్ పురా నియోజకవర్గం మీర్ చౌక్ ట్రాఫిక్ పోలీసులు సంతోష్ నగర్ భారత్ గార్డెన్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. డిసిపి వెంకటేశ్వర్లు ఏసీబీ లక్ష్మణ్ ఆదేశం మేరకు ఈ తనిఖీల్లో సుమారు 10 కేసులను నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఎస్సై అమర్నాథ్ రెడ్డి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 8 మంది ద్విచక్ర వాదారులు, త్రీ వీలర్ ఒకరు, ఫోర్ వీలర్ ఒక్కరు, డ్రైవర్లపై కేసులు నమోదు చేశామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్ని అవగావాణ కార్యక్రమాలను నిర్వహించినా వాహనదారుల్లో మార్పు రావడం లేదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి మండల ప్రజావాణి

- ఎక్కడి సమస్యలకు అక్కడే పరిస్కారం...
- గ్రామ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం కావాలి
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి





**నల్గొండ బ్యూరో, జూన్ 24(నినాదం న్యూస్):** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి మండల ప్రజావాణి అని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.మండల స్థాయిలో మొదటి సారి పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న ప్రజావాణిలో భాగంగా చింతపల్లి మండల ప్రజావానికి హాజరై మాట్లా డుతూ ఎక్కడి సమస్యలకు అక్కడే పరిస్కారం. .గ్రామ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం కావాలని మండల స్థాయి ప్రజావాణిపై మండల అధికారులు,గ్రామ పంచాయతీ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి సోమవారం రెగ్యులర్‌గా ప్రజావాణి నిర్వహించాలని,ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా చదవాలన్నారు. పరిష్కారం అయ్యేవి వెంటనే పరిష్కరిం చాలి.లేకుంటే ఫిర్యాదుదారుకు స్పష్టంగా చెప్పాలని సూచిం చారు. ప్రతిసోమవారం మధ్యాహ్నం పంచా యతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశం నిర్వహించాలి. ఆ సమావేశంలో రాబోయే వారం నెలలో చేయాల్సిన పనులు చర్చించాలి. ఎన్నికల వల్ల రెగ్యులర్ కార్యక్రమాలకు ఆటం కం ఏర్పడిందని,6నెలల తర్వాత తిరిగి పాలనపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టిసారించే అవకా శం కలిగిందని దీనిని పూర్తిస్థాయిలో వినియో గించుకోవాలని అధికారులను కోరారు.కొత్త ప్రభుత్వం ప్రజాపాలన పథకంకింద వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నది. ఇదివరకే ఉచి త బస్సు,గృహజ్యోతి,ఆరోగ్యశ్రీ,పథకాలు అమలు చేసింది. తక్కినవి కూడా అమలు చేయడం జరు గుతున్నదన్నారు.ప్రజాపాలన కింద లబ్ది నేరుగా లబ్ధిదారుకే వెళ్ళాలి.మండల, గ్రామ స్థాయిలో రెగ్యులర్, శానిటేషన్, విద్య, వైద్యం, వ్యవసా యం తదితర కార్యక్రమాలు నిరంతరం కొనసా గలన్నారు. ప్రతి గ్రామంలో ప్రజా పాలన కింద లక్ష్యాన్ని నిర్దేశించాలి. ధరణి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.నిజమైన రైతు పట్టా కోసం ఇబ్బంది పడరాదు. పథకాల అమలులో పంచాయతీ కార్యదర్శిది ముఖ్యపాత్ర. ఆయా పథకాల కింద గ్రామ స్థాయిలో లబ్ధిదారులను గుర్తించాలి పంచాయతీ కార్యదర్శికి 2నెలల్లో గ్రామంపై, భూములు అన్నింటిపై పట్టురావాలి.రానున్న రోజుల్లో పంచాయతీ కార్యదర్శి పాత్ర చాలా ముఖ్యమన్నారు. గ్రామపంచా యతీలో మినీ సెక్రటేరియట్ లాగా పని చేయాలి.ప్రతి అంశం పై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇస్తాం.మీకు చేయుతగా మేముంటామని హామీ ఇచ్చారు.గ్రామ పంచాయతీలో జరిగే పనులు సవ్యంగా జరగాలి.ఎలాంటి ఫిర్యాదులు రావద్దు. ప్రజల వద్దనుండి స్వయంగా ఫిర్యాదులు స్వీక రించి జిల్లా కలెక్టర్ పరిష్కరించారు. గ్రామ పం చాయతీ కార్యదర్శులను తనవద్దకు పిలిపించు కుని సమస్యల పై చర్చించి చర్యలు తీసుకున్న కలెక్టర్.కార్యక్రమంలో దేవరకొండ ఆర్‌డి ఓ, శ్రీరాములు,మండల ప్రత్యేకాధికారి డి డబ్ల్యుఓ సక్కుబాయి, తహసీల్దార్ విజయకుమార్, ఎంపిడివో సుజాత,ఎంపిపి భవాని హాజరయ్యారు.

## రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్ పార్టీ

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు



**కేసముద్రం జూన్ 24 (నినాదం న్యూస్):** కేసముద్రం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో రైతు రాజ్యస్థాపన కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని, ఇచ్చిన మాట నిలబెట్టుకునే సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ లను నెరవేర్చుతూ, తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దుతాడని కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండులక్షల రుణమాఫీ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం.ఏఐసీసీ అగ్ర నాయకులు సోనియా గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి రాష్ట్ర మేనిఫెస్టో లో పీసిసి అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి వరంగల్ డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు శనివారం క్యాబినెట్లో చర్చించి, 31 వేల కోట్ల రూపాయలను తెలంగాణ రైతాంగానికి ఏక కాలంలో 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయడానికి క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి విధివిధానాల ఏర్పాటుచేసి ఆగస్టు 15 లో పు పూర్తి చేయనున్నారని తెలంగాణ రైతాంగం కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన విధా నమనిమరోసారి నిరూపణ చేసినందుకుగాను రేవంత్ రెడ్డి తీసు కున్న సాహసోపేత నిర్ణయం తెలంగాణ రైతంగానికి ఎంతో ఆర్థిక భరోసానిస్తుందనీ ఈ సందర్భంగా కేసముద్రం కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాం.రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,మహబూబాబాద్ పార్లమెంట్‌లో ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్‌లు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తు న్నారనీ ప్రజా ప్రభుత్వంలో ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు సక్రమంగా అందించి ప్రజల మదిలో కాంగ్రెస్ పార్టీ చిరస్థాయిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నాం. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దశ్రు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రావుల మురళి, మాజీ ఎంపీపీ కదిరి సురేందర్, సిహెచ్ వసంతరావు,మాజీ సర్పంచ్ సాంబయ్య, మాజి ఉపసర్పంచ్ వెంకన్న, ఎండి అయుబ్ ఖాన్, తరాల సుధాకర్,అల్లం నిరంజన్,బాధవత్ సుమన్, ఎండి నవాజ్, కుమారస్వామి, బనిశెట్టి వెంకటేష్, బోడ విక్కి, రంచందర్,సుందర్ వెంకన్న,ప్రభు,ఎండి నూరోద్దీన్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## రంగాపురం పాఠశాలకు నోటు పుస్తకాల అందజేత



**కేసముద్రం జూన్ 24 (నినాదం న్యూస్):** కేసముద్రం మండలానికి చెందిన వ్యాపారవేత్త శ్రీరామ్ చంద్రన్ కుమార్ రంగాపురం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులందరికీ రూ.8 వేల విలువగల నోటుపుస్తకాలు పెన్నులు బహుకరిం చడం జరిగింది. కార్యక్రమంలో గత రెండు సంవత్సరాలుగా పాఠశాల విద్యార్థులకు సరిపడే మినరల్ వాటర్ ను ప్రతిరోజు అందిస్తున్న దాత రంగాపురం గ్రామస్తుడు కందునూరి మహేష్, శ్రీరామ్ చంద్రన్ కుమార్‌ని పాఠశాల ఉపాధ్యాయులు సన్మానిం చారు.వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తనకం టూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశా లలో చదివే విద్యా ర్థులకు నోటు పుస్తకాలను అందించ డం,ప్రతిరోజు మినరల్ వాటర్ అందించడం కూడా అభినందనీయమని ఇదే విధంగా ప్రతి ఒక్కరూ ఆలోచిం చి తమకు చేతనైనంత సహాయం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందించాలని చెప్పారు. కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు ఓమ సంతోష్ సరిత రవి వెంకటేశ్వర్లు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి అధ్యక్షురాలు శ్రీమతి భూక్యా సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సమస్యలు పరిష్కరించడానికే ప్రజావాణి

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, జూన్ 24 ( నినాదం న్యూస్) :** పేద ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజావాణిని ఏర్పాటు చేశారని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు సోమవారం మిర్యాలగూడ. వేములపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హైదరాబాదులో ఏర్పాటు చేసిన ప్రజావాణి కి విశేష స్పందన వచ్చిందని ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి ఆలోచన రావటం ఆనందించదగ్గ విషయమని అన్నారు. సమస్యలను 15 రోజుల్లో పరిష్కరిస్తారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ వేములపల్లి పర్సన్ ఇన్చార్జి లు వెంకటరెడ్డి. మబ్బుల్ అలీ. ఎంపీడీవో లు శేషగిరి శర్మ,శారదా దేవి,ఎం పీ ఓలు వీరారెడ్డి. లలిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఫిర్యాదుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలి

### భూపాల్‌పల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 24 నినాదం న్యూస్):** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఫిర్యాదుపై విచారణ జరిపి వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ సందర్భంగా జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి పలు సమస్యలపై 15 మంది బాధితుల నుండి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించారు. ఎస్పీ ప్రజాదివాస్‌లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీసుస్టేషన్‌ల అధికారులతో మాట్లాడుతూ, పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించాలన్నారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల, కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

## జిడబ్ల్యూఎంసి గ్రీవెన్స్ ఫిర్యాదులకు తక్షణమే పరిష్కారం చూపాలి

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 24 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొ రేషన్ పరిధిలోని వరంగల్ జి డబ్ల్యు ఎంసిలో గ్రీవెన్స్ (ప్రజా వాణి) కార్యక్రమంలో స్వీకరిం చిన ఫిర్యాదులకు తక్షణమే పరిష్కారం చూపాలని సోమవా రం బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజా వాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బాల్దియాప్రదాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో కమీషనర్ పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికా రులకు అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ శానిటేషన్ విభాగం 340, ఇంజనీరింగ్ 272, ఎలక్ట్రికల్ 124, ప్రాపర్టీటాక్స్ 151,డిఆర్‌ఎఫ్ 45, పెన్షన్ 06, హార్టికల్చర్ 157, కుడాకు సంబంధించి 22 సెప్టిక్ ట్యాంక్ 05, వివిధ పథకాల గురించి 58 గ్రీవెన్స్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, ఫిర్యాదులు ఏదశలో ఉన్నాయో తెలుసుకోని పరిష్కరిం చాలని, కోర్టు కేసులు ఉంటే ఏటిఆర్ సమర్పించాలని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నావి వెంటనే పరిష్కరించాలని ఫిర్యాదులో ఏమైనా సమస్యలు ఉంటే అక్కడే రాయాలని కమీషనర్ అన్నారు.

**ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా..**

1.ఇంజనీరింగ్ 46,2.హెల్త్, సానిటేషన్07, 3. ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 08, 4.టౌన్ ప్లానింగ్ 93, మొత్తం 154. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, ఎస్‌ఈ కృష్ణారావు, సి ఎం హెచ్ ఓ డాక్తర్ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, హెచ్ ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, డి సి పి ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ శ్రీనివాస్



**మిర్యాలగూడ, జూన్ 24( నినాదం న్యూస్):** అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలి.సమస్య పరిష్కారం కోసం మార్గాన్ని చూపించాలని నల్లగొండ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కోరారు . సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గంలో దామర చర్ల. అడవిదేవలపల్లి. మిర్యాలగూడ. మిర్యాలగూడ మున్సిపాలిటీలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజావాణి ప్రతి అర్జీదారునికి రసీదు ఇవ్వాలన్నారు. ప్రతి అర్జీదారునికి ఒక నెంబర్ కేటాయించడం జరుగుతుందని, వారి సమస్య 15 రోజుల్లో పరిష్కారం కాకుంటే జిల్లా అధికారులకు పంపాలని ఆయన సూచించారు. కోర్టు కేసులు ఇతర ఇతర సమస్యలు ఉంటే వాటిని ఎలా పరిష్కరిం చాలో అర్జీదారునికి సూచించాలని ఆయన అన్నారు. మండలాల్లో పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ప్రజావాణిలో ప్రతి సమస్యకు ఒక పరిష్కారం చూపించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు. తడక మళ్ల,కామేపల్లి చెరువుల ఆక్రమణపై అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా చెరువులను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెరువులను వెంటనే పూర్తి సర్వే చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మిర్యాల గూడ ఇన్చార్జ్ వెంకట్ రెడ్డి ఎంపీడీవోలు శేషగిరి శర్మ. శ్రీనివాసమూర్తి. కరుణాకర్ రావు. ఎమ్మార్వోలు హరిబాబు జవహర్లాల్. సిబ్బంది వీరారెడ్డి సత్యనారాయణ.సతీష్. మట్టపల్లి రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత.. రక్షణే లక్ష్యం

### బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్




**సూర్యాపేటజిల్లా ప్రతినిధి జూన్ 24 (నినాదం న్యూస్):** జిల్లా ప్రజలకు నిరంతరం అందుబా టులో ఉంటామని జిల్లా నూతన ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. సోమ వారం జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో ఎస్పీగా బాధ్యతలను స్వీకరించారు. అనం తరం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ శాంతి భద్రత విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని ప్రజల భద్రత రక్షణే ప్రధాన లక్ష్యమని తెలి పారు. జిల్లాలో గంజాయి రవాణాను అడ్డుకుంటామని అసాం ఘిక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు .రోడ్డు ప్రమా దాల నివారణకు ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు. శాంతి భద్రత విషయంలో జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిం చాలని సూచించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అడ్మిన్ అదనపు ఎస్పీ ఎం. నాగేశ్వర రావు, ఆర్మ్డ్ అదనపు ఎస్పీ ఆర్. జనార్దన్ రెడ్డి, డిఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి, మట్టయ్య, శ్రీనివాసరావు, ఎస్‌ఐలు ఇతరులు ఉన్నారు.

## కార్డియో పల్మోనారీలాంటి విధానాలపై సిఎంఈ విజయవంతం



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 24 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 4వ డివిజన్ వరంగల్ కాకతీయ కాలనిలోని అజర ఆసుపత్రిలో కార్డియో పల్మోనరీ, వెస్టిబ్యులర్ రిహాబ్ (పునరావాస) విధానాలు పై సిఎంఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. అజర ఆసుపత్రిలో ఆదివారం కార్డియో పల్మోనరీ, వెస్టిబ్యుల రిహాబ్ (పునరావాస) విధానాలపై సిఎంఈ (కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్) కార్యక్రమం ఘనంగా నిర్వహించబడినది. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆర్ సురేష్ (పల్మనా లజిస్ట్), డాక్టర్ షఫీ (కార్డియాలజిస్ట్), అజర ఆసుపత్రి లీడ్–ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మమత ముఖ్య వ్యాఖ్యాతలుగా పాల్గొ న్నారు.డాక్టర్ ఆర్ సురేష్ పల్మోనరీ రిహాబ్ (పునరావాస) వైద్య విధానాలను వివరించారు. మూత్రపిండాలు, గుండె వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్యలున్న రోగులకు రిహాబిలిటేషన్ ఎలా అం దించాలో వివరించారు. డాక్టర్ షఫీ (Cardio) రిహాబ్ పునరా వాస విధానాల ప్రాధాన్యాన్ని,దాని అవసరాన్ని వివరిం చారు. ఆయా పద్దతులు, మార్గదర్శకాలు ప్రాముఖ్యతగలవని తెలిపారు. డాక్టర్ మమత ఈ సిఎంఈ కార్యక్రమంలో రోగులకు వెస్టిబ్యు లర్ రిహాబ్ పునరావాస విధానాలు ఎలా ఉపయోగప డతాయో ఆచరణాత్మకంగా వివరించారు.ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి శివసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అజర ఆసుపత్రి ఎల్లప్పుడూ రోగులకు ఉత్తమ వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని, ఇలాంటి సిఎంఈ కార్యక్రమాలు వైద్యు లకు నూతన సాంకేతికతను పరిచయం చేస్తాయని తెలిపారు.ఈ సిఎంఈ రోగులకు, వైద్యులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని, రాబోయే రోజుల్లో ఇలాంటి మరిన్ని శిక్షణా కార్యక్ర మాలను నిర్వహించడానికి ఆసుపత్రి సిద్ధంగా ఉందని ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు.అజర ఆసుపత్రి పున రావాస, ఫిజియో థెరఫీ సేవలు పొందడానికి ఆసక్తి ఉన్నవారు 9391009739 నంబర్ ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ రాజ్యంలో రైతును రాజు చేస్తాం

### ఎమ్మెల్యే మందుల సామేల్



**నూతనకల్ జూన్ 24నినాదం న్యూస్):** ఇందిరమ్మ రాజ్యంలో రైతును రాజు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వ అడుగులు పడుతున్నాయని అందులో భాగంగానే రైతుకు రూ 2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్ ,రైతు రుణమాఫీ అమలు జరిగాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రైతు రుణమాఫీ ని ఏకకాలంలో చేసి రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందన్నారు. తెలంగాణలో బిఆర్‌ఎస్ ఖాళీ అయిం దని రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు పోతుందన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలన జరిగాయని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ విజయం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఎంపీపీ భూరెడ్డి కళావతి ,జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ, మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, ఎంపిటిసి పన్నాల రామామల్లారెడ్డి, సజ్జన్ నాయక్, కరుణశ్రీ ,గోరుగంటి మోహన్ రావు, అనుప్ రెడ్డి ,లింగారెడ్డి, ఆవిలమల్లు, కృష్ణ నాయక్, యూత్ అధ్యక్షుడు పశువుల అశోక్ యాదవ్, వాసు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 24 నినాదం న్యూస్):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావే శపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుండి కూడా జిల్లాకు సంబంధించి నటువంటి దరఖాస్తులు రావడం జరుగుతుందని అట్టి దరఖాస్తులు వారం రోజుల్లో పరిష్కరించి ప్రజావాణి వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు వారి వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు. సమస్య పరిష్కారానికి అందచేసిన దరఖాస్తుదారునికి సమస్య పరిష్కార స్వభావంపై లిఖితపూర్వకంగా సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం చాలా ముఖ్యమైనదని అన్ని శాఖల అధికారులు నిర్దేశిత సమయానికి హాజరు కావాలని తెలిపారు. అధికారులు సమయపాలన పాటించాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి ప్రజావాణి నుండి మన జిల్లాకు 135 ఫిర్యాదులు సిఫారసు చేసారని రానున్న వారంలో పరిష్కరించాలని పెండింగ్ ఉంచొద్దని అధికారులను ఆదేశించారు.
ఈ సమావేశంలో కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జూడాల సమ్మె

**తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకు ఆందోళన కొనసాగిస్తాం**




నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 24 (నినాదం న్యూస్) : నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సోమవారం నుంచి జూనియర్ డాక్టర్లు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్లు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన తమకు రావాల్సిన నెలసరి వేతనాలు సకాలంలో అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం ఎంతోమంది పేద రోగులకు వైద్యం అందించే తమకు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన చర్య కాదన్నారు. ఇటీవల రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జూనియర్ డాక్టర్లకు సరైన వేతనం అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ సరైన జీవో ఎందుకు విడుదల చేయలేరని వారు ప్రశ్నించారు. హైదరాబాద్, వరంగల్ తర్వాత అతిపెద్ద ఆస్పత్రి అయిన నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రిలో ప్రతినిత్యం 200 మంది జూనియర్ డాక్టర్లు విధులు ఉంటున్నారని మరి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలానే మొండివైఖరి వ్యవహరిస్తే ఇప్పటికే ఓపిఐపీ సేవలో తమ జూడాలు విధులు నిర్వహిస్తున్న సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించని రాబోయే రోజుల్లో ఎమర్జెన్సీ సేవలు కూడా బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు తరహాలో జూనియర్ డాక్టర్లకు కూడా తెలంగాణలో కూడా సరైన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జూడ ఉపాధ్యక్షులు సురేష్ నీరుడి, హరిత కృష్ణ, రాష్ట్ర జూడ సంఘం జాయింట్ సెక్రెటరీ షఫీతదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీలో 58.39% ఉత్తీర్ణత

**జిల్లా ఇంటర్ విధ్య అధికారి రవికుమార్**



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 24 (నినాదం న్యూస్) :** ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలలో మొదటి సంవత్సరం లో 58.39 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు, బాలికలదే పై చేయిగా నిలిచిందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి టి. రవికుమార్ తెలిపారు. సోమవారం విడుదలైన సప్లిమెంటరీ ఫలితాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు 58.39% ఉత్తీర్ణత కాగా రెండవ సంవత్సరం విద్యార్థులు 54.11% ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం జనరల్ లో మొత్తం 10,270 మంది విద్యార్థులు హాజరుకాగా 5,997 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 58.39% పాస్ అయ్యారు. అలాగే రెండవ సంవత్సరంలో జనరల్ లో మొత్తం 6,074 మంది హాజరుకాగా 3,287 మంది పాసై 54.11% ఉత్తీర్ణులయ్యారు.అలాగే ఒకేషనల్ లో మొదటి సంవత్సరం మొత్తం 1,159 మంది విద్యార్థులు హాజరుకాగా 562 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 48.49 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే రెండవ సంవత్సరంలో 978 మంది విద్యార్థులు హాజరు కాక 441 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 45.09% ఉత్తీర్ణత సాధించారు.కాగా మొదటి సంవత్సరం జనరల్ లో బాలురు 5,232 మంది హాజరు కాగా 2,622 మంది ఉత్తీర్ణులై 50.11% ఉత్తీర్ణత సాధించారు. అలాగే బాలికలు5,038 మంది హాజరు కాగా 3,375 మంది పాసై 66.99% ఉత్తీర్ణత సాధించారు. అలాగే రెండవ సంవత్సరంలో జనరల్ బాలురు 3,524 మంది హాజరు కాగా 1,855 మంది పాసై 52.64% ఉత్తీర్ణత సాధించారు. కాగా బాలికలు 2,550 మంది హాజరు కాగా 1,432 మంది ఉత్తీర్ణులై 56.16% ఉత్తీర్ణత సాధించారు. అలాగే ఒకేషనల్ లో మొదటి సంవత్సరం బాలురు 882 మంది హాజరు కాగా 393 మంది పాసై 44.56% ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 277 మంది హాజరు కాగా 169 మంది పాసై 61.01 ఉత్తీర్ణత శాతం సాధించారు. అలాగే ఒకేషనల్ రెండవ సంవత్సరంల బాలురు 806 మంది హాజరు కాగా 367 మంది ఉత్తీర్ణులై 45.53% ఉత్తీర్ణత సాధించారు. అలాగే బాలికలు 172 మంది హాజరు కాగా 74 మంది పాసై 43.02% ఉత్తీర్ణత సాధించారు.

## క్రీడలను ప్రారంభించిన ఎంపీపీ కొండ శంకర్



**మంథని జూన్ 24( నినాదం న్యూస్):** మంథని పట్టణంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన క్రీడా పోటీలను జెండా ఊపి మంథని ఎంపీపీ కొండ శంకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందనీ క్రీడల వల్ల మంచి ఆరోగ్యవంతులుగా విద్యార్థులు తయారవుతారని ప్రతి ఒక్కరు క్రీడలను ప్రోత్సహించాలని ఎంపీపీ తెలిపారు. మండలంలో 50 మంది 4వ తరగతి చదువుతున్న బాల బాలికలు పాల్గొన్నారు. వారందరికీ శరీర దారుఢ్య పరీక్షలు నిర్వహించినట్లు కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు. ఇందులో అత్యధిక 10 పాయింట్స్ సాధించిన పదిమంది విద్యార్థులను 27 ,28 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలకు పంపిస్తున్నట్లు ఎంఈఓ శ్రీ లక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, హెచ్ఎం శ్రీదేవి, పి టి రవి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 164 ఫిర్యాదులు



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 24 (నినాదం న్యూస్) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 164 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు, డీఆర్డీఓ సాయాగౌడ్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మృతి పట్ల సంతాపం**

నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అజ్మీరా రాంజీ అకాల మరణం చెందడం పట్ల టీఎన్జీఓ ల సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం సంతాపం వ్యక్తం చేసింది. ఆయన మృతికి సంతాపం తెలుపుతూ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని కాన్ఫరెన్స్ హాల్ లో అజ్మీరా రాంజీ చిత్రపటానికి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, టీఎన్జీఓ ల సంఘం జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అజ్మీరా రాంజీ అందించిన సేవలను కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

## వేణు గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 24 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా చిన్నంబాయి మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన వేణు గౌడ్ బతుకు తెరువు నిమిత్తం పెబ్బేరు మండలం కొత్త సుగురు గ్రామానికి రావడం జరిగింది అతని భార్య లావణ్య సుగురు గ్రామంలో నివాసం ఉంటూ కళ్ళు అమ్ముకొని జీవనం సాగిస్తుండేది తన భర్త వేణు గౌడ్ జీవనోపాధి కొరకు కర్నూల్ లో మహేశ్వర్ రెడ్డి తో లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నారు అకస్మాత్తుగా గుండెపోటుతో చనిపోవడం జరిగింది అందుకు లారీ ఓనర్ మహేశ్వర్ రెడ్డితో మాట్లాడి వేణు గౌడ్ కు ఐదు నెలల ఏకైక కూతురు ఉన్నందున చిన్నంబాయి మండలానికి చెందిన ఎంపీపీ సోమేశ్వరమ్మ చిన్నంబాయి జెడ్పిటిసి వెంకట రమణమ్మ చిన్నారెడ్డి సహకారంతో లారీ ఓనర్ మహేశ్వర్ రెడ్డి తో మాట్లాడి లావణ్య కూతురు కు రెండు లక్షల రూపాయలు ఎంపీపీ జడ్పిటిసి సహకారంతో 2 లక్షలు ఇప్పించడం జరిగింది అట్టి కుటుంబాన్ని ఆదుకోవడం కోసం తండ్రి కోల్పోయిన దుఃఖసాగరంలో ఉన్న కుటుంబాన్ని ఆదుకునేందుకు లారీ ఓనర్ తో మాట్లాడి సహాయం అందించినట్లు పలువురు రాజకీయ నాయకులు తెలిపారు కార్యక్రమంలో సుగురు మాజీ సర్పంచ్ కాట మోని రాజశేఖర్ గౌడ్ ఎల్లకొండ ఎంపిటిసి మహాదేవుడు గౌడ్ పెబ్బేరు ఉమ్మడి మండలం ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పి రవీందర్ గౌడ్ వెంకటాపురం ఎక్స్ ఎంపిటిసి దామోదర్ గౌడ్, రంగాపురం రాజు గౌడ్ సుగురు బలరాం గౌడ్ కొత్త సుగురు జయన్న కొత్తూరు గోవిందు తెలుగు చిన్న బాలయ్య సుగురు మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు తెలుగు చింతలయ్య తెలుగు రంగన్న ఆడేం హనుమన్న లింగం గౌడ్ ముస్తాక్ సాకలి బాలస్వామి కొత్త సుగురు కాశన్న సుక్క నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వివాహిత మృతి

**సుల్తానాబాద్, జూన్ 24 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామానికి చెందిన దాసరి రమ (35) వివాహిత చికిత్స పొందుతూ మృతి చెందారు. ఎస్సై శ్రావ ణ్ కుమార్,కుటుంబ సభ్యుల తెలిపిన వివరా ల ప్రకారం పూసల గ్రామానికి చెందిన దాసరి ర మ ను 15 సంవత్సరాల క్రితం గొల్లపల్లి గ్రామాని కి చెందిన దాసరి శ్రీశైలంకు కట్నకానుకలు ఇచ్చి వివాహం జరిపించారు. కొంతకాలం కాపురం సాగిన అనంతరం 5 లక్షల రూపాయలు అదనంగా కట్నం తీసుకురావాలని రమను శారీరకంగా మా నసికంగా హింసించడంతో మనస్థాపం చెంది, తల్లిగారింటికి రాగా పెద్దమనుషుల సమక్షంలో పం చాయతీ నిర్వహించి సర్ది చెప్పారు. ఈ క్రమంలో భర్త శ్రీశైలం,అత్త దాసరి కొమరమ్మ,తోడికోడలు దాసరి లక్ష్మి,రమ ను నాన బూతులు తిడుతూ మరో వ్యక్తితో అక్రమ సంబంధం ఉందంటూ చే తులతో దాడి చేసి నువ్వు బ్రతకడం దండగ అని వేధించారని,దీంతో మనస్థాపానికి గురై,ఆది వారం పురుగులమందు సేవించి ఆత్మహత్య య త్నానికి పాల్పడగా గమనించిన కుటుంబ స భ్యులు హుటాహుటిన సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ తరలించడంతో డాక్టర్ల సూచన మేర కు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి న ట్లు తెలిపారు.చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి కూతురు,కొడుకు ఉన్నారు. తండ్రి ఇచ్చిన ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ సేవలు ఎనలేనివి

**ఐఎంఏ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రాటి, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి**







**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 24 (నినాదం న్యూస్):** తెలంగాణ సైకియాట్రిక్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర బ్రాంచ్, ఇందూర్ న్యూరో సైకియాట్రిక్ ఆస్పత్రి డాక్టర్ విశాల్ డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 26జూన్ అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ గ్రౌండ్ నుండి రాజీవ్ గాంధీ ఆడిటోరియం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా జాతీయ ఇండియన్ సైకియాట్రిక్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రాటి, నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సోమిరెడ్డిలు హాజరై మాట్లాడుతూ మత్తు పదార్థాలు ఆరోగ్యానికి ప్రమాదకరమని దీని నిర్మూలనకై వైద్యశాఖ కృషి ఎనలేనిది అని పేర్కొన్నారు. ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర బ్రాంచ్ చేస్తున్నటువంటి అవగాహన సదస్సులు మత్తు పదార్థాల నిర్మూలన నివారణ, చికిత్సల కొరకై నిర్వహిస్తున్న కార్యక్రమాలు కూడా ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇండియన్ సైకియాట్రిక్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ జార్జి రెడ్డి, డాక్టర్ లోకేష్ రెడ్డి, డాక్టర్ విశాల్ ఆకుల, డాక్టర్ ఫనికాంత్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, ప్రభాకర్, డాక్టర్ నారాయణరావు, డాక్టర్ మినహాస్ నసిరాబాది వీరితోపాటు ప్రముఖ సామాజిక కార్యకర్తలు జీవన్ రావు, జిలకర విజయానంద్, రోటరీ క్లబ్ నిజామాబాద్ ప్రతినిధులు, లయన్స్ క్లబ్ నిజామాబాద్ ప్రతినిధులు, జెసిఐ నిజామాబాద్ ప్రతినిధులు, నవ భారతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు, ఎన్సిసి క్యాడెట్ నలంద హై స్కూల్ విద్యార్థులు, ఎక్సైజ్ డిపార్ట్మెంట్, వారియర్ డిఫెన్స్ అకాడమీ ట్రాఫిక్ పోలీస్ శాఖ , టాక్ వండో అసోసియేషన్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## పార్టీ మారుతున్న ఎమ్మెల్యేలు సన్నాసులు

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**



**కోరుట్ల, జూన్ 24 (నినాదం న్యూస్):** పార్టీ మారుతున్న ఎమ్మెల్యేలు సన్నాసులు అన్ని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో సోమవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ రాజకీయంగా నాకన్నా సీనియర్లు విలువలు తప్పి స్వార్థం కోసం పార్టీలు మారిన వారు నా దృష్టిలో సన్నాసులే అని ఎమ్మెల్యే డాక్టర్స్ సంజయ్ పేర్కొన్నారు.నీట్ పరీక్షల గురించి ఎవరు మాట్లాడటం లేదని, బండి సంజయ్ ఎటు పోయారు మంత్రి పదవి అనుభవిస్తున్నారు. కానీ విద్యార్థులకు జరిగిన అన్యాయం గురించి ఒక మాట మాట్లాడట్లేదు. ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. తెలంగాణలో రాజకీయం చింపిన విస్తరకుల తయారైందని ఆయన దుయ్యబట్టారు. ప్రెస్ పెట్లో ఆయనతో పాటు పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, మాదాపూర్ మాజీ సర్పంచ్ రాజేష్ పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

## ముగిసిన వసతిగృహాల సంక్షేమాధికారుల పరీక్ష




**రామగిరి, జూన్ 23 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వసతిగృహాల సంక్షేమాధికారుల పరీక్ష మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం పకడ్బందీగా ప్రారంభమైంది. రెండు పూటల జరిగిన పరీక్షకు మంథని కేంద్రానికి 150 మందిని కేటాయించారు. ఉదయం, మధ్యాహ్నం 110 మంది హజరు కాగా 40 ముంది గైర్హాజరైనట్టు ప్రిన్సాల్ చెరుకు శ్రీధర్రెడ్డి తెలిపారు. భారీ బందోబస్తు నడుము పరీక్ష ప్రశాంతంగా జరిగింది. విద్యార్థులను మెటల్ డిటెక్టర్ ల సహాయంతో తనిఖీలు నిర్వహించి లోనికి పంపించారు. పరీక్ష జరుగుతున్న తీరును ఫ్లైయింగ్ స్క్వాడ్, గోదావరిఖని అడిషనల్ డిసిపి రాజు, మంథని సిఐ ఎం వెంకటేశ్వర్లు, ఎస్ఐలు ముధుసూదన్, దివ్యలు పర్యవేక్షించారు. ఉదయం ఇరువురు నిర్ణీత సమయానికి రాకపోవడంతో పరీక్ష వ్రాయడానికి అనుమతించలేదు. ఈ నెల 29 వరకు హాస్టల్ సంక్షేమాధికారి పరీక్షలు జరుగుతాయని తెలిపారు.

# ధరణి ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి

- ప్రభుత్వ భూమిని ఎట్టిపరిస్థితుల్లోనూ పట్టా భూమి చేయొద్దు
- హిందూ సక్సెషన్ యాక్ట్‌ను క్షుణ్ణంగా చదవండి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 24 (నినాదం న్యూస్)** ధరణి పెండింగ్ దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తహాశీల్దార్లను ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తహాశీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లతో ధరణి, భూమి మార్కెట్ విలువలు, విద్యుత్ సబ్ స్టేషన్లకు భూసేకరణ సమస్యల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూ రికార్డుల పరిరక్షణ, ధరణి దరఖాస్తుల పరిష్కారంపై తహాశీల్దార్లకు అవగాహన కల్పించారు. హిందూ సక్సెషన్ యాక్టును బాగా చదవాలని, భూరికార్డుల యాక్టులను క్షుణ్ణంగా చదివి ధరణి సమస్యలు పరిష్కరించాలన్నారు.భూ బదలాయింపు ఎన్ని రకాలుగా ఉంటాయి వాటిని ఏవిధంగా నిర్ధారిం చుకోవాలి అనేది పూర్తి అవగాహన ఉండాలి అన్నారు. తహాశీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు.పెండింగ్ మ్యూటేషన్, సక్సెశేషన్, కరెక్షన్ వంటి సమస్యలు ఏ విధంగా పరిష్కరించాలి అనేది అవగాహన కల్పించారు. తహాశీల్దార్లు, ఆర్డీఓ తమ లాగిన్ లో ఉన్న ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రిజిస్ట్రేషన్ లో భూమి మార్కెట్ నిర్ధారిత విలువ చాలా కాలం నుండి ఒకే విధంగా ఉందని, కాలానుగుణంగా మారిన సరాసరి మార్కెట్ విలువ నిర్ధారించి మండలం వారీగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు సి.యం.ఆర్ ధాన్యం అప్పగింత వేగవంతం చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్లను ఆదేశించారు. జిల్లాలో రైస్ మిల్లర్లు తమ మిల్లు సామర్థ్యం మేరకు మిల్లింగ్ చేసి ధాన్యాన్ని ఎఫ్‌సిఐకి అందించడం లేదన్నారు. అందువల్ల తహాశీల్దార్లు తమ పరిధిలోని రైస్ మిల్లు లపై ఒత్తిడి పెంచాలని ఆదేశించారు.సకాలంలో ధాన్యం అప్పగింత జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటుకు తహాశీల్దార్లు భూమి సేకరించి విద్యుత్ శాఖకు కేటాయించే క్రమంలో ఉన్న ఇబ్బందులను త్వరగా పరిష్కరించా లని ఆదేశించారు.కోర్టు కేసులు ఉంటే వాటిని క్షుణ్ణంగా చదివి తదుపరి చర్యలు చేపట్టి త్వరగా భూమి కేటాయించాలన్నారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీఓ పద్మావతి, వనపర్తి సబ్ రిజిస్ట్రార్ రాజేష్, తహాశీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక కేంద్రాలుగా అంగన్వాడీ కేంద్రాలు

**మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి**



**మంథని టౌన్ జూన్ 24 (నినాదం న్యూస్)** ప్రభుత్వం ఇటీవల చేపడుతున్న సంస్కరణల కారణంగా అంగన్వాడి కేంద్రాలకు నూతన శోభ సంతరించుకుంటుందని ఈ విద్యా సంవత్సరం నుండి నూతనంగా అంగన్వాడీ కేంద్రాలలో 3-6 ఏండ్ల వయస్సు ఉన్న వారికి పూర్వ ప్రాథమిక విద్యను అందించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ పెండ్రురమ సురేష్ రెడ్డి తెలిపారు. సోమవారం మంథని పట్టణంలోని సిడిపిఓ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని ఇవ్వాలని ఆటపాటలతో అర్థమయ్యే విధంగా బోధన చేయాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి ఒక్కరూ విధులపై బాధ్యతగా సమయపాలన పాటిస్తూ ప్రణాళికలతో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ ను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండా శంకర్, సిడిపిఓ స్వరూప, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్ నక్క నాగేంద్ర , సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ అనిల్, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# అనుమతి లేని ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలకై డిమాండ్

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ
- జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి
- ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలుపర్చాలి



**చౌటుప్పల్ జూన్ 24(నినాదం న్యూస్ )**యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అనుమతి లేకుండా విచ్చలవిడిగా నడిపిస్తున్న ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సోమవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్ డీవో ) కి వినతి పత్రం సమర్పించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నర్సింహ్మా కురుమ ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ జిల్లాలో విచ్చలవిడిగా పర్మిషన్ లేకుండా స్కూలు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలన్నారు.పర్మిషన్ లేకుండా క్లాసులు నిర్వహిస్తు జిల్లాలోని ప్రవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల రక్తం తాగుతున్నారని అన్నారు. బుక్ ఫీజ్ అని బడి ఫీజు అని బస్సు ఫీజు అని ట్యూషన్ ఫీజ్ అని డొనేషన్ ఫీజ్ అని ప్రైవేట్ విద్యాసంస్థలు దోచుకుంటున్నారు. స్కూల్లో ఎలాంటివి అమ్మొద్దని గైడ్లెన్స్ ఉన్న అవి పెడచెవిన పెట్టి పేదల సొమ్మును దోచుకుంటున్నారని.2005 ఫీజు నియంత్రం చట్టం అమలులో ఉన్న అవన్నీ పట్టించుకోకుండా విద్యార్థుల నుండి నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా యూనిపాం పాఠ్యపుస్తకాలు. స్వాజ్ లు పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్న సంబంధించిన అధికారులు పట్టించుకోకపోవడం చూస్తే ఇది అంతా అధికారులకు తెలిసే వారి కనుసన్నల్లోనే జరుగుతుందనిపిస్తుంది అని అన్నారు.అలాంటి ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గణం నర్సింహ్మా కురుమ ఆర్ డివో ని కోరారు.ప్రభుత్వం ప్రభుత్వ స్కూల్లో మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు తీసుకొచ్చి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు బైకన్ నరేందర్ యాదవ్ నారి బాలరాజు కురుమ అరిగే సైదులు కురుమ గణం శివ కవిడే నర్సింహ్మా సిలివేరు గాలయ్య ఆంజనేయ చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి దరఖాస్తును పరిశీలించాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 24 ( నినాదం న్యూస్) :** ప్రజావాణిలో స్వీకరించే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ లాల్ పవార్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక, బీఎస్ లత తో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నికలు పూర్తయినందున అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 68, డిఆర్డిఓ 7 ,డిపిఓ 6 ఇతర శాఖలకు 27 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి మధుసూదన్ రాజు డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, డీఈవో అశోక్, సిపిఓ కిషన్ ,డిఎస్ఓ మోహన్ బాబు, డిఎంఓ శర్మ, ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# డంప్ యార్డ్ తొలగించి కోతిరాంపూర్ ప్రజలను కాపాడండి

- రాంపూర్‌లోని భూములను కాపాడండి. అక్రమ భూ రిజిస్ట్రేషన్‌లపై చర్యలు తీసుకోండి..
- ప్రజావాణిలో కలెక్టర్‌తో కోతి రాంపూర్ వాసులు



**కరీంనగర్, జూన్ 24(నినాదం న్యూస్):** కరీంనగర్ పట్టణం కోతి రాంపూర్‌లోని బైపాస్ రోడ్లో ఉన్న దంపు యార్డును శాశ్వతంగా తొలగించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు కోతి రాంపూర్ వాసులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈమేరకు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు సమస్యను విన్నవించి, దంపుయార్డుతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని న్యాయం చేసి, కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా నగరపాలక సంస్థలోనీ దాదాపు 60 డివిజన్లకు సంబంధించిన చెత్తను ఇక్కడి ప్రాంతానికితరలిస్తున్నారని, జంతు వ్యర్థాలను, కళేబరాలను విచ్చలవిడిగా ఇక్కడి ప్రాంతంలో పారవేస్తున్నారని తెలిపారు. ప్రధానంగా దంపుయార్డు చుట్టూ విస్తరించి ఉన్న పలు వాడలు, కోతిరాంపూర్ ప్రజానీకం దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పూర్తిగా ఇక్కడి ప్రాంతాలు తీవ్ర దుర్గంధభరితంగామారుతున్నాయన్నారు. దంపు యార్డ్ చెత్త చెదారం, జంతు కళేబరాలు, హాస్పిటల్ వ్యర్థాల వల్ల స్థానిక ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, చెత్తాచెదారాన్ని కాల్చిన పొగ వల్ల ఇక్కడి ప్రజలకు శ్వాస కోస సమస్యలతో పాటు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. . ప్రస్తుతం ఇక్కడి ప్రాంతంలో వేస్తున్న జంతు కళేబరాల వల్ల భరించలేని దుర్వాసన వస్తుందని, జంతు కళేబరాలను విచ్చలవిడిగా వేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు అలాగే రాంపూర్ పరిధిలో విలువైన భూములు కబ్జాకు గురవుతున్నాయని, అధికార బలంతో తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించి, సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారని బిజెపి 9వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ ఫిర్యాదు చేశారు. తొమ్మిదో డివిజన్లో జరుగుతున్న అక్రమ భూ దందాలపై, రిజిస్ట్రేషన్ లపై సమగ్ర విచారణ జరపాలని ఆయన ఫిర్యాదులో కోరారు.

## సంజయ్ పార్టీ మార్పుపై బగ్గుమన్న బిఆర్ఎస్



**కరీంనగర్, జూన్ 24(నినాదం న్యూస్):** మానకొండూర్ మండల కేంద్రంలోని పల్లెమీద చౌరస్తా వద్ద జగిత్యాల బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీ మార్పును వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల మధు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు దండు బోయిన శేఖర్, పిండి సందీప్, బొల్లం శశి, గోపు ఈశ్వర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బీజేవైఎం రాష్ట్ర నాయకులపై దాడి అమానుషం

**బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్**



**కరీంనగర్, జూన్ 25(నినాదం న్యూస్):** నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ భారతీయ జనతా యువమోర్చా కరీంనగర్ జిల్లా శాఖ నగరంలోని తెలంగాణ చౌక్ లో ఆందోళన చేపట్టింది. నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ సర్కార్ అవలంబిస్తున్న వైఖరిని నిర్వహిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పట్ల మొసలి కన్నీరు కార్చిందని, నిరుద్యోగులకు చేయూత నిస్తామని నేడు మొండి చేయి ఇచ్చిందని ఆయన విమర్శించారు. నిరుద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. గత పది ఏళ్లు రాష్ట్రాన్ని ఏలిన బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని, అందుకే ఆ ప్రభుత్వానికి నిరుద్యోగులు తగిన గుణపాఠం చెప్పారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలకు గడిచిన నిరుద్యోగుల ఏ ఒక్క సమస్యలను పరిష్కరించలేదని, నిరుద్యోగులకు ప్రతినెల అందిస్తామన్న భృతి నేటికీ ఇవ్వలేక పోయిందన్నారు. లోగడ రాష్ట్రాన్ని ఏలిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద తేడా ఏమీ లేదన్నారు. నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ప్రధానంగా గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలని, గ్రూప్ 2 గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలని, 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నీ నిర్వహించాలని, జాబ్ క్యాలెండర్ను వెంటనే విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం గల మెత్తిన బీజేవైఎం నాయకులపై రాష్ట్ర ప్రభుత్వం దాడి చేయించడం అమానుషమని, దీన్ని బీజేవైఎం జిల్లా పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి శశి, ఉపాధ్యక్షులు గుండరాపు సంపత్,అజయ్,తోట సాయి, అనిల్, ఇసపెల్లి మహేష్, ముత్పునూరు హరీష్ ,ఎడ్ల ప్రసన్న,శివ రెడ్డి, నాగసముద్రాల ప్రవీణ్, మునిగంటి కుమార్, ఉప్పరాపెల్లి శ్రీనివాస్ , పొన్నాల రాము, కుకట్ల రమేష్,శ్రీమంతుల అక్షయ్, సతీష్,వినయ్,ఎడ్ల సాగర్ ,వెంకటేష్,కిరణ్,సాయిచందు, ప్రవీణ్, అరవింద్,భారత్,నరేష్, శ్రీనివాస్ నాయక్,తణుకు సాయి,వెంకటేష్ ,సందీప్ తదితరులు పాల్గొన్నారు..టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలని, జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అస్తమా అలర్జీ ఉన్నవారు వర్షంలో తడవకూడదు: ప్రముఖ ఛాతి వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్ కామిశెట్టి.**



**జమ్మికుంట, జూన్ 24 (నినాదం న్యూస్):** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న ప్రాణాలకే ప్రమాదం ఉంటుందని కాబట్టి వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి జమ్మికుంట సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కిషోర్ కామిశెట్టి ప్రజలకు పలు సూచనలు చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన తర్వాత వాతావరణంలో మార్పులు వస్తాయని ఈ మార్పుల వల్ల ఎక్కువ శాతం మంది అనారోగ్యానికి గురవుతారని ముఖ్యంగా దోమల ద్వారా డెంగ్యూ మలేరియా ఇలాంటి జబ్బు లే కాకుండా గొంతులో ఛాతిలోఇన్ఫెక్షన్ రావడం లాంటి జబ్బులు వస్తాయన్నారు. ముఖ్యంగా ఈ వర్షాకాలంలో అలర్జీ ఉన్నవారు ఆస్తమా రోగులు వర్షంలో తడవకూడదని చల్లగాలికి బయట తిరగ కూడదని ఆయన సూచించారు. వివిధ ఫ్యాక్టరీ లలో పనిచేసే కార్మికులు ఎవరైనా ఉంటే కచ్చితంగా మాస్కు ధరించాలని లేకపోతే చాతిలో ఇన్ఫెక్షన్ ఎక్కువ ఊపిరి పీల్చుకోవడం ఇబ్బందిగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇలాంటి రోగాలకు దూరంగా ఉండాలంటే పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని క్రమం తప్పకుండా తీసుకోవాలని డాక్టర్ కిషోర్ సూచించారు. గతంలో అస్తమా అలర్జీ తోపాటు వేరే ఏమైనా జబ్బులు ఉన్నవారు ఇప్పుడు వాడుతున్న మందులను వాడుకుంటూ మరొకసారి పరీక్షలు చేయించుకుని ఇప్పుడు వాడుతున్న మందుల డోస్ సరిపోతుందా లేదా అని సరి చూసుకోవాలని ఆయన సూచించారు. ఎవరైనా శ్వాస కోస వ్యాధులతో బాధపడితే సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో సంప్రదించి డాక్టర్ సలహాలు సూచనలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## ఇంటర్ సప్లమెంటరీ ఫలితాల్లో అల్ఫోర్స్ సంచలన విజయం

- బైపిసిలో జె.అంజన 439 మార్కులు
- ఏంఈసిలో టి. అఖిల్, వి.రిషిత, ఎం. శ్రీవల్లికా పటేల్‌కు 494 మార్కులు
- డావి. నరేందర్ రెడ్డి చైర్మెన్ అల్ఫోర్స్ విద్యాసంస్థలు



**కరీంనగర్, జూన్ 24(నినాదం న్యూస్):** సోమవారం ప్రకటించిబడిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత మార్కులతో అఖండ విజయం సాధించారు. బైపిసి విభాగంలో జె. అంజన 440 మార్కులకు గాను 439 మార్కులు సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో స్టెట్ ఫస్ట్ నిలిచింది. ఏంపిసి విభాగంలో 30 మంది విద్యార్థులు 470 మార్కులకు 468 మార్కులతో చారిత్రాత్మక విజయం సాధించారు. ఇంతేకాకుండా 81 మంది విద్యార్థులు 467 మార్కులు 131 మంది విద్యార్థులు 466 మార్కులతో సంచలనం సృష్టించారు. అనేక మంది విద్యార్థులు 465 మార్కులు సాధించడం విశేషం. బైపిసి విభాగంలో స్టేట్ ఫస్ట్ మార్కులు సాధించడంతో పాటు 4 గురు విద్యార్థులు 438 మార్కులు, 14 మంది విద్యార్థులు 437 మార్కులు 34 మంది విద్యార్థులు 436 మార్కులు సాధించారు. ఏంఈసి విభాగంలో టి. అఖిల్, వి. రిషిత యం. శ్రీవల్లికాపటేల్ 500 మార్కులకు 494 మార్కులు సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ స్థానంలో నిలిచారు సిఈసి విభాగంలో బి. గ్రీష్మ సిహెచ్. నిఖిత 500 మార్కులకు గాను 494 మార్కులు సాధించి రాష్ట్రంలో అత్యు త్తమ స్థానంలో నిలిచారు. అన్ని విభాగాలలో అత్యద్భుత ఫలితా లు సాధించడం అల్ఫోర్స్కు మాత్రమే సాధ్యమని ఈ సందర్భంగా తెలియజేయుచున్నాను. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరం తర పర్యవేక్షణ విద్యార్థుల ఆహర్నిశల కృషివలన ఇంతటి ఘన విజయం సాధ్యమైందని తెలియజేయుచున్నాను. ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో అద్భుత మార్కులు సాధించిన మా అల్ఫోర్స్ అణీ ముత్యాలను వారి తల్లిదండ్రులను మన స్ఫూర్తిగా అభినందిస్తూన్నాను ఇంతటి విజయానికి తోడ్పడిన అల్ఫోర్స్ అధ్యాపక అధ్యాపకేతర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గార్డియన్ స్కూల్ సేవలు అభినందనీయం

**విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన ఎంఈఓ పిడుగు శ్రీనివాస్**



**జమ్మికుంట, జూన్ 24 (నినాదం న్యూస్)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియాన్ పాఠశాలలో నిర్వహించిన ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ హాజంయ్యారు.పాఠశాలకు హాజరైన 100 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.కార్యక్రమానికి ఉద్దేశించి మాట్లాడుతూ డబ్బు లేనిది అడుగు తీసి అడుగు వేసే పరిస్థితిలేని నేటిసమాజంలో తక్కువ ఫీజులతో, విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తూ సమాజ సేవ చేస్తున్న గార్డియన్ పాఠశాల యాజమాన్యాన్ని అభినందిం చారు. తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తూ నూతన పోకడలకు హంగులు ఆర్భాటా లకు వెళ్లి అనవసరమైన వృధా ఖర్చులు చేస్తూ ఆర్థికంగా నష్టపోవద్దని ఇటువంటి సేవ దృక్పథంతో నడుస్తున్న సంస్థలలో చేరి మంచి వసతులు పొందాలని తెలి పారు.ఆఫీస్ పరంగా ఎటువంటి సహాయ సహకారాలు ఐనా పాఠశాలకు తన వం తుగా కృషిచేస్తానని తెలిపారు. మొదటి సారిగా పాఠశాలకు విచ్చేసిన మండల విద్యాధికారిని ఫౌం డేషన్ కోఆర్డినేటర్ శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో సాహితి ఫౌం డేషన్ కోఆర్డినేటర్ మహ మ్మద్ అంకూస్, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 24 ,25న క్రీడా పాఠశాలల ఎంపిక

**మండల విద్యాధికారి విడుపు శ్రీనివాస్**



**జమ్మికుంట,జూన్24 (నినాదం న్యూస్)** : ఈనెల24, 25న జమ్మికుంట, ఇల్లందకుంట క్రీడా పాఠశాలల ఎంపిక పోటీలు 2024- 25వ విద్యా సంవత్సరమునకు గాను 4వ తరగతి క్రీడా పాఠశాలలో ప్రవేశం కోసం ఈనెల 25,26 జమ్మి కుంట మండలంలోని విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నతపపాఠశాల బాయ్స్ జమ్మి కుంట పాఠశాల మైదానంలో, ఇల్లందకుంట మండలంలోని విద్యార్థులకు జడ్పీ హెచ్ ఎస్ ఇల్లందకుంట పాఠశాలల్లో మండలఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి కన్వీనర్ విడపు శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక పోటీలకు ఈ క్రింది అర్హతలు ఉండాలని ఆయన తెలిపారు. 4 తరగతి అడ్మిషన్ కోసం మూడవ తరగతి పూర్తయి, నాలుగో తరగతి చదువుతూ ఉండాలన్నారు. 1-9-2015 నుంచి 31-8-2016 మధ్య జన్మించి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఆధార్ కార్డు జిరాక్స్, జనన ధ్రువీకరణ పత్రం స్కూల్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, జనన ధ్రువీకరణ పత్రం గ్రామపంచాయతీ లేదా మున్సిపాలిటీ నుండి తీసుకొని రావాలని చెప్పారు.ఏదేని గుర్తింపు పొందిన పాఠశాలలో అదే తరగతి చదువుతున్న పిల్లలు అర్హులు.. ఎత్తు బరువుతో పాటు30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్, 10 X6మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ నిర్వహించబడునని తెలిపారు. ఇందులో పాల్గొనే విద్యార్థులు తమ యొక్క పేర్లను పట్టణంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల జమ్మికుంట బాయ్స్ నందు నమోదు చేసుకోవాలన్నారు. ఇట్టి ఎంపిక పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుంద న్నారు. మిగతా వివరాల కోసం జమ్మి కుంట మండల పిడి కోకన్వీనర్ శ్రీలత 9705617027 పిడి 8099690998, సంప్రదించాలని ఆయన తెలిపారు.

## అల్‌ఇండియా కాపు ఐక్యవేదిక తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హరిశంకర్



**కరీంనగర్, జూన్ 24(నినాదం న్యూస్):** ఆల్ ఇండియా భారతీయ కాపు ఐక్యవేదిక ఈరోజు కర్ణాటక స్టేట్ బెంగళూరు సిటీలో 4రోజుల నుండి 29 రాష్ట్రాల కాపు సంఘాలు వివిధ పేర్లతో ఉన్న వివిధ హెూదాలో ఉన్న అధ్యక్షులు వివిద రాష్ట్రాల నుండి హాజరై ఈరోజు కుమార కృప అతిథి గృహంలో 4రోజు ముఖ్య సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ఆల్ఇండియా కమిటీని నూతనంగా ఎన్నుకోవడం జరిగినది, ఆల్ ఇండియా భారతీయ కాపు ఐక్యవేదిక నేషనల్ కమిటీ చైర్మన్‌గా కర్ణాటక స్టేట్ నుండి టి వేణుగోపాల్ నాయు దుని గౌరవ అధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ నుండి తులసి రామ్ చంద్ర ప్రభుని తెలంగాణ నుండి ఆల్ ఇండి యా భారతీయ కాపు ఐక్యవేదిక నేషనల్ కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ కొండ దేవయ్య పటేల్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తెలంగాణ నుండి చల్ల హరిశంకర్‌ని తమిళనాడు నుండి గుణశేఖర్ నాయుడుని ఆంధ్రప్రదేశ్ నుండి అమ్మ శ్రీని వాస్ నాయుడుని కర్ణాటక నుండి అరవ రామకృష్ణని అడ్వైజర్ల కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు సెక్రటరీలు ఆర్గనైజింగ్ సెక్రెటరీ లను ఎన్నుకొని వారందరికీ చైర్మన్ నేషనల్ ప్రెసిడెంట చేతుల మీదుగా నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది. మొదటి కార్యవర్గ సమావేశంలో దేశంలో ఉన్న కాపుల ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లు, మంత్రులు,ఎంపీలు, రాజ్యసభ సభ్యులు, లోకసభ సభ్యులు,కేంద్ర మంత్రులను బెంగళూరు వేదిక ద్వారా రెండు మాసాలలో సన్మానించుకొని దేశంలో ఉన్న కాపులం దరినీ ఒక తాటి మీదికి తీసుకువచ్చి కాపులందరూ ఆర్థికంగా రాజకీయంగా బలపడే విధంగా కృషి చేయాలని సమావేశంలో తీర్మానించడం జరిగింది.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

- లక్ష రూపాయల నగదు ఐదు గ్రాముల బంగారం చోరీ
- తాళం వేసి ఊరెళితే ఇంట్లో విలువైన వస్తువులు ఉంచకండి
- జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి



**జమ్మికుంట, జూన్ 24 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో సోమవారం తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగినట్లు పట్టణ సీఐ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణ పరిధిలోని కొత్తపల్లిలో నివాసముంటున్న శ్రీపతి రమేష్ గౌడ్ అనే వ్యక్తి రెండు రోజుల క్రితం తన ఇంటికి తాళం వేసి ఓదెల మండలం గుంపుల గ్రామంలో ఒక శుభకార్యానికి వెళ్లి తిరిగి సోమవారం ఇంటికి వచ్చేసరికి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న లక్ష రూపాయల నగదు ఐదు గ్రాముల బంగారం 20 తులాల వెండినీ గుర్తుతెలి యని వ్యక్తులు ఎత్తుకొని వెళ్ళినట్లు సిఐ తెలిపారు. బాధితుడు రమేష్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. ఎవరైనా ఇంటికి తాళం వేసి వేరే గ్రామాలకు వెళ్ళినప్పుడు ఇంట్లో విలువైన వస్తువులు కానీ పెద్దమొత్తంలో నగదు కానీ ఉంచుకోకుండా ఉండడం మంచిదని అంతేకాకుండా ఎక్కడికైనా వెళ్ళినప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం కానీ ప్రక్కన ఉన్న వారికి సమాచారం ఇచ్చి వెళ్లాలని ఆయన సూచించారు.

## కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు రాజకీయాలు ఆపి అభివృద్ధిపై దృష్టి పెట్టండి

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు**



**జమ్మికుంట, జూన్ 24 (నినాదం న్యూస్):** అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీలకు చెందిన హుజురాబాద్ నియోజక వర్గ నాయకులు గత 20 రోజులుగా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు తప్ప ప్రజా సమస్యలను పట్టించు కోవడంలేదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు దుయ్యబట్టారు. సోమవారం ఆయన మాట్లాడుతూ హుజురా బాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి అయినా పొన్నం ప్రభాకర్‌పై రామగుండం నుండి తరలిస్తున్న ఫ్లైయాష్ లో లక్షలాది రూపాయలు తీసుకున్నాడని గత 20 రోజులుగా ఆరోపణ చేసినప్పటికీ నేటి వరకు పొన్నం ప్రభాకర్ స్పందించకపో వడం అనుమానాలకు తావిస్తుందని సంపత్ రావు అన్నారు. పొన్నం ప్రభాకర్‌కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు కౌశిక్ రెడ్డి అసత్యపు ఆరోపణల తో చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని, ఆధారాలు ఉంటే చూపించాలని డిమాండ్ చేసినప్పటికీ కౌశిక్ రెడ్డి చూపిస్త లేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారని, అలాంటప్పుడు కౌశిక్ రెడ్డి వద్ద ఆధారాలు ఉంటే చూపించకపోవడం కరెక్ట్ కాదని అన్నారు. కౌశిక్ రెడ్డి వద్ద ఆధారాలు ఉంటే వెంటనే బహిర్గతం చేయాలని సంపత్ రావు డిమాండ్ చేశారు. రెండు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. వెంటనే ఫ్లైయాష్ తరలింపులో వున్న వాస్తవ విషయాలు ప్రజలకు తెలియాలన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు రాజకీయాలు మాని ప్రజా సమస్యలను పట్టించు కోవాలని సంపత్ రావు సూచించారు. లేనట్లయితే రాబోయే రోజుల్లో రెండు పార్టీలకు హుజురాబాద్ ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని సంపత్ రావు ఒక పత్రిక ప్రకటన హెచ్చరించారు.

## విద్యను వ్యాపారం చేస్తున్న ప్రభుత్వం

- విద్యాశాఖ మంత్రి లేని రాష్ట్రం తెలంగాణ
- పేదలను విద్యకు దూరం చేయొద్దు
- బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్



**జమ్మికుంట, జూన్ 24(నినాదం న్యూస్) :** గత ప్రభుత్వం చేసిన పొరపాటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు చేస్తుందని విద్యను వ్యాపారం చేయడం సరికాదని కరీంనగర్ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యను వ్యాపారం చేస్తూ పేద ప్రజలకు విద్య అందుబాటులో లేకుండా చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచినప్పటికీ విద్యాశాఖ మంత్రి లేకపోవడం రాష్ట్ర విద్యా వ్యవస్థ కుంటు పడుతుందని ఆయన అన్నారు. జమ్మికుంట మండలంలోని ప్రతి ప్రైవేటు పాఠశాలను అధికారులు తనిఖీ చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ ఒక్క అధికారి కూడా తనిఖీలు నిర్వహించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు స్కూళ్లలో ఫీజు నియంత్రణ చట్టం లేకపోవడం సిగ్గుచేటని కొంతమంది సిపిఎస్ సిలబస్ పేరుతో దోపిడీ చేస్తున్నారని దీనిపై అధికారులు వెంటనే స్పందించాలని ఆయన అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న అక్రమ ఫీజు బస్సులపై సెంట్రల్ సిలబస్ పేరుతో పిజ్జా దోపిడీ అనేక అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విధానాలు మార్పు రావాలని మండలంలోని ప్రభుత్వ పాఠశాలల వసతులను తనిఖీలు చేయాలని కొన్ని పాఠశాలల్లో కనీసం ఫైర్ సేఫ్టీ లేకపోవడం భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం జరిగితే కనీసం ఫైర్ ఇంజన్ పోయే పరిస్థితి కూడా లేదని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు.కొన్నిపాఠశాలల్లో కనీసం క్రీడా మైదానాలు కూడా లేవని పిల్లలకు ఆట పాటలతోపాటు విద్యను నేర్పించాల్సిన పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. ముక్కు పిండి ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు పిల్లలకు కావాల్సిన కనీస సదుపాయాలను వారికి ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలలపై తనిఖీలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి దొంతుల రాజకుమార్ బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి కైలాసకోటి గణేష్ నాయకులు దేవులపల్లి నవీన్ తదితరులు ఉన్నారు.

## సంజయ్ కుమార్ దిష్టిబొమ్మ దహనం



**మల్యాల ,జూన్ 24 (నినాదం న్యూస్)** టిఆర్ఎస్ పార్టీ టికెట్ మీద ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల ఆగ్రహించిన టిఆర్ఎస్ శ్రేణులు మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద సోమవారం సంజయ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన గాలికి వదిలేసి ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకోవడమే ఎజెండాగా పెట్టుకొని రాజకీయం చేస్తున్నాడని . బిఆర్ఎస్ పార్టీ గుర్తు మీద గెలిచిన ఎమ్మెల్యేలు పార్టీతో పాటు తమ పదవులకు రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బోయిన్పల్లి మధుసూదన్ రావు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు అజారుద్దీన్ మాజీ సర్పంచులు బద్దం తిరుపతిరెడ్డి, కొండగట్టు మాజీ డైరెక్టర్ లు పోచమల్ల ప్రవీణ్, కొంక నరసయ్య, మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అల్లూరి అనిల్ రెడ్డి, డిష్ మల్లేశం, గడ్డం రాజేశం, సంఘ సత్యనారాయణ, కోరుట్ల రవి, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం... జబ్బులతో... జాగ్రత్త..!?

- వర్షాకాలంలో నీటి వనరులు కలుషితం కాకుండా నివారణ చర్యలు
- వైద్య ఆరోగ్య, పారిశుద్ధ్య శాఖల అప్రమత్తత
- వ్యక్తులు, ఇల్లు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహనా చర్యలు
- సీజనల్(దీర్ఘకాలిక) వ్యాధుల నుండి ప్రజలను పరిరక్షించాలి



*మొన్నటి దాకా ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి చేసి ఉడికించిన వేసవి కాలాన్ని తరిమేస్తూ చల్లటి చిరుజల్లులతో పలకరించే వానాకాలం ఉరుములు, మెరుపులతో వస్తుంటే! ఎవరికి మాత్రం ఆనందంగా ఉండదు. అయితే మనకే కాదు ఇది జబ్బులకూ ఆహ్లాదకరమైన కాలమే. కానీ ఈ కాలంలో డెంగ్యూ, న్యుమోనియా, మలేరియా, వాంతులు, విరోచనాలు, కామెర్లు వంటి ఎన్నో జబ్బులు విజృంభిస్తుంటాయి.*

మొన్నటి దాకా ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి చేసి ఉడికించిన వేసవి కాలాన్ని తరిమేస్తూ చల్లటి చిరుజల్లులతో పలకరించే వానాకాలం ఉరుములు, మెరుపులతో వస్తుంటే! ఎవరికి మాత్రం ఆనందంగా ఉండదు. అయితే మనకే కాదు ఇది జబ్బులకూ ఆహ్లాదకరమైన కాలమే. కానీ ఈ కాలంలో డెంగ్యూ, న్యుమోనియా, మలేరియా, వాంతులు, విరోచనాలు, కామెర్లు వంటి ఎన్నో జబ్బులు విజృంభిస్తుంటాయి. చాలా వరకు ఇవి మామూలుగా తగ్గిపోయే సీజనల్ వ్యాధులే. అయినా కొందరికి ప్రమాదకరంగానూ మారొచ్చు. మధుమేహం, అధిక రక్తపోటు వంటి జబ్బులతో బాధపడే వారికి, వృద్ధులకు, పిల్లలకు, గర్భిణులకు కొన్నిసార్లు ప్రాణాంతకంగానూ పరిణమించవచ్చు. కాబట్టి వానాకాలంలో దోమలు విజృంభన, బెడద నుంచి బయట పడటానికి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత చాలా అవసరం. కనీస జాగ్రత్తలు తప్పనిసరి అవసరం. వ్యాధుల బారిన పడ్డాక భాదపడే కంటే సత్వరం స్పందిస్తే తీవ్రం కాకుండా చూసుకోవచ్చు. మిగతా కాలాలతో పోలిస్తే వర్షాకాలంలో రెండు రెట్లు ఎక్కువగా జబ్బుల బారిన పడుతుంటారు జనం. వయసుతో నిమిత్తం లేకుండా పిల్లల దగ్గర నుంచి వృద్ధుల వరకు ఎంతోమంది ఆస్పత్రుల్లో చేరటం చూస్తుంటాం. ఈ కాలంలో వాతావరణం మారటమే కాదు కలుషితమయ్యే నీరు, ముసురుకొచ్చే దోమల దండుతో వచ్చే జబ్బులు చాలా ఎక్కువ. అంతేనా! అప్పటికే ఉన్న కొన్ని జబ్బులు తీవ్రం కావచ్చు. ఎందుకంటే వర్షాకాలంలో వాతావరణం మారటం శ్వాసకోశ వ్యవస్థ మీద తీవ్ర ప్రభావం చూపుతుంది. శ్వాస మార్గాలు సంకోచించడం వల్ల అలర్జీలు, ఆస్తమా, సైనసైటిస్, సీవోపీడీ వంటి సమస్యలు ఉధృతం అవుతాయి. అలాంటి సమస్యలతో బాధపడే వారు ముందే డాక్టర్ ను సంప్రదించి మందులు మోతాదులను సరిచేసుకోవాలి. మరో ముఖ్య విషయం ఆస్తమా, సైనసైటిస్ వంటి సమస్యలు ఉధృతమై చాలా మందికి జలుబు వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు రావటం జరుగుతుంది. ఈ ఇన్ఫెక్షన్లను నిర్లక్ష్యం చేస్తే, సరైన చికిత్స తీసుకోకపోతే తీవ్రమయ్యే ప్రమాదం ఉందని గమనించాలి. కాబట్టి ఈ వానాకాలంలో అకాల వర్షాలతో బయటికి వెళ్లి తడిసి రావడం మూలంగా, రోజుల తరబడి విరామం లేకుండా వర్షాలు కురుస్తుండడంతో వరద నీటి ద్వారా నీటి వనరులు కలుషితమౌతాయి. డ్రైనేజీ వ్యవస్థ స్తంభించడంతో మురుగు నీటిలో దోమలు పెరుగుతాయి. తాగునీరు కలుషితమవుతుంది. వర్షాకాలం ప్రవేశిస్తున్న తరుణంలో ఇలాంటి పరిణామాలు పరిపాటే?. అయినా ప్రభుత్వాలు, స్థానిక, పురపాలక, నగర(మహా)నగరపాలక సంస్థలు డ్రైనేజీ వ్యవస్థల్లో పూడికతీత(బ్లాకు)లు లేకుండా చేస్తూ, వర్షపు నీటి వరద సాఫీగా వెళ్లేలా(మురుగునీరు నిల్వకుండా) చూడవలసిన అవసరం ఉంది. తాగునీరు కలుషితం కాకుండా చూడవలసిన బాధ్యత ఆయా సంస్థలపై ఉంది. ముఖ్యంగా ప్రభుత్వాలు, వైద్య ఆరోగ్య, పారిశుద్ధ్య శాఖలు దోమల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాల్సి ఉంది. అలాగే మరోవైపు ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖలను అప్రమత్త పర్చాల్సి ఉంది. ఎందుకంటే ఆ కలుషితమైన నీరు తాగడం, దోమల విజృంభించిన వాతావరణ పరిస్థితుల మూలంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఒక్కొక్కసారి గూడాలకు గూడాలే డెంగ్యూ ఫీవర్, గ్రామాలకు గ్రామాలే వ్యాధులతో మంచం పట్టిన రోజులు చాలా ఉన్నాయి. ఇవి జిల్లా కేంద్రాలకు దూరంగా ఉండటంతో నాణ్యమైన వైద్య సేవలు సత్వరమే అందించడం కష్టం. ముందస్తు జాగ్రత్త చర్యలే తక్షణ రక్షణ. గత అనుభవాల దృష్ట్యా చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదని గమనించండి.

ప్రపంచవ్యాప్తంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు 85 దేశాలను పీడిస్తూ ఉన్నాయి. ఏటా 70 కోట్ల మంది వీటి బారిన పడుతున్నారు. అందులో 7.25 లక్షల మంది చనిపోతున్నారు. భారత దేశంలో దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ ,గున్యా, జికా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. మన దేశంలో ఏటా నాలుగు కోట్ల మంది దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల బారిన పడుతున్నారు. 4 లక్షల మంది ప్రాణాలు కోల్పోతూ ఉన్నారని అంచనా. ఇది వానాకాలం కావడంతో వర్షాలు మొదలు కాగానే దోమల తాకిడి పెరుగుతుంది. వీటి బెడదను వదిలించేందుకు రకరకాల ప్రయత్నాలు ప్రభుత్వాలు చేస్తుంటాయి. ఈ క్రమంలో భారత్ కు చెందిన ఒక అంకుర సంస్థ వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చింది. నీటిలో దాగున్న దోమల లార్వాలను పసిగట్టేందుకు అధునాతన గూఢచర్య, నిఘా ఉపగ్రహ పరిజ్ఞానాన్ని ఉపయోగించింది. ఈ జీవులకు చౌకలో సమర్థంగా చెక్కు పెట్టడానికి ఇది ఉపయోగపడుతుందని, నిఘా ఉపగ్రహ పరిజ్ఞానంతో దోమలను లార్వా దశలోనే గుర్తించి మట్టు పెట్టడానికి ఇది ఉపయోగ పడుతుందని చెపుతున్నారు. ఎక్కడెక్కడ నిలిచి ఉండే నీటిలో దోమలు గుడ్లు పెట్టి వాటి సంతతిని పెంచి మానవుల్లోకి అనేక వ్యాధులను వ్యాప్తి చేస్తాయో, ఆ ప్రదేశాలను కాలువలు, చెరువులు, ట్యాంక్ లు మురుగు నీటి ప్రాంతాలను గుర్తించి కీటక నాశనాలను ప్రయోగిస్తే లార్వా దశలోనే దోమల వ్యాప్తి అరికట్టవచ్చు అంటున్నారు. ఇలా కోల్కతా కి చెందిన శశిధర్ రాడార్ అనే అంకుర సంస్థ యొక్క అధునాతన హైపర్ స్పెక్ట్రల్ ఇమేజింగ్ టెక్నాలజీ ఉపయోగ పడుతుందని అంటున్నారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ మాజీ డైరెక్టర్ తపన్ మిశ్రా దీనిని స్థాపించారు. ఆయనకు భారత నిఘా ఉపగ్రహ పితామహుడుగా పేరుంది. దోమల లార్వాలు నిర్దిష్టంగా ఎక్కువగా ఉన్న ప్రదేశాలను గుర్తించి విస్తరణకు విరుగుడు చేయవచ్చు. తద్వారా మలేరియా, డెంగ్యూ మరణాలను తగ్గించుకోవచ్చు. దీనివల్ల బోలెడు ప్రయోజనాలు ఉన్నాయి. మరోవైపు ప్రస్తుతం దోమల నివారణకు మందులను విచక్షణా రహితంగా ఎక్కడపడితే అక్కడ పిచికారి చేస్తున్నారు. ఫలితంగా సంబంధిత నీటి వనరులు విషతుల్యమవుతున్నాయి. అందులోని జల చరాలు, పర్యావరణ వ్యవస్థలకు ఈ విధానం హానికరంగా మారింది. ఈ పోకడలకు చెక్ పెట్టడానికి తాజా పరిశోధన తోడ్పడుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ప్రభుత్వాలు ఇలా అధునాతనంగా కనిపెట్టిన అంకుర సంస్థల పరిశోధనా విధానాలను సద్వినియోగపరచుకొని నిఘా ఉపగ్రహ పరిజ్ఞానంతో దోమలను వేటాడుతూ లార్వా దశలోనే మట్టు పెట్టగలిగితే మనం అనేక జబ్బులకు కారణమైన దోమలను నిర్మూలించుకొని సీజనల్ జబ్బులు మరియు తీవ్రమైన జబ్బులకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోగలం.ఇది ఈ రాత్రికి రాత్రే జరిగే పని కాకపోయినప్పటికీ వర్షాకాలం ముంచుకొస్తున్న వేళ తగు జాగ్రత్తలతో అటు వైద్య ఆరోగ్య, పారిశుద్ధ్య శాఖలను ఇటు ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, పట్టణ, నగర, మహానగర, పంచాయతీలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి మురుగు నీరు నిల్వలేని, దోమల జాడే లేని సమాజాన్ని ఏర్పరచుటకు చిత్త శుద్ధితో వ్యక్తి, కుటుంబం, సమాజం చైతన్యవంతులై అవగాహనతో వ్యవహరిస్తేనే సీజనల్(దీర్ఘకాలిక)వ్యాధులకు దూరం ఉండే అవకాశం మెండుగా ఉంది. ఆ వైపుగా సమాజం, పాలకులు ఉమ్మడిగా ప్రయత్నించాల్సి ఉంది..

మేకిరి దామోదర్, సామాజిక విశ్లేషకులు, ఫోన్:9573666650.





## అవని

## అంగారక సంకట హర చతుర్థి

కృష్ణ పక్ష చతుర్థిని సంకష్ట హర చతుర్థి అంటారు. సంకట హర చతుర్థి మంగళవారం నాడు వస్తే అంగారక సంకష్ట చతుర్థి అంటారు. వినాయకుని ఆరాధకులు సంకట వినాయక వ్రతం అనేది అత్యంత ప్రాముఖ్యమైన వ్రతంగా భావిస్తారు. ఆ రోజు అంతా ఉపవాసం వుండి సంకట గణేష పూజ సాయంకాలం జరిపి, చంద్రదర్శనం అయినాక వారి ఉపవాసంకు ముగింపు పలికి ఏదన్నా తింటారు. సంకట చతుర్థి ప్రాముఖ్యత భవిష్య పురాణంలోనూ నరసింహ పురాణంలోనూ చెప్పబడింది. సంకట చతుర్థి మహత్యం శ్రీ కృష్ణుడు యుధిష్టరునికి వివరించాడు. సంకట అంటే కష్టములు, ఇబ్బందులు, సమస్యలను హర అంటే హరించేది అని అర్థం. ఋగ్వేదంలో గణపతి వేదాలు, జ్ఞానములకు, కర్మిష్టులకు, సర్వవ్యాపక భక్తుల ప్రభువని సర్వగణాలకు అధిదేవతని, సర్వా హ్లాదకరుడని, సర్వులకు జ్యేష్టుడని, అధినాయ కుడని, ఉత్తమ కీర్తి సంపన్నుడని కీర్తించబడ్డాడు. గణపత్యథర్వ శీర్షోపనిషత్తులో గణపతి సర్వవ్యాప్తమైన పరబ్రహ్మ స్వరూపమని సృష్టి స్థితి లయములకు కారకుడని, సర్వ కార్యములకు సృష్టికి కర్త హర్త అని ఆనందమ యుడని చిమ్మయుడని, లంబోదరుదని, శూర్పకర్ణుడు రక్తంగుడిగా అభివర్ణించారు. అటువంటి గణపతి సంకటాలను దూరం చేసేవాడని సంకట హరుడుగా పూజించడం అనాదిగా వస్తున్నదే. సంకటహరుని పూజించడానికి కృష్ణ పక్ష చతుర్థి ప్రసిద్ధి. సంకట హర చతుర్థి గురించి శ్రీకృష్ణుడు, ధర్మ రాజుకు వివరించినట్లు పురాణ కథనం. భవిష్య, నరసింహ పురాణాల ప్రకారం, ఒక సారి ఇంద్రుడు, గణేశ ఉపాసకుడైన భృషుండి అనే మహాముని ఆశ్రమం నుండి, విమానంపై ఇంద్ర లోకానికి తిరిగి వెళుతూ, శూరసేన మహారాజు రాజ్యం మీదుగా వెళ్ళే సమయాన మహా పాపాత్ముడొకడు, విమానాన్ని చూసినంతనే విమానం నేలపై దిగి పోతుంది. తేజో విరాజితమైన విమానాన్ని శూరసేనుడు చూడబోయి, ఇంద్రుడిదని తెలుసుకుని, ఆగి పోవడానికి కారణమడిగి ఇంద్రుని ద్వారా విని, మళ్ళీ లేచే ఉపాయం ఏదని అడుగుతాడు. ఆనాడు బహుళ పంచమి ఐనందున, గత దినం చతుర్థినాడు ఉపవసించిన భక్తులు ఉపవాస ఫలాన్ని దారబోస్తేనే, విమానం మళ్ళీ లేవగలదని ఇంద్రుడు వివరిస్తాడు. అదే సమయంలో ఆమె శరీరం నుండి వీచిన పెనుగాలి ఇంద్రుని విమానాన్ని స్పృశించిన వెంటనే అది పైకి లేస్తుంది. సంకట హర చతుర్థి ప్రత్యేకత మోక్షం సిద్ధించి, సప్త జన్మలు అవసరం లేకనే శాశ్వత గణేశ ప్రాప్తి కలుగనున్నట్లు పురాణాలు వివరిస్తున్నాయి. తలపెట్టిన పనులకు విఘ్నాలు కలుగుతూ అశాంతి, మానసిక, శారీరిక రుగ్మతలు, రుణ బాధలు, అనేక కష్టాలు కలుగుతున్నప్పుడు దుష్టగ్రహ పీడన నివారణ కొరకై ప్రతి నెలా సంకష్టహర చవితి నాడు యథాశక్తి విఘ్నేశ్వరుని పూజలు జరపడం సంప్రదాయం. కృష్ణపక్ష చవితి తిథి మంగళవారంతో కూడి వస్తే అంగారక చతుర్థి అంటారు. సంకట హర చతుర్థి నాడు కలశ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, మహా గణపతి అథర్వ శీర్ష పూజలు, అభిషేకం, అష్టోత్తర అర్చనలు, నివేదన, హారతి, మంత్రపుష్పం, నీరాజన, తీర్థ ప్రసాద వితరణాది సాంప్రదాయక క్రతువులను నిర్వహించడం, భక్తుల గోత్రనామాదులతో ప్రత్యేక అర్చనలు, గణపతి ఉపనిషత్ యుక్త అభిషేకాదులను నిర్వహించు కోవడం, భక్తులు తమ స్వగృహాలలోనూ గణపతి పూజ లొనరించి రాత్రి చంద్ర దర్శనానంతరం అరగించడం సనాతన సంప్రదాయం.


## నినాదం మార్కెట్

### త్వరలో హ్యుండాయ్ నుంచి డ్యుయల్ సిలిండర్ సీఎన్జీ కారు.. !




ఒకవైపు పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశ్నానంటే రీతిలో దూసుకెళ్తున్నాయి. మరోవైపు పర్యావరణం దెబ్బ తింటున్నది. దీనికి ఆల్టర్నేటివ్‌గా సీఎన్జీ లేదా ఈవీ కార్ల తయారీ వైపు మళ్లుతున్నాయి ప్రధాన కార్ల తయారీ సంస్థలు. తొలుత టాటా మోటార్స్ తాజాగా ఆ బాటలోనే ప్రయాణిస్తోంది దక్షిణ కొరియా ఆటోమొబైల్ మేజర్ హ్యుండాయ్ అనుబంధ హ్యుండాయ్ మోటార్ ఇండియా దేశీయ కార్ల మార్కెట్‌లో తన వాటా పెంచుకునేందుకు హ్యుండాయ్ తన సీఎన్జీ పవర్డ్ కార్లలో డ్యుయల్ సిలిండర్ టెక్నాలజీని తీసుకొస్తోంది. ఈ డ్యుయల్ సిలిండర్ టెక్నాలజీ కార్లు వెలుగులోకి వస్తే కస్టమర్లకు ఫ్యుయల్ ఖర్చు తగ్గడంతోపాటు బూట్ స్పేస్ కూడా పెరుగుతుంది. పొడవైన సింగిల్ సిలిండర్ కమర్షియల్ కార్లతో పోలిస్తే రెండు స్మాల్ సీఎన్జీ సిలిండర్ కార్లు సొంతం చేసుకోవచ్చు. హ్యుండాయ్ తన డ్యుయల్ సిలిండర్ సీఎన్జీ టెక్నాలజీ కార్లకు హ్యు-సీఎన్జీ, హ్యూ-సీఎన్జీ డ్యూ అనే పేర్లు పెట్టినట్లు తెలుస్తోంది. అధికారికంగా వీటి పేర్లు వెల్లడి కావాల్సి ఉంది. ఏడాది క్రితం టాటా మోటార్స్ కూడా తన టాప్ మోడల్ కార్లు ఆల్ట్రోజ్ , టియాగో , పంచ్, టైగోర్ మోడల్ కార్లలో ప్రయోగాత్మకంగా డ్యుయల్ సీఎన్జీ సిలిండర్ టెక్నాలజీని ప్రవేశ పెట్టింది. కానీ హ్యుండాయ్ కేవలం మూడు మోడల్ కార్లలో మాత్రమే ఫ్యాక్టరీ ఫిట్ సీఎన్జీ కిట్ ఆఫర్ చేసింది. టెక్నాలజీ ఫీచర్లు గల ఎక్స్‌టర్, ఔరా లతోపాటు హాట్ సెల్లింగ్ మోడల్ గ్రాండ్ ఐ10 నియోస్ లో ఈ కిట్లు అందిస్తోంది. భారత్ మార్కెట్లోని సీఎన్జీ కార్లలో అత్యంత చౌక కారుగా హ్యుండాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ నిలుస్తోంది. గ్రాండ్ ఐ10 నియోస్ సీఎన్జీ వేరియంట్ ధర రూ.7.68 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. ఇక ఔరా సీఎన్జీ రూ.8.31 లక్షల నుంచి రూ.9.05 లక్షల (ఎక్స్ షోరూమ్), ఎక్స్‌టర్ సీఎన్జీ వేరియంట్ రూ.8.43 లక్షల నుంచి రూ.9.16 లక్షల (ఎక్స్ షోరూమ్) మధ్య పలుకుతుంది.

## ఐఫోన్15పై భారీ డిస్కౌంట్..



ఆపిల్ ఐ-ఫోన్ అంటే ఎవరికైనా ఇష్టమే. గత సెప్టెంబర్‌లో ఆపిల్ ఆవిష్కరించిన ఐఫోన్ 15 మీద భారీ డిస్కౌంట్ అందిస్తోంది. వచ్చే సెప్టెంబర్‌లో కొత్త ఫీచర్లతో ఐ-ఫోన్ 16 మార్కెట్లోకి వస్తున్నా.. రెండు నెలల ముందు ఐ-ఫోన్ 15 ను తక్కువ ధరపై కొనుక్కోవడం ఎందుకన్న ఆలోచన రావచ్చు. ఇప్పుడు స్మార్ట్ ఫోన్లన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) బేస్డ్‌గానే వస్తున్నాయి. ఆపిల్ సైతం సెలెక్టెడ్ ఐ-ఫోన్లలో ఏఐ ఫీచర్ అప్‌డేట్ చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించింది కూడా. ఐఫోన్ 15 ప్రో, ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్ ఫోన్లలోనూ ఏఐ ఫీచర్ ఉంటుందని భావిస్తున్నారు. ఐఫోన్ 15తో పోలిస్తే ఐఫోన్ 16 ధర ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో విజయ్ సేల్స్, అమెజాన్, క్రోమాలో ఆపిల్ తన ఐ-ఫోన్ 15పై భారీ డిస్కౌంట్ రూ.8,610 ప్రకటించింది. అంటే రూ.71,290లకే సొంతం చేసుకోవచ్చు. ఇక సెలెక్టెడ్ బ్యాంకు కార్డులపై కొనుగోలు చేస్తే మరో రూ.6000 డిస్కౌంట్ లభిస్తుంది. గతేడాది ఐ-ఫోన్ 15 ఆవిష్కరించినప్పుడు ప్రకటించిన ధర రూ.79 వేలు కావడం గమనార్హం.

## బీబీపీఎస్ ఎనేబుల్ చేసుకుంటేనే స్మూత్‌గా క్రెడిట్ కార్డు బిల్లు పేమెంట్స్ ?!




గతంతో పోలిస్తే ఇప్పుడు ప్రతి ఒక్కరూ క్రెడిట్ కార్డు వాడుతున్నారు. క్రెడిట్ కార్డు కల వారు ప్రతి నెలా 'క్రెడిట్ బిల్లు' పే చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు అన్ని రకాల పేమెంట్స్ డిజిటల్‌గా సాగుతున్న నేపథ్యంలో అందరూ ఫోన్‌పే వంటి థర్డ్ పార్టీ యాప్స్ వినియోగిస్తున్నారు. యూపీఐ ఆధారిత మొబైల్ యాప్స్ ద్వారా అన్ని రకాల పేమెంట్స్ జరుగుతుండటంతో చాలా మంది వీటినే వాడుతుంటారు. ఇక నుంచి క్రెడిట్ కార్డు బిల్లులు చెల్లించడానికి ఆర్బీఐ కొత్త నిబంధన తీసుకొచ్చింది. భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్ (బీబీపీఎస్) ద్వారా క్రెడిట్ కార్డు బిల్లులు చెల్లించాలని ఆర్బీఐ తీసుకొచ్చిన కొత్త నిబంధన జూలై ఒకటో తేదీ నుంచి అమల్లోకి రానున్నది. క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపుల్లో సెక్యూరిటీ, ఎఫిషియెన్సీ కోసం ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది. దీంతో బ్యాంకులన్నీ భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్ ఎనేబుల్ చేసుకోవాలి. దేశంలో క్రెడిట్ కార్డులు జారీ చేసిన 34 బ్యాంకుల్లో భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్బీఐ), బ్యాంక్ ఆఫ్ బరోడా (బీవోబీ), కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్ సహా ఎనిమిది బ్యాంకులే 'బీబీపీఎస్' సిస్టమ్ యాక్టివేట్ చేసుకున్నాయి. అయితే, దేశీయంగా అత్యధికంగా క్రెడిట్ కార్డులు జారీ చేసిన హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి బ్యాంకులు మాత్రం ఈ 'బీబీపీఎస్'ను యాక్టివేట్ చేసుకోలేదు. అధికారిక గణాంకాల ప్రకారం ఈ బ్యాంకులే ఐదు కోట్లకు పైగా క్రెడిట్ కార్డులు జారీ చేశాయి. ఫోన్‌పే, క్రెడ్ వంటి సంస్థలు బీబీపీఎస్‌లో సభ్యులైనా.. సంబంధిత బ్యాంకులు బీబీపీఎస్'ను యాక్టివేట్ చేసుకోకపోవడం వల్ల ఈ బ్యాంకుల క్రెడిట్ కార్డుల బిల్లులను ఫోన్‌పే, క్రెడ్ వంటి సంస్థలు ప్రాసెస్ చేయలేవు. దీనివల్ల మొబైల్ యాప్స్ ద్వారా కార్డు బిల్లు పేమెంట్ జరుగదు. కానీ సంబంధిత బ్యాంకు వెబ్ సైట్, యాప్ ద్వారా పేమెంట్స్ చేయడానికి ఇబ్బందుల్లేవు. ఈ పరిస్థితుల్లో బీబీపీఎస్ సిస్టమ్ ఏనేబుల్ చేసుకునేందుకు కనీసం 90 రోజుల గడువు పెంచాలని బ్యాంకులు ఆర్బీఐని కోరుతున్నాయి.


### భారత్ మార్కెట్లోకి మారుతి ఫ్రాంక్స్ వెలోసిటీ ఎడిషన్..

## రూ.7.29 లక్షల నుంచి షురూ..!




దేశంలోకెల్లా అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి తన ఫ్రాంక్స్ న్యూ ట్రిమ్ కారు 'మారుతి సుజుకి ఫ్రాంక్స్ వెలోసిటీ ఎడిషన్' ను ఆవిష్కరించింది. స్టాండర్డ్ ఫ్రాంక్స్ కారుతో పోలిస్తే కొన్ని అప్ డేట్స్ తో వస్తోంది ఫ్రాంక్స్ వెలోసిటీ ఎడిషన్. ఈ కారు ధర రూ.7.29 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. మారుతి సుజుకి వెలోసిటీ ఎడిషన్ .. సిగ్మా, డెల్టా, డెల్టాం, డెల్టా ం (ఓ), డెల్టా ం టర్బో, జెటా, ఆల్ఫా వేరియంట్లలో వస్తోంది. సిగ్మా వేరియంట్ ఫ్రంట్ బంపర్‌పై బ్లాక్ రెడ్ గార్నిష్, రేడియేటర్ గ్రిల్లె, హెడ్ ల్యాంప్స్, వీల్ ఆర్చెస్ ఉంటాయి. డెల్టా, డెల్టా ం, డెల్టాం (ఓ) వేరియంట్లు రెడ్ కలర్డ్ సైడ్ బాడీ, రేర్ బంపర్ ట్రిమ్స్, రేర్ స్పాయిలర్ ఎక్స్‌టెన్షన్, రెడ్ ఓఆర్వీఎం కవర్స్, డోర్ విజర్స్, ఇల్యూమినేటెడ్ డోర్ సిల్స్, రెడ్ డిజైనర్ మ్యాట్స్ తదితర ఫీచర్లు ఉంటాయి. డెల్టా ం టర్బో వేరియంట్ కారు బ్లాక్ సీట్ కవర్స్, కార్బన్ ఫినిష్ ఇంటీరియర్ స్టైలింగ్ కిట్, జెటా అండ్ ఆల్ఫా వేరియంట్లు బోర్డాక్స్ ఫినిష్ సీట్ కవర్స్‌తో వస్తున్నాయి. మారుతి సుజుకి ఫ్రాంక్స్ వెలోసిటీ ఎడిషన్ కారు పెట్రోల్, పెట్రోల్ –సీఎన్జీ పవర్ ట్రైన్ ఆప్షన్లలో లభిస్తుంది. పెట్రోల్ వేరియంట్ ఫ్రాంక్స్ వెలోసిటీ ఎడిషన్ రెండు వేర్వేరు ఇంజిన్ చాయిస్‌లతో వస్తుంది. అందులో 1.0 లీటర్ల టర్బో చార్జ్ ఇంజిన్, 1.2 లీటర్ల నేచురల్లీ ఆస్పిరేటెడ్ యూనిట్ కలిగి ఉంటాయి. ఫ్యాక్టరీ ఫిటెడ్ సీఎన్జీ కిట్ తోపాటు 1.2 లీటర్ల నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ వస్తుంది.

### నష్టాల నుంచి స్వల్ప లాభాలతో మార్కెట్ల ముగింపు.. !



అంతర్జాతీయ బలహీన పరిస్థితులకు తోడు క్వాంట్ మ్యూచువల్ ఫండ్‌లో గందరగోళంతో సోమవారం ఉదయం నుంచి నష్టాల్లో కొనసాగిన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ట్రేడింగ్ ముగిసే సమయానికి లాభాలతో స్థిర పడ్డాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ ట్రేడింగ్ ముగిసే సమయానికి 131 పాయింట్లు (0.17శాతం) లబ్ధి పొంది 77,341 పాయింట్ల వద్ద స్థిర పడింది. మరోవైపు, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 37 పాయింట్లు పుంజుకుని 23,538 పాయింట్ల వద్ద ముగిసింది. మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్, సన్ ఫార్మా, నెస్లే ఇండియా, ఆల్ట్రాటెక్ సిమెంట్, ఐసీఐసీఐ బ్యాంక్, ఐటీసీ, ఎన్టీపీసీ, భారతీ ఎయిర్ టెల్ తదితర సంస్థలు మూడు శాతం వరకూ పుంజుకున్నాయి. మరోవైపు ఇండస్ ఇండ్ బ్యాంక్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, ఎస్బీఐ తదితర సంస్థలు 2.4 శాతం వరకూ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ 0.37 శాతం, స్మాల్ క్యాప్ 0.27 శాతం లాభాలతో ముగిశాయి. మరోవైపు నిఫ్టీ మీడియా 1.8 శాతం నష్టపోతే నిఫ్టీ మెటల్, నిఫ్టీ ప్రభుత్వ బ్యాంక్స్ 0.6 శాతం చొప్పున నష్టపోయాయి. నిఫ్టీ ఆటో 0.9 శాతం పుంజుకున్నది. మరోవైపు ఫారెక్స్ మార్కెట్లో యూఎస్ డాలర్‌పై రూపాయి మారకం విలువ రూ.83.47 వద్ద స్థిర పడింది.

## ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నివ్వాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి,జూన్24( నినాదం):** 'ప్రజావాణి' దరఖాస్తులకు అధిక ప్రాధాన్యమిచ్చి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. భూవివాదాల పరిష్కారం కోరుతూ పలువురు అధికారులకు విన్నవించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, పింఛన్లు ఇవ్వాలని దరఖాస్తు చేశారు. అనంతరం కలెక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ అర్జీలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్‌లాల్, ఆర్డీఓ బి.గంగయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత భోజన సౌకర్యం**

ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోనివివిధ ప్రాంతాల నుంచి వచ్చే దరఖాస్తుదారులకు ఉచితంగా భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ ఉచిత భోజన సౌకర్యాన్ని కలెక్టర్ ప్రారంభించారు.

కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వ హించే ప్రజావాణి కార్యక్రమానికి తమ సమస్యలు తెలుపుకునేందుకు వచ్చే దరఖాస్తుదారులు మొబైల్ వాహనం ద్వారా కల్పించిన భోజన సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదనపు కలెక్టర్లు అరుణ,శ్యామ్ ప్రసాద్ లాల్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎరబాటి వెంకటేశ్వర్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ లయన్ కావేటి రాజగోపాల్, లయన్ సాదుల వెంకటేశ్వర్లు, లయన్ బండ బాబురావు, లయన్ బాల్కిషన్ జకోటియా, వేల్పుల రమేష్, మీసాల సత్యనారాయణ, రాంరెడ్డి, పయ్యావుల కొమురయ్య, రాంకిషన్, తూము రవీందర్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అందవెల్లి బ్రిడ్జి వద్ద ఎమ్మెల్యే దీక్ష



**కాగజ్‌నగర్, జూన్ 24 (నినాదం న్యూస్):** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ మండలం అందవెల్లి పెద్దవాగు బ్రిడ్జి పైన సోమవారం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు దీక్ష చేపట్టారు శనివారం రాత్రి కురిసిన వర్షం వల్ల రాకపోకలు నిలిచిపోయాయి. ఎమ్మెల్యే హరీష్ బాబు ఆదివారం ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. సోమవారం ఉదయం 9 గంటల వరకు అప్రోచ్ రోడ్డు పూర్తి చేయకపోతే నిరవధిక నిరసన దీక్ష చేస్తామని పేర్కొన్నారు. అన్న విధంగానే దీక్షలో కూర్చున్నారు. ఇదిలా ఉండగా ఆర్అండ్‌బి అధికారులు అప్రోచ్ రోడ్ను పనులు అధికారులు నిర్వహిస్తున్నారు. జెసిబిలు, ట్రాక్టర్ల సాయంతో అప్రోచ్ రోడ్ నిర్మాణాన్ని పూర్తిగా విస్తున్నారు. ఈరోజు సాయంత్రం, లేదా రేపటి వరకు అప్రోచ్ రోడ్డు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. బ్రిడ్జి వద్ద కాగజ్ నగర్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఏ. కరుణాకర్, కాగజ్ నగర్ పట్టణ ఇన్స్పెక్టర్ శంకరయ్య, ఇస్గాం ఎస్సై రామన్ కుమార్ ల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఈ దీక్ష కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

## లేబర్ కార్డుపై అవగాహన కల్పించాలని కౌన్సిలర్ వినతి



**బెల్లంపల్లి జూన్ 24 (నినాదం న్యూస్):** 2వ వార్డులో అధిక శాతం రోజు వారి కూలి పని చేసుకునే కార్మికులు ఉన్నందున వారి క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికోసం 2వార్డులో లేబర్ కార్డుపై అవగాహన సదస్సులు నిర్వహించాలని కౌన్సిలర్ షేక్ అఫ్సర్ సహాయక కార్మిక అధికారికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 2వ వార్డులో వివిధ రకాల కార్యాలయాలు,దుకాణాల్లో ఇతర పనులు చేసుకుంటు జీవనం సాగించే కార్మికులకు లేబర్ కార్డు యొక్క పూర్తి ఉపయోగాలపై వారందరికి అవగాహన కల్పించాలని కోరారు. అదేవిధంగా అర్హులైన ప్రతి కార్మికుడి లేబర్ కార్డు తీసుకునేల చర్యలు తీసుకోవాలని,అర్హులైన అందరికీ కార్డులు అదేవిధంగా చూడాలన్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన సంబంధిత అధికారి త్వరలో 2వవార్డులో కార్మి కులందరికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## అక్రమ ఇసుక లారీలు పట్టివేత



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్ )** సోమవారం రోజున ఉదయం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా,జైనర్ మండలం పోలీస్ పరిధి లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు లారీలను పట్టుకుని కేసు నమోదు చేశారు . వివరాల్లోకి వెళ్లితే ఈ సోమవారం ఉదయం 6గంటలకు జైనూర్ లోని అంబేద్కర్ సెంటర్ వద్ద జైనూర్ సీఐ,వారి సిబ్బందితో కలసి వాహనాలు తనికి చేయుచుండగా ఆసిఫాబాద్ వైపు నుండి టిఎస్01యు.సీ 2302, టిఎస్ 01యుసీ 1989 అను 2లారీలు ఇసుకలోడ్‌తో రాగా వాటిని తనికి చేయగా ఇసుకకు సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవటంతో, డ్రైవర్లు అయిన రమేష్, జగన్‌లను విచారించగా,వారిలారీ యజమానులు అయినా నానక్,గోపాల్ అనువారి ఆదేశాలమేరకు ఈ 2లారీలను చెన్నూరు లోనీ గోదావరినదిలో నుండి దొంగతనంగా ఇసుక లోడ్ చేసుకొని ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అదిలాబాద్‌కు రవాణా చేస్తునామని చెప్పటం జరిగింది. ఈ2 లారీలను పంచనామా నిర్వహిహిం చిన అనంతరం కేసునమోదు చేశామని జైనూర్ సీఐ అంజయ్య తెలిపారు. ఎవరైనా ఇసుకను ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తే కేసునమోదు చేసి చట్టప రంగా కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.

## సిరి ఎరువులకు అనూహ్య స్పందన



**సిర్పూర్, జూన్ 24(నినాదం న్యూస్) :** నియోజకవర్గంలోని కౌటాల మండల కేంద్రంలో సోమవారం ఎంపీడీవో నసురుల్లా ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సిరిఎరువుల ప్రదర్శనకు మంచి స్పందన వచ్చింది. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో వానపాములతో తయారుచేసిన సిరిఎరువులను మండల కేంద్రంలో అమ్మకానికి పెట్టారు. 20గ్రామ పంచాయతీలలో కార్య దర్శుల ఆధ్వర్యంలో 1750 కిలోల వానపాముల ఎరువును తయారు చేశారు. ఎరువుల విలువ రూ. 51,900లు ఉంటుందని, ఇది గ్రామపంచాయతీలకు ఆదాయమని ఎంపీడీవో నసురుల్లా ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విశ్వనాథ్, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

### కార్యాలయ విధుల నిర్వాహణలో

## ఆర్డిఓ, సిబ్బంది జాప్యం ఎందుకో?

**మంచిర్యాల టౌన్ జూన్ 24 (నినాదం న్యూస్):** మంచిర్యాల పట్టణంలో గల ఐ బి చౌరస్తా సమీపంలో గల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో విధులు నిర్వర్తించే ఆర్డిఓ సరైన సమయంలో కార్యాలయానికి వారు రారు. కార్యాలయ సిబ్బంది సైతం ఆర్డిఓ బాటలోనే నడుస్తున్నారు 11 గంటల సమయం దాటితే ఆఫీసులో సిబ్బంది విధులకు హాజరవుతారు. ఆర్డిఓ విధుల నిర్వహణ నిమిత్తమై ఇతర అధికారుల సమావేశాలకు హాజరవుతున్నానని కార్యాలయ సిబ్బందికి తెలుపుతున్నట్టు సమాచారం. ఇతర ఉన్నతాధికారులతో సమావేశాలకు హాజరవ్వడం ఆర్డీవో బాధ్యతే అంతేకాకుండా కార్యాలయానికి వచ్చిన బాధితులతో మాట్లాడకపోవడం వారికి సమయం కేటాయించకపోవడం సిగ్గుచేటు. కార్యాలయ సిబ్బంది సైతం విధుల్లో అలసత్వం వహిస్తున్నట్లు తెలియ వచ్చిన సమాచారం.



కేంద్ర ప్రభుత్వం 2005 సమాచార హక్కు చట్టం ప్రకారం ఏర్పాటు చేసిన సమాచారం బోర్డు నామ మాత్రమేనా? ఎందుకంటే కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాచారం ప్రకారం కార్యాలయంలో వివిధ కార్యకలాపాలు సక్రమంగా జరగడం లేదని సమాచారం తెలిసింది. ఆర్డీవోతోపాటుగా కార్యాలయ సిబ్బంది గుర్తించుకోవాల్సిన ముఖ్య విషయం ప్రజలు కట్టే పన్నుల నుండి అధికారులకు జీతభత్యాలు ఇతర అలవెన్స్‌లు అందుతున్నాయి అన్న విషయం గుర్తుంచుకోకపోవడం బాధాకరం. ఇప్పటికైనా ఆర్డిఓఅలాగే కార్యాలయ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహిస్తారని ఆశిద్దాం.

## ప్రజావాణికి హాజరుకాని అధికారులకు షోకాజ్ నోటీసులు

### జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్ )** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కారమయ్యేవిధంగా కృషి చేయడం జరుగుతుందని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవనసముదాయంలో సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ (స్థానిక సంస్థలు),దాసరి వేణు (రెవెన్యూ), ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వమండలాధికారులు లోకేశ్వర రావు, కాశబోయిన సురేష్‌తో కలిసి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి జిల్లా అధికారులు ఖచ్చితంగా హాజరు కావాలని, రానివారికి షోకాజ్ నోటీసులు అందజేయాలని ఆదేశించారు. శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులను పరిశీలించి, పెండింగ్లో ఉన్న అర్జీదారుల దరఖాస్తులను వచ్చే వారంలోగా పరిష్కారం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఆసిఫాబాద్ మండలం, జన్కాపూర్ గ్రామానికి చెందిన చునార్కర్ లలిత దివ్యాంగ పింఛను కొరకు దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలానికి చెందిన లింగంపల్లి ప్రశాంత్ గౌడ్ సబ్సిడీ డబ్బుల మంజూరీ కొరకు దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ టి మండలం, దోర్పల్లి గ్రామానికి చెందిన రాంటెంకి



కమల్నాథ్ తన భూమిని ఇతరులు పట్టా చేసుకున్నందున విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని దరఖాస్తు అందజేశారు. కెరమెరి మండలం ధనోరా గ్రామానికి చెందిన జాదవ్ విఠల్ వృద్ధాప్య పింఛన్ మంజూరు కొరకు దరఖాస్తు చేసుకున్నారు. సిర్పూర్-టి మండలం పారిగాం గ్రామానికి చెందిన దుర్కి హరీష్ కుమార్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకున్నారు. ఆసిఫా బాద్ మండలం వాడిగూడ గ్రామానికి చెందిన కుడిమెత రాజ్యలక్ష్మి ఆయా పోస్టు ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్నారు. బెజ్జూరు మండలం పోతేపెల్లి గ్రామానికి చెందిన ఎనుక చిన్నయ్య తన భూమి ప్రాణహిత చేవెళ్ళ కాలువలో ముంపునకు గురైనందున నష్టపరిహారం ఇప్పించుట కొరకు దరఖాస్తు అందజేశారు. తిర్యాణి మండలం మాణిక్యాపూర్ గ్రామానికి చెందిన మడావి సూరు తన భూమిని కొలతలు చేయుట కొరకు దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

### 'నినాదం' కథనానికి స్పందించిన

## అధికారయంత్రం

**మంచిర్యాల టౌన్ జూన్ 24 (నినాదం న్యూస్):** నినాదం దినపత్రిక ప్రజల యొక్క నినాదం గురించి తెలిపే పత్రికగా మరోసారి రుజువు అయింది. " కానరాని తోళ్లవాగు ముఖచిత్రం" అనే కథనం మే 28 తారీకు రోజున మన నినాదం దినపత్రికలో ప్రచురితమైంది. మంచిర్యాల పట్టణంలోని తోళ్లవాగులో మొలిచిన పిచ్చి మొక్కలు అలాగే వాగు ప్రాంతం కొంచెం కబ్జాకు గురైన స్థలానికి సంబంధించిన సర్వేను ఇరిగేషన్ అధికారులు ఏఈ గౌతమ్ తో పాటుగా నస్పూర్ తహసిల్దార్ కలిసి మండల సర్వేయర్‌తో సర్వే చేయించి హద్దురాళ్ళు వేయడంతో పాటుగా కబ్జా చేసిన అక్రమార్కులకు నోటీసులు సైతం అందించడం జరిగిందని వారిపై తదుపరి చర్యలకు అధికార యంత్రాంగం పూర్తి బాధ్యత సైతం తీసుకుంటుందని అధికారులు తెలిపారు.



### సైబర్ నేరాలపై అవగాహన కల్పించి

## చైతన్య పరచడమే ప్రధాన లక్ష్యం

- సిఐ సుబ్బారెడ్డి,ఎస్సై శ్రావణ్ కుమార్
- యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



**సుల్తానాబాద్, జూన్ 24 (నినాదం న్యూస్):** సైబర్ నేరాలపై అవగాహన కల్పించి చైతన్య ప రచడమే ప్రధాన లక్ష్యమని సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి,ఎస్సై శ్రావణ్ కుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మండ ల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక పోలీస్ శాఖ సుల్తానాబాద్ సిఐ సుబ్బారె డ్డి,ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థు లకు సైబర్ నేరలపై అవగాహన కార్యక్రమం ని ర్వహించారు. ఈ సందర్భంగావారు మాట్లాడు తూ చదువుతోపాటు సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉత్తమ పౌరులుగా,ఉన్నత స్థాయిలో స్థిరపడాలని సూచించారు. ముఖ్యంగా అమ్మాయిలు స్వీయ రక్షణ, సోషల్ మీడియా,సైబర్ నేరాలు చట్టాలపై అవగాహన పెంచు కోవాలన్నారు. అలాగే యువత చెడు అలవాట్ల కు బానిసకాకూడదని,మారక ద్రవ్యాలు నిరోధిం చాలని,మద్యం గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలు అరికట్టా లని, సోషల్‌మీడియాను దుర్వినియోగం చేయకూడదని, సైబర్ నేరాల దారిన పడకుండా సెల్‌ఫోన్లో వచ్చులింకులను చూడకూడదని,ఆడవారిపై అ ఘయిత్యాలు, అత్యాచారాలకు పాటుప డరాదని అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితు ల్లో 100కు డయల్ చేయాలని, అవస రమైన యాప్ డౌన్లోడ్ చేసుకొని ఉపయోగించుకోవాల ని, షి టీం పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎండి మెహరాజ్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్ ప్రభాకర్,పోలీస్ సిబ్బంది దు ర్గాదాస్,అలీ,కావ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీవాణి కళాశాల విద్యార్థుల ప్రభంజనం




**సుల్తానాబాద్, జూన్ 24 (నినాదం న్యూస్):** ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ, ఇంప్రూవ్మెంట్ ఫలితాలలో శ్రీవాణి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీవాణి కళాశాల విద్యార్థులు ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరాలలో ఎంపీసీ,సీఈసీ గ్రూపుల్లో రాష్ట్రస్థాయి,జిల్లాస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారు. అత్యుత్త మ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ ఒక గ్రామీణ డేస్కాలర్ జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయిలో మూడో స్థానం సాధించడం చాలా సంతోషకరమని దీనికి సహకరించిన తల్లి దండ్రుల కు, అధ్యాపక బృందానికి ఈ సందర్భంగా కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రే కులపల్లి సుష్మ, ప్రిన్సిపల్స్ బాలసాని శ్రీనివాస్ గౌడ్,బండారి కమలాకర్,అధ్యాపక బృందం, సి బ్బంది పాల్గొన్నారు.

## 18వ వార్డులో సమస్యలు పరిష్కరించాలని వినతి



**బెల్లంపల్లి జూన్ 24 (నినాదం న్యూస్):** మంచిర్యాల బెల్లంపల్లి పట్టణంలోని కాంట్రాక్టర్స్ బస్తి అభివృద్ధి,నిధులు మంజూరుపై మంచిర్యాల కలెక్టర్ కుమార్ ప్రదీప్‌కు బస్తీవాసులు సోమ వారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వార్డులో నెలకొన్న సమస్యలను నేరుగా జిల్లా కలెక్టర్ కు తెలియజేయడానికి బస్తీలోని పలువురు బైక్ లపై ర్యాలీగా వెళ్లి కలెక్టర్ ను కలిశారు. వారు మాట్లాడుతు1926లో కాంట్రా క్టర్స్ బస్తి ఏర్పడి1987లో మున్సిపాలిటిగా ఏర్పాటై 37 ఏళ్ళు అయినప్పటికీ వార్డులో సమస్యలు పరిష్కారం కాకా తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు అనేకం ఉన్నాయని,అంతేకాకుండా నూత నంగా ఏర్పాటైన ఇందిరమ్మ కాలనీలో సైతం వీదిధీపాలు లేక, సిసిరోడ్ల నిర్మాణం లేక చిన్న పాటి వర్షానికే ఇళ్లలోకి బురద నీరు చేరుతు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బస్తిలోని ప్రధాన రహదారి రవీంద్ర ఫోటో స్టూడియో, భాస్కర్ డ్రెస్సెస్,బీమయ్య సైకిల్ దుకాణాల వద్ద కనీసం వార్డులోకి ఆటోలు కూడా రాకుండా మెయిన్ రోడ్ కబ్జాకు గురవు తున్నాయని తెలిపారు. పాత రామటాకీస్ ప్రాంతంలో ఎప్పుడు అపరిశుభ్రతగా ఉండడం,మెయిన్ రోడ్ దారులు పగిలి పోయి ఏడాదైనా ఈ వార్డు కౌన్సిలర్ వార్డు సమస్యలపై కనీసం మున్సిపల్ సమావేశాలలో మాట్లాడక పోవడంపై దారుణమన్నారు. కాంట్రాక్టర్స్ బస్తీ ఏర్పాటు అయి 100 సంవత్సరాలు పూర్తి కానున్నందున స్థానిక భాస్కర్ డ్రెస్సెస్ వద్ద ఆర్చ్ నిర్మాణానికి స్పందించిన అదనపు కలెక్టర్ రాహుల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బైక్ లపై ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన వారిలో కమల్ కిశోర్ సోమాని,పందిళ్ల సత్యనారా యణ, గంపల చంద్రమొగిలి,మంతెన భాస్కర్,గుజ్జు శ్రీనివాస్, దొంతుల నాగభూషణం,చిప్ప కార్తికేయ, తవుటం రామచంద్రం,గర్రెపల్లి రాకేష్ రాజు, సొన్నాయిల కుమార్,నారా నాగేష్,కొండబత్తిని రాం మోహన్,గూడెపు రమేష్,పైతరి రమేష్, బెల్లంపల్లి పట్టణ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలి

### మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమ-సురేష్ రెడ్డి

**మంథని టౌన్ జూన్ 24 (నినాదం న్యూస్)** ప్రభుత్వ ఆసుపత్రు లలో మెరుగైన వైద్యం అందించాలని మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమ సురేష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలను పరిశీలించి రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం నాణ్యమైన ఆహారం అందించాలని వైద్యులకు సూచించారు. అధిక సంఖ్యలో ప్రజలు వస్తారు కనుక వాళ్ళను చూసుకునే బాధ్యత మనపై ఉందని తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహాయ, సహకారంతో మంథని ప్రాంత ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కలిగే విధంగా చర్యలు తీసుకుం టామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్క నాగేంద్ర శంకర్ ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులు అరెస్టు

### ఏసిపి మడత రమేష్ వెల్లడి




**మంథని జూన్ 24 (నినాదం న్యూస్):** గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిందితులు గంజాయికి మత్తుకు బానిసై తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిపారు. రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగపల్లి గ్రామంలో మల్యాల మణి ప్రసాద్ ఇంటి సమీపంలో తన స్నేహితు లైన ముగ్గురు ముద్దంపూర్ గ్రామానికి చెందిన బుర్ర వంశీకృష్ణ, పప్పు అనిల్, సిరిసిల్ల శివ సాయి మొత్తం నలుగురు వ్యక్తులను నిందితులుగా గుర్తించినట్లు తెలిపారు. వారి వద్ద నుండి 3.5 కిలోల గంజాయి విలువ 87,500 గా ఉందని వారు తెలిపారు. చెడు మార్గాలను అనుస రించకూడదని, మద్యం, గంజాయి మత్తు కు బానిసై ఆరోగ్యాలను పాడు చేసుకోవద్దని, మంచి నడవడిక తో ఉండాలని సూచించారు. తల్లితండ్రులు వారి పిల్లల కదలికల పై నిఘా ఉంచాలని కోరుతూ, ఎవరైనా గంజాయి అమ్మకం కాని, సేవిస్తూ కాని, కొనుగోలు చేస్తూ కాని పట్టుబ డితే చట్టప్రకారంగా కఠిన చర్యలు ఉంటాయని అని హెచ్చరించారు. గంజాయి అమ్మకం, రవాణాల గురించి సమాచారం అందినట్లైతే వెంటనే, స్థానిక పోలీస్ అధికరులకు, డైల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన మంథని సిఐ వెంకటేశ్వర్లు ఎస్ఐ సందీప్, వెంకటకృష్ణ సిబ్బందిని అభినందించారు.

## మహిళల భద్రతే షీటీమ్స్ లక్ష్యం

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,జూన్24(నినాదం న్యూస్):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశానుసరం జిల్లాలోని కెరమేరి మండలం,గోయగం గ్రామంలో, జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో షీటీం అవగాహన కార్యక్రమంలో షీటీం ఇంచార్జ్ సునీత షీటీం గురించి వివరిస్తూ విద్యార్థులందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులతో ఫోన్‌కాల్స్‌గాని వాట్సాప్ కాల్‌గాని మాట్లాడ వద్దని అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి గుర్తు తెలియని లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930అనే టోల్‌ఫ్రీ నెంబర్‌కి కాల్‌చేసి సమస్యను పరిష్కరించుకోవాలని, దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్ 100,షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని,ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి టి-సేఫ్‌యఫ్ ( ట్రావెల్ సేఫ్ ) ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీటీమ్‌ని సంప్రదించి ,వారి సమస్యలను పరిష్కరించుకొవాలని తెలపడం జరిగినది. ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మరక్షణ విద్యలను నేర్చుకోవాలి అని సోషల్ మీడియా ను వాడుతున్న వారు వాటి పరిధిని తెలుసుకోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని,ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్,సైబర్ క్రైమ్‌కు గురి అయితే తక్షణమే షీటీమ్ కానీ,పోలీసులకు కానీ సంప్రదించాలని తెలియపర్చనైనది. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలోగాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్‌ని సంప్రదించాలని... షీటీంకి




కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్‌కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్ 8712670564 కి తెలియచేసినచో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ ప్రోగ్రాంలో స్కూల్ యాజమాన్యం హెచ్ ఎం ప్రకాష్, ఉపాధ్యాయులు షీ టీం సిబ్బంది హెచ్. సీ సునీత, పి. సీ శ్రీలత, కెరమరి పోలీస్ స్టేషన్ సిబ్బంది హెచ్ సీ మురహరి, పి. సీ జంగు పాల్గొనడం జరిగింది.

# పాల బిల్లులు చెల్లించకుంటే.. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

**కల్వకుర్తి:** పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులను వెంటనే ఖాతాల్లో జమ చేయాలని పాడిరైతులు డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తాండ్ర గేట్ వద్ద సోమవారం తాండ్ర, పోతెపల్లి, జూపల్లి గ్రామాల పాడి రైతులు, ఆయా పార్టీల నాయకులు శ్రీశైలం-కల్వకుర్తి ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పాడిరైతులు మాట్లాడుతూ విజయ పాల డెయిరీ నుంచి రెండు నెలలుగా బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నా మన్నారు. ప్రతి రైతుకు దాదాపుగా రూ.50 వేల వరకు పాల డబ్బులు రావాల్సి ఉందని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి పెండింగ్ డబ్బులను చెల్లించేలా చర్యలు తీసుకోవాలి, లేకుంటే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కల్వకుర్తి పోలీసులు అక్కడికి చేరుకొని సంబంధిత శాఖాధికారులతో మాట్లాడించడంతోపాటు రైతులకు నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు. కార్యక్రమంలో పాడి రైతులు హన్మంతు, సంతోష్‌రెడ్డి, మల్లేశ్, కృష్ణ, జంగయ్య, నాయకులు ఆంజనేయులు, మైబు, ఆనంద్, శ్రీను, శివయ్య, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## మా క్లిక్ మీ లుక్ నినాదం

# తటాకం కాదది ప్రయాణ ప్రాంగణం



పెద్దపల్లి జిల్లా మంథని ప్రయాణ ప్రాంగణం చెరువును తలపిస్తోంది. సోమవారం తెల్లవారు జామున కురిసిన వర్షానికి బస్టాండ్ ఆవరణ జలమయ మయింది. భారీ వర్షం కురిసినప్పుడల్లా ఇదే పరిస్థితి. అయినప్పటికీ అధికారులు ఈ సమస్య పరిష్కారంపై చర్యలు తీసుకోవడం లేదు.

– కొట్టె రవీందర్ పెద్దపల్లి ప్రతినిధి, (నినాదం న్యూస్)

# నిరుద్యోగులను మోసం చేసిన చరిత్ర నీది

- చేయలేదని చెల్పూర్ హనుమాన్ సాక్షిగా ప్రమాణానికి సిద్ధమా
- పొన్నం పై ఆరోపణలు చేస్తే సూర్యుడి పై ఉమ్మేసినట్లు
- పబ్లిసిటీ కోసమే మంత్రిపై కౌశిక్ రెడ్డి ఆరోపణలు
- మీడియా సమావేశంలో నియోజకవర్గం ఇంచార్జి వోడితల ప్రణవ్



**జమ్మికుంట, జూన్ 24 (నినాదం న్యూస్):** బూడిద రవాణా విషయంలో గైడ్ లైన్స్ ప్రకారమే నడుచుకుంటున్నామని ఎన్టీపీసీ అధికారులు స్పష్టం చేసినప్పటికీ కావాలని పదేపదే మంత్రి పొన్నం ప్రభాకర్ పై విమర్శలు చేస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి అనవసరంగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ అన్నారు. సోమవారం హుజరాబాద్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఉద్యోగాల పేరా, ఇసుక మాఫియా, రైస్ మిల్లర్ల వద్ద నుంచి డబ్బులు వసూలు చేశారని, దానికి సంబంధించిన పూర్తి ఆధారాలతో మంగళవారం ఉదయం 11 గంటలకు హుజురాబాద్ నియోజకవర్గం లోని చెల్పూర్ ఆంజనేయస్వామి వద్దకు వస్తున్నామని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కూడా డబ్బులు తీసుకోలేదని వచ్చి ప్రమాణం చేయాలని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ సవాల్ విసిరారు. సోమవారం హుజరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌశిక్ రెడ్డికి హుజురాబాద్ నియోజకవర్గంలో పబ్లిసిటీ కోసమే మంత్రి పొన్నం ప్రభాకర్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఫ్లై యాష్ స్కాంలో గతంలోనే కౌశిక్ రెడ్డికి సమాధానం చెప్పామని, ఇప్పటికైనా ఆధారాలు ఉంటే తీసుకొని రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఫ్లై యాష్ రవాణాలో స్కామ్ జరిగి ఉంటే ఆధారాలు మీడియా ముందుకు తీసుకురావాలి తప్పా ఆధారాలు లేకుండా నిందలు వేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పొన్నం ప్రభాకర్ ఉద్యమ నాయకుడని కౌశిక్ రెడ్డి ఉద్యమ ద్రోహి అని అన్నారు. ఫ్లై యాష్ విషయంలో రోడ్డు హైవే అథారిటీ వాళ్లు టెండర్ చేసి మరి రవాణా కొనసాగిస్తున్నారని అన్నారు. నిజంగా ఓవర్ లోడ్ తో వెళితే ఎన్టీపీసీ వద్దకు వెళ్లి అధికారులను నిలదీయాలి తప్పా ఏ సంబంధం లేని మంత్రిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్పిన అబద్ధమే అవుతుంది తప్ప నిజం కాదన్నారు. కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఎన్ని విమర్శలు చేసిన ఆకాశం మీద ఉమ్మినట్టే అవుతుందన్నారు. ఫ్లై యాష్ విషయంలో ఎన్ టి పి సి కూడా పూర్తి ఆధారాలు ఇచ్చిందని, ఫ్లైయాష్ తరలింపు కూడా గైడ్లెన్స్ ప్రకారమే నడుస్తుందని వివరణ ఇచ్చారన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రభుత్వ అధికారులను బ్లాక్ బుక్ ఉందని బెదిరిస్తున్నారని, మొన్నటిదాకా రేట్ బుక్ అన్నారని ఇప్పుడు బ్లాక్ బుక్ అంటున్నారని ఇక మీద పింక్ బుక్కు కూడా దగ్గర పెట్టుకోమని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి టిఆర్ఎస్ నుంచి వెళ్లిన ఎమ్మెల్యేను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ మా ఎమ్మెల్యేల చిట్టా కూడా ఉందని భవిష్యత్తులో వారి పై చర్యలు తీసుకుంటామని చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అవినీతి చిట్టా ఏమైనా తెలిస్తే కౌశిక్ రెడ్డి పింక్ బుక్కులో రాసుకొని ఇస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇచ్చి చర్యలకు ఆదేశించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నిటిని ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నామని ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేర్చి తీర్చమని ధీమా వ్యక్తం చేశారు. అందులో భాగంగా ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణంతో పాటు గ్యాస్ సబ్సిడీ ఉచిత కరెంటును అందిస్తున్నామని అన్నారు. రైతులకు మాట ఇచ్చిన ప్రకారం రెండు లక్షల రుణమాఫీ అతి త్వరలోనే చేస్తున్నామని రుణమాఫీ ఒక చరిత్ర అవుతుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి, సొల్లు బాబు, పూదరి రేణుక శివ, వేముల పుష్పలత, కొలిపాక శంకర్, అఫ్సర్, తవుటం రవీందర్,కొల్లూరి కిరణ్, పుల్లూరి సదానందం, గుడెపు సారంగ పాణి, మహ మ్మద్ సాహెబ్ హుసేన్, సుశీల, రాధ, లావణ్య, దేశిని ఐలయ్య,తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలసీల కొనుగోలు సంస్థల మోసాల పట్ల జాగ్రత్త

## వినియోగదారులకు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సూచన



**ముంబై, జూన్ 24(నినాదం న్యూస్):** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) వినియోగదారులు తమ పాలసీలను అమ్మకానికి లేదా బదిలీ చేయడానికి ఆఫర్‌లు చేసే సంస్థల పట్ల జాగ్రత్త వహించాలని ఒక ప్రకటనలో కోరింది. ఈ ఆఫర్‌లు ఎల్ఐసికి పాలసీలను సరెండర్ చేయడానికి ప్రత్యామ్నాయంగా ప్రచారం చేయబడుతున్నాయని, అవి నమ్మరాదనీ, అటువంటి ఏ సంస్థతోనూ లేదా వారి ఉత్పత్తులు లేదా సేవలతో ఎల్ఐసి ఎటువంటి సంబంధం కలిగి లేదని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. ఎల్ఐసి యొక్క మాజీ ఉద్యోగులు చేసే ఏవైనా ప్రకటనలు వారి వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే అని అవి ఎల్ఐసి కి సంబంధం లేనివనీ సంస్థ పేర్కొంది. తమ ఎల్ఐసి పాలసీల యొక్క ఏదైనా అమ్మకం/బదిలీ లేదా అసైన్‌మెంట్ 1938 భారతీయ బీమా చట్టం ప్రకారం నిర్వహించబడాలని స్పష్టం చేసింది. కాగా అటువంటి లావాదేవీలు నిజాయితీతో కూడినవి కాదని లేదా పాలసీదారుడి ప్రయోజనాలకు విరుద్ధమని భావిస్తే తాము జోక్యం చేసుకునే హక్కును కలిగి ఉంటామని ఎల్ఐసి పేర్కొంది. తమ ఆర్థిక భద్రత మరియు కుటుంబం యొక్క రిస్క్ కవర్‌ను ప్రమాదంలో పడేసే ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తమ పాలసీదారులను ఎల్ఐసి కోరింది. ఏదైనా ఆఫర్‌లకు ప్రతిస్పందించే ముందు సమీపంలోని ఎల్ఐసి శాఖలోని ఎల్ఐసి అధికారులను సంప్రదించాలని సంస్థ సూచించింది. ఎల్ఐసి పారదర్శకతకు నిదర్శనమని, తమ పాలసీదారుల ప్రయోజనాలను కాపాడటానికి నిబద్ధతను కలిగి ఉంటుందని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది.

# జగిత్యాల ఎమ్మెల్యే తన పదవికి రాజీనామా చేయాలి

## బిఆర్ఎస్ అధినేత కేసిఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలి




**మంథని జూన్ 24 (నినాదం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా విజయం సాధించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని మంథని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏగొలపు శంకర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య డిమాండ్ చేశారు. సోమవారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల నుండి గెలిచిన ఎమ్మెల్యే సంజయ్ పార్టీ మారడం సిగ్గుచేటని వారు తీవ్రంగా మండిపడ్డారు. జాగృతి అధ్యక్షురాలు కవిత అండతో ఆయన ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. అధికార పార్టీలో చేరాలనుకుంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి చేరాలని అంతేతప్ప ఒక పార్టీ గుర్తు మీద గెలిచి మరొక పార్టీలో చేరడం సరికాదని వారు అసహనం వ్యక్తం చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ తక్షణమే బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు క్షమాపణ కోరాలని, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని వారు తీవ్రంగా హెచ్చరించారు. పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహించే అధికార పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, ఎంపీటీసీ చెరుకు తోట ఓదెలు, జనగామ సంతోష్, వేముల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రల సృష్టితో నాగ్ మాయ

## కల్కి పాత్రల చిత్రీకరణపై సర్వత్రా ఆసక్తి



ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన ఎపిక్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ' విడుదలకు సిద్ధం అయిన వేళ సర్వత్రా ఇప్పుడు ఈ చిత్ర విశేషాలపైనే చర్చ సాగుతోంది.. అమితాబ్ బచ్చన్, దీపిక పదుకొణె, కమల్‌హాసన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ క్రమంలో 'కల్కి'లోని కీలక పాత్రలు వేటి పాత్రిపదికగా తీసుకుని నాగ్ అశ్విన్ డిజైన్ చేసుకుని ఉంటారన్న ఆసక్తి నెలకొంది. శ్రీమహా విష్ణువు పదో అవతారం 'కల్కి'గా అవతరించే ఇతివృత్తాన్ని దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ చిత్రంగా తీర్చిదిద్దారు. కల్కి అవతరించడానికి ముందు అంటే, 2898 ఏడీలో జరిగే పరిణామాలతో ఫిక్షనల్ కథగా ఈ చిత్రం సాగుతుంది. ఈ కథకు మహాభారతంలో అశ్వత్థామ పాత్రను కలుపుతూ డిజైన్ చేసుకున్నారు. భారతంలో అత్యంత శక్తిమంతమైన పాత్ర అశ్వత్థామ. దీనిని బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్ పోషిస్తున్నారు. నుదుటున మణితో పుట్టిన ఆయనకు ఆకలి దప్పులు, మరణం లేవు. ఉత్తర గర్భాన్ని విచ్ఛిత్తి చేసిన కారణంగా కృష్ణుడి శాపం ఇవ్వడంతో శారీరక రోగాలతో బాధపడుతూ కలియుగాంతం వరకూ జీవించాల్సి వస్తుంది. అయితే, 'కల్కి' అవతార ఆవిర్భావానికి అశ్వత్థామ సాయం ఏంటనేది ఆసక్తిగా చూపించనున్నారు. గర్భిణి అయిన దీపిక పదుకొణె పాత్రను కాపాడటం కోసం అశ్వత్థామ పోరాటం చేస్తున్నాడన్నది ప్రచార చిత్రాల ద్వారా అర్థమవుతోంది. ప్రభాస్ ఇందులో భైరవ అనే బౌంటీ హంటర్ పాత్రలో నటిస్తున్నారు. ఈ పాత్రను కూడా పురాణాల నుంచి తీసుకుని డిజైన్ చేసుకున్నట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. భైరవుడు అంటే శివుడి అంశ. ఆయన ఆవిర్భావం కూడా విచిత్రంగా ఉంటుంది. పరమ శివుడికి ఐదు ముఖాలు (తత్పురుష, అఘోర, సద్యోజాత, వామదేవ, ఈశాన) ఉంటాయి. బ్రహ్మ దేవుడికి కూడా ఒకప్పుడు ఐదు ముఖాలు ఉండేవి. శివుడి మాదిరిగానే తనకూ ఐదు తలలు ఉన్నాయని, తాను పరబ్రహ్మంతో సమానమని ఎవరినీ లెక్క చేయకుండా గర్వం తలలకెక్కి అహంకరించాడు. ఒకరోజు నిండు సభలో పరమ శివుడిని తన కాళ్లకు నమస్కారం చేయమని అడిగాడు. అప్పుడు శివుడి అంశ నుంచి ఆయనలా ఉండే భైరవుడు పుట్టి, బ్రహ్మ ఐదో తలను తన చేతి వేళ్లతో గిల్లేశాడు. ఆ గిల్లేసిన తల భైరవుడి చేతికి అంటుకుంది. దానిని వదిలించుకునేందుకు లోకాలన్నీ తిరిగినా సాధ్యం కాలేదు. చివరకు శ్రీమహావిష్ణువు సూచన మేరకు కాశీకి రాగానే చేతికి అంటుకున్న తల కిందపడి ముక్కలైంది. వెంటనే ప్రత్యక్షమైన కాశీ విశ్వనాథుడు భైరవుడిని ఆ క్షేత్రానికి పాలకుడిగా చేశాడు. ఇప్పటివరకూ విడుదలైన ప్రచార చిత్రాలు, యానిమేషన్ సిరీస్ చూస్తే భైరవకు కాశీ ఆనుపానులు మొత్తం తెలుసు. కాశీలో ఉండే ప్రతి ఒక్కరికీ భైరవతో పరిచయమే అన్నట్లు 'భైరవ అండ్ బుజ్జి' యానిమేషన్ సిరీస్‌లోనూ చూపించారు. అశ్వత్థామలాంటి శక్తిమంతమైన వ్యక్తిని కూడా ఎదుర్కొనే బలమున్న పాత్రగా దాన్ని నాగ్ అశ్విన్ తీర్చిదిద్దారు. కాంప్లెక్స్‌కు వెళ్లడమే భైరవ లక్ష్యంగా చూపించినా, పుట్టబోయే 'కల్కి'ని రక్షించే వ్యక్తిగానూ మారే అవకాశం ఉంది. ఎందుకంటే అశ్వత్థామ చేతిలో ఉన్న కర్రలాంటి ఆయుధం ఈ తర్వాత భైరవ చేతిలో ఉన్నట్లు పోస్టర్స్‌లో చూపించారు. 'కల్కి 2898 ఏడీ'లో ప్రతినాయకుడు సుప్రీం యాస్కిన్ పాత్రను కమల్‌హాసన్ పోషిస్తున్నారు. ఆయన గెటప్, ఆహార్యం పూర్తి డిఫరెంట్‌గా ఉన్నాయి. దీంతో ఈ పాత్ర ఎక్కడినుంచి రిఫరెన్స్‌గా తీసుకున్నారా? అన్న ఆసక్తి మొదలైంది. 'కల్కి' టీజర్ విడుదలైన సమయంలో 'కమల్ హాసన్ ఎక్కడ' అని ఒక విలేకరి దర్శకుడు నాగ్ అశ్విన్‌ను ప్రశ్నించగా, 'టీజర్ మొత్తంలో ఆయనే ఉన్నారు' అని సమాధానం ఇచ్చారు. అవును, మానవుడిలో ఉన్న అరిషడ్వర్గాలను తాళ్లుగా చేసుకుని వాటిని మెడకు చుట్టి ఆడిస్తూ ఉంటాడు కలి. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్‌లోనూ 'ఎన్ని యుగాలైనా మనిషి మారడు.. మారలేదు' అని కమల్‌హాసన్ చెబుతారు. అంటే, మనిషి ప్రాపంచిక సుఖాల కోసం వెంపర్లాడటం ఆపనంతవరకూ కలి మనల్ని పట్టి పీడిస్తూనే ఉంటాడు. 'కల్కి' మూవీలో భైరవకు మిలియన్ యూనిట్స్ సంపాదించి కాంప్లెక్స్‌కు వెళ్లి సుఖమయ జీవితం గడపాలన్న ఆశతో ఎలాంటి పని అయినా చేయడానికి సిద్ధపడతాడు. అంటే తనలో ఉన్న కలిని గుర్తించి, 'కల్కి' కోసం సుప్రీం యాస్కిన్‌తో భైరవ పోరాటం చేస్తాడేమో. ఒకవేళ అదే జరిగే 'భైరవ' కాశీని రక్షించడమే కాదు, పుట్టబోయే 'కల్కి'కి కూడా రక్షకుడిగా మారతాడు. ఈ మూవీలో మరో కీలక పాత్ర పోషిస్తోంది దీపిక పదుకొణె. గర్భిణి అయిన ఈ పాత్రను 'సమ్-80'గా వ్యవహరిస్తున్నారు. 'భగవంతుడి లోపల సమస్త సృష్టి ఉంటుందని అంటారు. అలాంటిది మీ కడుపున ఆ భగవంతుడే ఉన్నాడు' అని ప్రచార చిత్రాల్లో అశ్వత్థామ పాత్ర అంటుంది. అంటే 'కల్కి' పుట్టిబోయేది ఆమె కడుపునే అన్నది అర్థమవుతోంది. శంబల అనే గ్రామంలో విష్ణుయశుడు, సుమతిల కుమారుడిగా 'కల్కి' పుడతాడని పురాణగాథలు చెబుతున్నాయి. సుమతి పేరును షార్ట్ కట్‌లో 'సమ్-80' పిలుస్తున్నట్లు తెలుస్తోంది. మహాభారతం నుంచి రిఫరెన్స్‌గా తీసుకున్నట్లు స్పష్టంగా అర్థమవుతున్న మరో పాత్ర మాళవిక నాయర్ పోషిస్తున్న ఉత్తర. ఆమె అభిమన్యుడి భార్య. మహాభారత సంగ్రామం జరుగుతున్న సమయంలో కౌరవుల పక్షాన నిలిచిన అశ్వత్థామ.. పాండవుల వంశాన్ని నాశనం చేయడానికి ఉత్తర గర్భంపై బ్రహ్మశిరోనామకాస్త్రాన్ని ప్రయోగిస్తాడు. దీంతో ఆమె గర్భం విచ్ఛిత్తి అవుతుంది. అప్పుడు కృష్ణుడు తన యోగమాయతో ఆ పిండాన్ని బతికించి, అశ్వత్థామను రోగాలతో కలియుగం చివరివరకూ జీవించమని శపిస్తాడు. ఇవి కాకుండా 'కల్కి'లో దిశా పటానీ రోక్సీ పాత్ర పోషిస్తోంది. కొన్నేళ్ల తర్వాత కథానాయిక శోభన ఈ మూవీతోనే ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో ఆమె శంబల మహిళ మరియంగా కనిపించనున్నారు. శంబల రెబల్ ఆర్మీలో కీలక వ్యక్తులుగా పశుపతి, అనా బెన్ నటిస్తున్నారు. ప్రభాస్ ఇంటి యజమానిగా బ్రహ్మానందం సందడి చేయనున్నారు. ఇక రాజేంద్రప్రసాద్ పాత్ర ఏంటనేది తెలియాల్సి ఉంది. బుజ్జి పాత్రకు కీర్తి సురేశ్ వాయిస్ ఓవర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇవి కాకుండా ఇంకా చాలా సర్‌ప్రైజ్‌లు ఉన్నాయని టాలీవుడ్ టాక్. 'సీతారామం' జోడీ దుల్కర్ సల్మాన్, మృణాళ్ ఠాకూర్, విజయ్ దేవరకొండ తదితరులు అతిథి పాత్రల్లో మెరవనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇవన్నీ నిజమో, కాదో తెలియాలంటే జూన్ 27వ తేదీ వరకూ వేచి చూడాల్సిందే!



# 'అఖిల్' హీరోయిన్

## అమ్మ తర్వాత మళ్లీ...!



అఖిల్ సినిమా డిజాస్టర్ అవ్వడంతో తెలుగులో ఈ అమ్మడికి ఆఫర్లు రాలేదు. ఇతర భాషల్లో అయినా ప్రయత్నాలు చేసి హిట్ అవ్వాలి అనుకుని తమిళంలో సినిమాలు చేసింది. తెలుగుతో పోల్చితే తమిళంలో ఒక మోస్తరు హిట్స్ దక్కాయి. దాంతో అక్కడ వరుసగా సినిమాలు చేసింది. హీరోయిన్‌గా బిజీగా ఉన్న సమయంలోనే హీరో ఆర్యతో ప్రేమలో పడటం, పెళ్లి చేసుకోవడం, బిడ్డకు జన్మనిచ్చి అమ్మ అవ్వడం కూడా బ్యాక్ టు బ్యాక్ జరిగి పోయాయి. అమ్మ అయిన సాయేషా సైగల్ సినిమాలకు బ్రేక్ తీసుకుంది. ఇక పై సాయేషా సినిమాలు చేయదేమో అనుకుంటున్న సమయంలో ఆసక్తికర వార్త ఒకటి తమిళ మీడియా సర్కిల్స్ లో వినిపిస్తోంది. ఇన్ని రోజులు అమ్మగా బిజీగా ఉన్న సాయేషా మళ్లీ కెమెరా ముందుకు వచ్చేందుకు రెడీ అవుతుంది. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ మధ్య కాలంలో రెండు మూడు కథలను కూడా సాయేషా విన్నట్లుగా తెలుస్తోంది. అన్ని అనుకున్నట్లుగా జరిగితే వచ్చే ఏడాదిలో వెండి తెరపై సాయేషాని మళ్లీ చూడబోతున్నారు. ఒకప్పుడు పెళ్లి పిల్లల తర్వాత హీరోయిన్స్‌ని పట్టించుకునే వారు కాదు. కానీ ఇప్పుడు వ్యక్తిగత విషయాలతో సంబంధం లేకుండా హీరోయిన్స్ కి ఆఫర్లు వస్తున్నాయి. పెళ్లిలు అయినా, పిల్లలు ఉన్నా కూడా హీరోయిన్స్ ఆఫర్లు సొంతం చేసుకుంటున్న విషయం తెల్సిందే. బాలీవుడ్ లో చాలా మంది హీరోయిన్స్ అమ్మలుగా అయిన తర్వాత మరింత బిజీ అయ్యారు. కనుక సాయేషా సైగల్ కూడా అమ్మగా మారిన తర్వాత సినిమాలు చేయాలని ప్రయత్నాలు చేస్తుంది. మరి ఈమె ప్రయత్నాలు ఎంతవరకు సఫలం అవుతాయి అనేది చూడాలి.

## నినాదం సినిమా

# మరోమారు పోలీస్ ఆఫీసర్‌గా విజయశాంతి




నందమూరి కళ్యాణ్‌రామ్ కథానాయకుడిగా ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్నది. ఈ మూవీలో అలనాటి స్టార్ హీరోయిన్ విజయశాంతి కీలక పాత్ర పోషిస్తున్నారు. వైజయంతీ ఐపీఎస్‌గా ఆమె ఇందులో కనిపించనున్నారు. సోమవారం ఆమె పుట్టిన రోజు సందర్భంగా చిత్ర బృందం ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసింది. పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ మూవీని తెరకెక్కిస్తున్నట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. 'వైజయంతి ఐపీఎస్.. తను పట్టుకుంటే పోలీస్ తుపాకీకి ధైర్యం వస్తుంది.. వేసుకుంటే యూనిఫాంకు పౌరుషం వస్తుంది.. తనే ఒక యుద్ధం.. నేనే తన సైన్యం..' అంటూ కళ్యాణ్ రామ్ చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సయీ మంజ్రేకర్ కథానాయిక

# హిట్ ఫ్రాంచైజీకి సీక్వెల్-ఇది పార్ట్-4!



బాలీవుడ్‌లో 'రేస్' ఫ్రాంచైజీ ఎంత పెద్ద సక్సెస్ సాధించిందో చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటివరూ రిలీజ్ అయిన మూడు భాగాలు బంపర్ హిట్టు అందుకున్నాయి. దీంతో రేస్ ఫ్రాంచైజీ అంటే మార్కెట్ లో ఓ బ్రాండ్ గా మారిపోయింది. యాక్షన్ ప్రియుల్ని అత్యద్భుతంగా అలరించిన చిత్రమిది. మొదటి రెండు భాగాలకు అబ్బాస్ మస్తాన్ దర్శకత్వం వహించగా మూడవ భాగాన్ని మాత్రం రొమోయో డిసౌజ్ దర్శకత్వం వహించారు. దర్శకుడు మారినా సినిమాలో వేవ్ ఏ మాత్రం తగ్గలేదు. ఆ సినిమాల విజయంతో వాళ్లకు మంచి పేరొచ్చింది. ఇక మూడవ భాగంలో సల్మాన్ తో పాటు అనీల్ కపూర్, బాబి డియోల్, జాక్వెలిన్ పెర్నాండేజ్ తదితరులు కీలక పాత్ర పోషించిన క్రైమ్ థ్రిల్లర్ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షమే కురిపించింది. ఈ నేపథ్యంలో తాజాగా హిట్ ఫ్రాంచైజీకి నాల్గవ భాగాన్ని చిత్ర నిర్మాతల్లో ఒకరైన రమేష్ తరానీ ప్రకటించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ఈ విషయాన్ని రివీల్ చేసారు.' ఇప్పటికే స్క్రిప్ట్ సిద్ధంగా ఉంది. ఇందులో నటనటులు కొత్త వాళ్లు ఉంటారు. సల్మాన్ ఖాన్ ఇందులో భాగమవుతాడా? లేదా? అన్నది ఇప్పుడే చెప్పలేను. ఈ ఏడాది చివరికల్లా ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుంది. దర్శకుడు ఎవరు? అన్నది కూడా ఇంకా నిర్ణయించలేదు' అని అన్నారు. దీంతో సల్మాన్ ఎంట్రీ ఉంటుందా? ఉండదా? అన్నది ఆసక్తికరమే. మిగతా కీలక పాత్రలకు కొత్త కుర్రా ళ్లను ఎంపిక చేసే అవకాశం కనిపిస్తుంది. సీనియర్లకంటే కార్తీక్ ఆర్యన్ లాంటి యంగ్ హీరోలో భాగమైతే కథకి కొత్త ఫీల్ దొరుకుతుంది. ఈ మధ్య బాలీవుడ్ లో కొత్త వాళు బాగా సక్సెస్ అవుతున్నారు. వెబ్ సిరీస్.. ఓటీటీ కంటెంట్ ద్వారా మార్కెట్ లోకి వస్తున్న వారికి ఆదరణ ఎక్కువగా దక్కుతుంది. అందుకే ప్రాజెక్ట్ లో చాలా మార్పులే చేస్తున్నట్లు కనిపిస్తుంది. దర్శకుడి విషయంలోనూ చాలా మార్పులే కనిపించే అవకాశం ఉంది. మరేం జరుగుతుంది? అన్నది చూడాలి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741